
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 252, పేజీలు : 10+4 వెల : 6.50

మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభించిన ప్రధాని
భారత్ ఆర్థిక వృద్ధి 6.8 శాతం మాత్రమే
5లో

# సుప్రీం కొత్త చీఫ్‌గా చంద్రచూడ్!



## నామినేట్ చేసిన ప్రస్తుత సిజెఐ లలిత్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానానికి కొత్త ప్రధాన న్యాయమూర్తి రాబోతున్నారు. ఆయన 50వ చీఫ్ జస్టిస్ కాబోతున్నారు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ మంగళవారం ఈ మేరకు సిఫారసు చేశారు. నవంబర్ 9వ తేదీన కొత్త సిజెఐ ప్రమాణ స్వీకరారం చేయనున్నారు. జస్టిస్ యుయు లలిత్ వచ్చే నెల 8వ తేదీన పదవీ విరమణ చేయబోతోన్నారు. ఫలితంగా కొత్త సిజెఐ పేరును ఆయన సిఫారసు చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తదుపరి సిజెఐగా నియామకం కానున్నారు. ఈ మేరకు ఆయన పేరును ప్రస్తుత సిజెఐ యుయు లలిత్ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను జస్టిస్ చంద్రచూడ్ చేతికి అందచేశారు. ఇదే అంశంపై ఆయన కేంద్ర న్యాయమంత్రిత్వశాఖకు లేఖ రాయనున్నారు. కొత్త సిజెఐ పేరును సిఫారసు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం కిందటి వారమే సిజెఐ యుయు లలిత్‌ను కోరిన విషయం విదితమే. ఇది వరకు సుప్రీంకోర్టు జస్టిస్‌గా పని చేసిన ఎన్వీ రమణ ఆగస్టు 26వ తేదీన పదవీ విరమణ చేశారు. ఆయన ≫2

# వాళ్లు.. 'కోవర్టురెడ్డి'లు!



## 18వేల కోట్లు నల్లగొండకు ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటాం
## దమ్ముంటే మోడీ ఇచ్చిన కాంట్రాక్టులు వదులుకోవాలి
## దేశానికి బిఆర్‌ఎస్‌ను బరాబర్ పరిచయం చేస్తాం
## టిఆర్‌ఎస్‌వి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్11:** కోమటిరెడ్డి బ్రదర్స్‌పై టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లు కోమటిరెడ్డిలు కాదు... కోవర్టు రెడ్డిలు అని కెటిఆర్ పేర్కొన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను మోదీ తన బుట్టలో వేసుకున్నారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన టిఆర్‌ఎస్‌వీ విస్తృత స్థాయి సమావేశంలో కెటిఆర్ ప్రసంగించారు. మిషన్ భగీరథ పథకాన్ని నీతి అయోగ్ మెచ్చుకుని, ఈ పథకాన్ని దేశం మొత్తం అమలు చేయండని కేంద్రానికి సూచించిందని, మిషన్ భగీరథకు రూ.19వేల కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ సిఫారసు చేసిందని తెలిపారు. ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్న మునుగోడు ప్రజల కోసం రూ.19వేల కోట్లు ఇవ్వమంటే మోడీకి మనసు ఒప్పలేదని, కానీ కాంట్రాక్టర్ రాజగోపాల్‌రెడ్డికి మాత్రం రూ.18వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇక అన్నదమ్ముళ్లను బుట్టలో వేసుకున్నారని, ఈయనేమో బిజెపిలోకి జొర్రిండు, అన్ననేమో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నారట.. ఎలక్షన్ అయిపోయాక తిరిగి వస్తడట, అన్న కాంగ్రెస్ ఎంపీ, ఈయనేమో బిజెపిలో జొర్రిన నేత, వీళ్లిద్దరూ కోమటిరెడ్డిలు కాదు, కోవర్ట్ రెడ్డిలు, కోవర్ట్ ఆపరేషన్లు చేసేటోళ్లు వీరు. ఈ చిల్లర రాజకీయాన్ని మునుగోడు ప్రజలకు తెలియజెప్పాలని, గల్లిగల్లీకి, ఇంటింటికీ ఈ విషయాన్ని చెప్పాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రధాని మోడీ, అమిత్ షా అప్పనంగా కట్టబెట్టిన కాంట్రాక్టులపై రాజగోపాల్‌రెడ్డి రోజుకో మాట మాట్లాడుతున్నారని దానిపై వివరణ ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రాజగోపాల్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.... సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణకు ఆదేశించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నీకు బిజెపి అప్పనంగా రాసిచ్చిన మాట వాస్తవంకాకపోతే.. కాంట్రాక్ట్‌ను వదులుకో. న్యాయ వ్యవస్థ మీద మాకు కొంత నమ్మకం ఉందన్నారు. దమ్ముంటే ఆ పని చేయ్ నేను ఆ పని చేయను. వేల కోట్లు ఎలా వదులుకోవాలి అనుకుంటావా? భాగ్యలక్ష్మి టెంపుల్ వద్ద బండి సంజయ్ నెత్తి మీద చేయి పెట్టి ప్రమాణం చేయ్, కాంట్రాక్ట్‌తో సంబంధం లేదని ఈ గుండు సాక్షిగా చెబుతున్నానని చెప్పు, లేదా మేం కట్టిన యాదాద్రికి వచ్చి మోడీ మీద ప్రమాణం చేయ్ అని కెటిఆర్ సవాల్ విసిరారు. ఈ బఫూన్ గాళ్లతో కొట్లాటడం పెద్ద కష్టమేం కాదని కెటిఆర్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డిలతో కొట్లాడినోళ్లం... వీళ్లతోని ఎంత? అని అన్నారు. మునుగోడు యుద్ధంలో డబ్బులతో నాయకులను కొంటున్నారని, మనం నమ్ముకోవాల్సింది కేవలంప్రజలను మాత్రమే అనికెటిఆర్ పేర్కొన్నారు. ≫2



## కెటిఆర్! నా జోలికొస్తే నీ చిట్టా విప్పుతా

### కోవర్ట్ కామెంట్ వెనక్కి తీసుకోవాలి: కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్11:** కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగాస్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రబ్బరు బుల్లెట్లు తిన్న తాము కోవర్టులమాఅని ప్రశ్నించారు. కెటిఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ≫2



## ఇద్దరు మహిళల నరబలి

### కేరళలో దారుణం

**తిరువనంతపురం, అక్టోబరు 11:** ఓ కుటుంబానికి మంచి జరగడంకోసం ఇద్దరిని నరబలి ఇచ్చిన దారుణమైన సంఘటనను కోచి పోలీసులు వెలుగులోకి తెచ్చారు. 50 ఏళ్లకు పైబడిన ఇద్దరు మహిళలను ఒక కుటుంబం శ్రేయస్సుకోసం చేతబడిచేసి వారిని నరబలి ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈకేసుకు సంబంధించి అరెస్టుచేసిన ఇద్దరూ కూడా నేరం అంగీకరించారు. అంతేకాకుండా ప్రాణత్యాగాలుచేసిన ఇద్దరు మహిళల మృతదేహాలను కూడా వెలికితీస్తున్నారు. కోచిలోని పొన్నురున్ని సమీపంలోని పంచవాడి కాలనీకి చెందిన 52 ఏళ్లపద్మమ్, త్రిశూరు జిల్లాలోని వడక్కెన్‌చెర్రి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల రోసిలీ ఇద్దరూ కూడా చేతబడికి సమిధలయిపోయారు. వారి శరీరాలను ముక్కలుగా చేసి ≫2

# హస్తినలో సిఎం కెసిఆర్

## ఐదారు రోజులు ఢిల్లీలోనే..
## పలు పార్టీల నేతలతో చర్చలు
## బిఆర్‌ఎస్ కార్యాలయం సందర్శన
## యుపిలో ములాయం అంత్యక్రియలకు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్11:** బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగవారం ఢిల్లీలోని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయాన్ని సందర్శించారు. జాతీయ పార్టీని ప్రకటించిన అనంతరం ఆయన తొలిసారిగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ కార్యాలయం సిద్ధమవుతుండగా సందర్శించి, మార్పులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో బిఆర్‌ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు జోద్‌పూర్ వంశీయులకు చెందిన బంగ్లాను బిఆర్‌ఎస్ కార్యాలయ ఏర్పాటుకు లీజుకు తీసుకున్నారు. అయితే, సిఎం కెసిఆర్ ఈ వారం వరకు ఢిల్లీలోనే ఉంటారని, ఈ సందర్భంగా పలు పార్టీల నేతలతో జాతీయ రాజకీయాలపై చర్చించనున్నట్లు సమాచారం. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ నుంచి నేరుగా ఉత్తరప్రదేశ్‌కు బయల్దేరిన సిఎం కెసిఆర్ అక్కడ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కెసిఆర్‌తో పాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, టిఆర్‌ఎస్ నేత శ్రవణ్ కుమార్ ములాయం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముందుగా ఇటావా జిల్లాలోని ములాయం స్వగ్రామం సైఫాయ్‌లో ములాయం పార్థీవ దేహానికి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తర్వాత అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకున్నారు. బిఆర్‌ఎస్ ప్రకటన రోజే ఢిల్లీలోని బిఆర్‌ఎస్ భవనానికి బిఆర్‌ఎస్ రంగులు అద్దారు. ఈ టూర్‌లో కెసిఆర్ ఎవరెవరినికలుస్తారన్న విషయంపై మాత్రం స్పష్టత రాలేదు. మంగళవారం ఉదయం ≫2



ఢిల్లీలోని బిఆర్‌ఎస్ కార్యాలయం




హైదరాబాద్‌లో మంగళవారం విఆర్‌ఎలపై లాఠీఛార్జి చేస్తున్న పోలీసులు

# విఆర్‌ఎలపై లాఠీఛార్జి

## 400 మంది అరెస్టు.. హైదరాబాద్‌లో పలు చోట్ల ఆందోళనలు, ఉద్రిక్తత
### ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్న విఆర్‌ఎ జెఎసి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 11 ప్రభాతవార్త:** విఆర్‌ఏలకు అసెంబ్లీలో సిఎం ప్రకటించిన పేస్కేల్ జీవోను విడుదల చేయాలని, అర్హతకలిగిన వారికి ప్రమోషన్‌లు, వారసులకు ఉద్యోగాలు, ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్‌ఏ జేఏసీ చేస్తున్న సమ్మె మంగళవారం ఉద్రిక్తతలకు దారితీసింది. మొదట వీఆర్‌ఏ జేఏసీ కో కన్వీనర్ కంధి శిరీషరెడ్డి నాయకత్వంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమం చేయాలని నిర్ణయించింది. కానీ ఎన్టీఆర్ స్టేడియం వద్ద టిటిడి వైభవోత్సవాలు జరుగుతుండడంతో పోలీసులు వారి అనుమతిని నిరాకరించారు. దీంతో విఆర్‌ఏ జేఏసీ నేతలంతా ప్రగతిభవన్‌కు వెళ్లాలని అనంతరం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్దకుచేరుకుని బతుకమ్మ, ధర్నా ఆందోళనకు ఉపక్రమించారు. దీంతో పోలీసులు అరెస్టు చేస్తారని భావించినా కొంత మంది సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద 150 మంది వరకు విఆర్‌ఏలను అరెస్టు చేశారు. దీంతో విఆర్‌ఏలు కాలినడకన, ద్విచక్రవాహనాలపై ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వైపు వెళ్లి అక్కడ పెద్దఎత్తున ఆందోళన చేయాలని వెళ్లారు. దీంతో క్రాస్‌రోడ్స్‌కు చేరుకున్న మహిళా విఆర్‌ఏలు ఇతరులు క్రాస్‌రోడ్స్‌కు చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. దీంతో వారి ఆందోళన ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి కొంత మందిని పోలీసులు అనంతరం విఆర్‌ఏ జేఏసీ ప్రతినిధులంతా దీంతో పోలీసులు పెద్దఎత్తునచేరుకుని ఆందోళన చేస్తున్న వారందరిని ≫2

# లిక్కర్ స్కాంలోకి హవాలా డబ్బు!

## సిబిఐ అధికారుల విచారణలో కొన్ని నిజాలు అంగీకరించిన అభిషేక్
## నేడు కూడా ప్రశ్నించనున్న అధికారులు
## ఓ పత్రికాధిపతి తనయుడినీ విచారించిన సిబిఐ

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన హైదరాబాద్ వ్యాపారి బోయిన్‌పల్లి అభిషేక్ రావు అలి యాస్ అభిషేక్ రావును సిబిఐ అధికారులు వరుసగా రెండవ రోజు కూడా గంటల తరబడి విచారించారు. ఢిల్లీలోని సిబిఐ కార్యాలయంలో జరిగిన ఈ విచారణలో అభిషేక్ రావుతో పాటు హైదరాబాద్‌కు చెందిన ఓ దినపత్రికాధిపతి తనయుడు కూడా హాజరయ్యారు. అభిషేక్ రావు రెండవ రోజు విచారణ అంతా 3.80 కోట్ల రూపాయల చుట్టే సాగడం గమనార్హం. సమీర్ చంద్రు అనే వ్యాపారి నుంచి పలు దఫాల్లో అభిషేక్ రావు ఖాతాల్లోకి వచ్చిన 3.80 కోట్ల రూపాయలు హవాలా మార్గంలో వచ్చినట్లు సిబిఐ అధికారులు నిర్ధారణకు వచ్చారు.


ఢిల్లీ లిక్కర్ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల తరపున బోయిన్‌పల్లి అభిషేక్ రావు, రామచంద్ర పిళ్లై లాబీయింగ్ చేసినట్లు నిర్ధారణకు వచ్చిన సిబిఐ అధికారులు ఇందుకు సంబంధించిన ఆధారాల సేకరణలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా అభిషేక్ రావును సిబిఐ కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీకి తీసుకున్న ఢిల్లీ సిబిఐ అధికారులు అతన్ని మంగళవారం రెండవ రోజు కూడా భిన్న కోణాల్లో విచారించారు. తన వ్యాపార అవసరాల కోసం సమీర్ చంద్రు నుంచి 3.80 కోట్ల రూపాయలను తీసుకున్నానని అభిషేక్ రావు సిబిఐకి పదే పదే చెబుతున్నా ఇదంతా అబద్ధమని సిబిఐ అధికారులు భావిస్తున్నారు. 3.80కోట్ల రూపాయలకు సంబంధించి అసలు నిజాలను వెల్లడించేందుకు ఇష్టపడని అభిషేక్ రావు నుంచి ఎలాగైనా నిజాలు రాబట్టాలని భావిస్తున్న సిబిఐ అధికారులు బృందాలుగా విడిపోయి పలు దఫాలుగా అనేక కోణాల్లో ప్రశ్నలు సంధించారు. సిబిఐ అధికారుల ప్రశ్నలను తడబడుతున్న అభిషేక్‌రావు నిధుల బదలాయింపుపై కొంతమేర సమాచారం వెల్లడించినట్లు సమాచారం. దీని ఆధారంగా అతని ఖాతాలో వచ్చిన 3.80 కోట్ల రూపాయలు హవాలా మార్గంలో వచ్చినట్లు సిబిఐ నిర్ధారణకు వచ్చింది. అయితే ఈ నిధులను సమకూర్చిన సమీ ర్ చంద్రు ఎందుకోసం ఇచ్చాడనే విషయాన్ని అభిషేక్ రావు వెల్లడించక పోవడంతో విచారణ ముందుకు సాగడం లేదు. దీనిపై బుధవారం మరింత లోతుగా అభిషేక్ రావును విచారించేందుకు సిబిఐ అధికారులు నిర్ణయించారు. అభిషేక్ రావుతో పాటు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై రాబిన్ డిస్టిల్లరీస్ అనే కం పెనీకి డైరక్టర్లుగా వుండడం తెలిసిందే. ఈ కంపెనీతో పాటు మరో ఎనిమిది కంపెనీలకు అభిషేక్ రావు డైరక్టర్లుగా వుండడం విదితమే. ఇందులో మెజారిటీ కంపెనీలు అమాంబాపతువిగా వున్నట్లు సిబిఐ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. కేవలం కాగితాలకే పరిమితమై ఎలాంటి కార్యాలయాలు కానీ లావాదేవీలు కానీ జరగని ఈ కం పెనీలకు సమీర్ చంద్రు సహా లిక్కర్ స్కాంలోని కొందరు నిందితులు కోట్లాది రూపాయలను మళ్లించారని ≫2



# బిసి ఉపకులాల కేటగిరి మార్పులపై అధ్యయనం

## తెలంగాణ, ఎపి బిసి కమిషన్లకు 'సుప్రీం' ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల ఉపకులాల్లో కేటగిరి మార్పు వ్యవహారంపై అధ్యయనం చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బిసి కమిషన్లను ఆదేశించింది. బిసి ఉపకులాల కేటగిరి మార్పునకు సంబంధించిన ప్రక్రియ విషయమై మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఈ అధ్యయనం జరగాలని స్పష్టం చేసింది. 2009 సంవత్సరంలో బీసీ-డి కేటగిరిలో ఉన్న ముదిరాజ్‌లను బిసి-ఎలోకి మార్చుతూ అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వం విడుదల చేసి ఉత్తర్వులపై జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. విచారణ అంనంతరం దానికి సంబంధించిన ఉత్తర్వులను కొట్టివేస్తూ అప్పట్లో హైకోర్టు తీర్పును ఇచ్చింది. దీంతో హైకోర్టు ఇచ్చి ఈ తీర్పుపై 2010 సంవత్సరంలో ముదిరాజ్ సంఘం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ముదిరాజ్ సంఘం దాఖలు ≫2


మంగళవారం హైదరాబాద్‌లో పోలీసుల అదుపులో పబ్ డిజెలు, నిర్వాహకులు

# సౌండ్.. పబ్‌లపై కఠిన చర్యలు

## గచ్చిబౌలి ఎయిర్‌లైన్ పబ్‌పై పోలీసుల దాడి.. కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 11 ప్రభాతవార్త:** మహానగరంలో ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న పబ్‌ల మీద హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు చర్యలకు దిగుతున్నారు. మితిమీరిన డిజె సౌండ్‌తో చుట్టుప్రక్కల వారికి ఇబ్బందులు కలిగిస్తున్న పబ్‌ల మీద పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అర్ధరాత్రి వరకు భారీ డిజెసౌండ్‌తో కార్యకలాపాలు ≫7



ములాయం భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవిత తదితరులు

# ములాయంకు కన్నీటి వీడ్కోలు

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### హాజరైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సిఎంలు యోగి ఆదిత్యనాథ్, భూపేశ్ బఘేల్, అశోక్ గెహ్లోత్, కెసిఆర్, మాజీ సిఎం చంద్రబాబు ప్రభృతులు

**లఖ్నో:** సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో ఘనంగా జరగాయి. మంగళవారం సాయంత్రం ములాయం పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తయ్యాయి. కుటుంబసభ్యులు, అభిమానులు అశ్రునయనాలతో తమ నేతాజీకి అంతిమ వీడ్కోలు పలికారు. ములాయం స్వగ్రామం యుపిలోని మైన్‌పురి జిల్లా సైఫయిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన పార్థివదేహాన్ని తరలిస్తున్నంతసేపు నేతాజీ అమర్ రహే అన్న నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. తండ్రి అంత్యక్రియల్ని ఎస్‌పి అధినేత అఃలేశ్‌యాదవ్ నిర్వహించారు. దిగ్గజ నేతకు అంతిమ వీడ్కోలు పలికేందుకు దేశంలోని పలు పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. దహన సంస్కారాలకు ముందు ఆయన పార్థివదేహాన్ని సైఫయిలోని నుమాయిష్ గ్రౌండ్‌లో ఉంచగా..ఆయా పార్టీల నేతలు నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు ములాయం అంత్యక్రియలకు హాజరయ్యారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జునఖర్గే, కమల్‌నాథ్, ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్,ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్, ఆర్‌ఎల్‌డి చీఫ్ జయంత్‌చౌదరి, సమాజ్‌వాదీపార్టీ ఎంపి జయాబచ్చన్, ఆమె కుమారుడు అభిషేక్ బచ్చన్, ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్, తదితరులు అంత్యక్రియలకు హాజరైనవారిలో ఉన్నారు. ములాయం అంత్యక్రియలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబునాయుడు కూడా హాజరయ్యారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ములాయం సోమవారం ఉదయం గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన గౌరవార్థం యుపి ప్రభుత్వం మూడు రోజుల సంతాప దినాలను ప్రకటించింది.



అఖిలేశ్‌ను పరామర్శిస్తున్న సిఎం కెసిఆర్

# వాళ్లు.. 'కోవర్టురెడ్డి'లు!

>> కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రూ.18వేల కోట్ల కట్టబెట్టిన మాదిరిగానే మా నల్లగొండ జిల్లా అభివృద్ధికి కూడా ఆ స్థాయిలో నిధులు ఇవ్వండీ పోటీ నుంచి తప్పుకుంటామని ఆయన సవాల్ చేశారు. ఒక కాంట్రాక్టర్ బలుపు కారణంగానే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం,ఉప్పొంగుతున్న జోష్ చూస్తుంటే బరాబర్ మునుగోడులో మనం గెలుస్తామన్న విశ్వాసం కలిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో పాటు బిజెపి రాష్ట్ర నాయకత్వంపై కెటిఆర్ నిప్పులు చెరిగారు. మోడీకి,బోడీకి బెదిరేది లేదని, ఏం చేసుకుంటారో చేసుకోండి అని కెటిఆర్ తేల్చి చెప్పారు. గట్టిగా మాట్లాడిన వారిపై సిబిఐ, ఈడీ,ఐటీ దాడులు చేయిస్తారని, మోడీ,బోడీ, నీ ఈడీ మా వెంట్రుక కూడా పీకలేరన్నారు. ఏం చేసుకుంటవో చేసుకోపో, చావనైనా చస్తాం... నీకు మాత్రం లొంగిపోయే ప్రసక్తే లేదన్నారు. తప్పు చేయనోళ్లు ఎవరికీ భయపడరని, ఆరోపణలు మోడీ మీద వచ్చాయి, శ్రీలంక దేశంలో అక్కడి ప్రభుత్వ పెద్దలు,విద్యుత్ రంగ సంస్థ అధిపతి... మోడీ మీద ఆరోపణలు చేశారు. రూ.6వేల కోట్ల కాంట్రాక్ట్ గౌతం ఆదానీకి ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. నీకు నీతి,సిగ్గు,మానం ఉంటే దాని మీద వివరణ ఇవ్వండి, అది వాస్తవమా?కాదా? చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.దీనిపై ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలన్నారు.

**బిఆర్‌ఎస్‌ను బరాబర్ పరిచయం చేస్తాం....**

దేశం ఒకవైపు పేదరికంలోకి పోతుందని, నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందని,నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని, 8 ఏండ్లలో మోడీ చేసిందేమీ లేదని కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదలున్న దేశంగా బారత్ మారిందని, ధనవంతులే ధనవంతులుగా మారపోతున్నారన్నారు. ఒక ఆదానీ,రాజగోపాల్‌రెడ్డి ధనవంతులైతే ఈ దేశ ప్రజల భాగ్య రేఖలు మారిపోతాయా? అని ప్రశ్నించారు. మన తెలంగాణ మోడల్‌ను దేశానికి చూపేందుకే భారత్ రాష్ట్ర సమితి అని పెడుతున్నామని, బరాబర్ పరిచం చేస్తామని స్పష్టం చేశారు. గుజరాత్ మోడల్‌తో దేశాన్ని గోల్‌మాల్ చేసినప్పుడు బ్రహ్మాండంగా పని చేస్తూ పేదవారికి అండగా ఉన్న టిఆర్‌ఎస్, ఎందుకు భారత్ రాష్ట్ర సమితి ఎందుకు కావొద్దని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరెవరో రాజకీయం చేయొచ్చని, కానీ తెలంగాణ వారు బయటకు వెళ్లి రాజకీయం చేయొద్దా? అని ప్రశ్నించారు. తెలంగాణకు చేసినట్లే... దేశంలోని ఇతర ప్రాంతాలకు మన అభివృద్ధిని విస్తరిద్దామన్నారు. బలంగా గులాబీ జెండాను ఇతర ప్రాంతాల్లో నాటుదామని కెటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు వీరోచిత పోరాటం చేశారని మంత్రి కెటిఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. విద్యార్థులంతా వీరోచిత పోరాటం చేసిన సమయంలో ఇప్పుడు టీ బిజెపి, టి కాంగ్రెస్ పేరిట పదవులు అనుభవిస్తున్న వారు ఎక్కడా కనబడలేదని కెటిఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాక ముందు మీరంతా ఉస్మానియా,పాలమూరు,కాకతీయ,మహాత్మాగాంధీ వర్సిటీల్లో వీరోచితంగా పోరాటం చేసిన సమయంలో ఈ బఫూన్ ఎక్కడా కనబడలేదన్నారు. కెసిఆర్ లేకపోతే టిఆర్‌ఎస్ లేదని, టిఆర్‌ఎస్ లేకపోతే ఈ దఫా తెలంగాణ ఉద్యమం లేదన్నారు. ఉద్యమంలో మీరంతా లేకపోతే తెలంగాణ వచ్చుడే లేదన్నారు. ఈ తెలంగాణ రాకపోతే టి బిజెపి,టి కాంగ్రెస్ ఉండేవి కావన్నారు. మీరు పెట్టిన భిక్షనే ఆ పదవులు అని కెటిఆర్ పేర్కొన్నారు. ఇప్పుడున్న నాయకులు ఎంత చిల్లర అంటే నవ్వాలో, ఏడ్వాల్నో కూడా తెల్వదని కెటిఆర్ అన్నారు. నిజంగా కాట్లాడుదామంటే ఇది వరకు మనకు మంచిగా ఉండే, మనకు ప్రత్యర్థులు మంచిగా ఉండే, చంద్రబాబు, రాజశేఖర్ ఉండే, వారితో కొట్లాడిన గమ్మత్తు ఉండే, వాళ్లు కూడా ఒక స్థాయి లీడర్లు కాబట్టి,వారితో ఓ మాట అన్న, ఓ మాట పడ్డ ఒక పద్ధతి ఉండే, ఇప్పుడు ఉన్న వారితో అయితే ఆగం ఉందన్నారు. ఎలాంటి బఫూన్‌గాళ్లను మనకు తగిలించారంటే,కొట్లాట చేత కాదు, మాట్లాడటం చేత కాదు, తెలంగాణకు ఒక్క రూపాయి తెచ్చే తెలివి లేదన్నారు. సొంత పార్లమెంట్‌లో అర పైసా పని కూడా చేయలేదన్నారు. ఎంత చిల్లర రాజకీయం అంటే... కెసిఆర్ క్షుద్ర పూజలు చేస్తుండట, నల్ల పిల్లిని ముందు పెట్టుకొని పూజ చేస్తున్నాడని ఆ బఫూన్ మాట్లాడుతుంటే నవ్వు వస్తుందని కెటిఆర్ వ్యంగాస్త్రాలు సంధించారు.

## వారం - వర్జ్యం

**12-10-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
తదియ రా.01-14; భరణి సా.05-40
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00ల 1-30
యమగండం ఉ.7-30ల 9-00వ
దుర్ముహూర్తం ఉ.11-36ల 12-24వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మిథునం:** అనుకోని ధన లాభం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలు.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్త్రీలకు అనుకూలం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**కన్య:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**తుల:** సాహస యాత్రలు చేస్తారు. కోరుకున్న ఉద్యోగం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి లాభం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** శుభ వార్తలు వింటారు. సాహితీ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**మీనం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విఆర్‌ఎలపై లాఠీఛార్జి

>> చెదరగొట్టేందుకు జేఏసీ నేతలను అరెస్టు చేశారు. దీంతో పోలీసులకు, విఆర్‌ఏలకు మధ్య తోపులాటలు, వాగ్వాదాలు చెలరేగడంతో అరెస్టు చేసినవారందరిని వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు. 2019లో అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ విఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేస్తామని, అర్హత ఉన్న వారికి పదోన్నతులు, వారి వారసులకు వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, పనిచేస్తున్న చోటే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళను మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని జేఏసీ నేతలు వెల్లడించారు. అర్హత కలిగిన విఆర్‌ఏలకు ప్రమోషన్లు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన విఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, పెన్షన్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ వై.సునిత, చైర్మన్ రమేశ్ బహదూర్, సెక్రటరీ జనరల్ ఎస్‌కె.దడేమియా, కన్వీనర్ డి.సాయన్న, కోకన్వీనర్లు ఎస్‌కె.మహ్మద్ రఫీ, వై.వెంకటేశ్ యాదవ్, వంగూరు రాములు, ఎన్.గోవింద్ తదితరులతో పాటు పెద్దఎత్తున్న విఆర్‌ఏలు పాల్గొన్నారు.

# సుప్రీం కొత్త చీఫ్‌గా చంద్రచూడ్!

>> తర్వాత దేశ 49వ సిజెఐగా జస్టిస్ లలిత్ బాధ్యతలు స్వీకరించారు. న్యాయమంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ ప్రకారం తన వారసుడెవరనే విషయాన్ని సిజెఐ నెలరోజులు ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాల్సి ఉంటుంది. సిజెఐ పదవీ విరమణ తేదీకి 28 నుంచి 30 రోజుల ముందుగానే వారసుడిని పేరును వెల్లడించాల్సి ఉంటుంది. ఆ సంప్రదాయాన్ని అనుసరిస్తూ సిజెఐ యుయు లలిత్, సీనియారిటీ పరంగా జస్టిస్ డివై చంద్రచూడ్‌ను తన వారసుడిగా సిఫారసు చేశారు. సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం ఇక లాంఛనప్రాయమే. 2016నుంచి చంద్రచూడ్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా కొల్లిజియం సభ్యునిగాపనిచేస్తున్నారు. అంతకుముందు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను పనిచేసారు. 2000వ సంవత్సరంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా ఆయన కెరీర్‌ను ప్రారంభించారు. అలహాబాద్ హైకోర్టు ఛీఫ్‌జస్టిస్‌గా నియమితులయ్యేంతవరకూ అక్కడే ఉన్నారు.

జస్టిస్ డివై చంద్రచూడ్ 1998లో అదనపుసొలిసిటర్ జనరల్‌గా పనిచేశారు. 2013లో తొలిసారిగా అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నామినేట్ అయ్యారు. జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ వైవి చంద్రచూడ్ కూడా సిజెఐగా పనిచేశారు. 16వ సిజెఐగా ఆయన బాధ్యతలను నిర్వర్తించారు. 1978 ఫిబ్రవరి 2నుంచి 1985 జులై 11వ తేదీ వరకు వైవి చంద్రచూడ్ దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.నాడు తండ్రి-నేడు కుమారుడు ఈ అత్యున్నత పదవిని అధిరోహించినట్లయింది. ముంబయి వర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా పనిచేసారు. అమెరికాలోని ఓక్లహోమా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో కూడాపని చేసారు. యేల్‌లాస్కూలు, విట్‌వాటర్‌స్రాండ్ దక్షిణాఫ్రికా, హార్వర్డ్ లా యూనివర్సిటీల్లోపని చేసారు. ఢిల్లీ లోని సెయింట్ స్టీఫెన్ కళాశాలనుంచి గ్రాడ్యుయేట్‌గా ఉత్తీర్ణుడయి అదే వర్సిటీలో లా పూర్తిచేసారు. అక్కడే ఎల్‌ఎల్‌ఎం కూడా పూర్తిచేసి హార్వర్డ్ లా స్కూలునుంచి డాక్టరేట్‌కూడా తీసుకున్నారు. ప్రస్తుత సిజెఐ లలిత్ వచ్చే నెల8వ తేదీ పదవీవిరమణచేయనున్నారు. తదనంతరం 50వ న్యాయమూర్తిగా చంద్రచూడ్ బాధ్య తలు స్వీకరిస్తారు. ఒక్కరుగా ఉంటున్న మహిళలు కూడా అబార్షన్లకు అర్హులేనని ఇచ్చినతర్పుతోపాటు గోప్య త ప్రాథమిక హక్కు అన్న కేసును సైతం విచారించిన న్యాయమూర్తుల్లో ఒకరు. రామజన్మభూమి స్థల వివాదంపై ఉన్న ఐదుగురుసభ్యుల ధర్మాసనంలో చంద్రచూడ్‌కూడా పనిచేసారు. అలాగేగ్యానవాపి మసీదు పరంగా జిల్లా కోర్టుకు బదలాయించి సకాలంలో విచారణపూర్తిచేయాలని కూడా వివాదం లేకుండా సర్దుబాట్లుచేసారు.

# బిసి ఉపకులాల కేటగిరి మార్పులపై అధ్యయనం

>> చేసిన పిటీషన్‌లో తమ వాదనలు కూడా విన్న తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోవాలంటూ వివిధ కుల సంఘాలు సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు చేశాయి. ఈ నేపథ్యంలో 2010 సంవత్సరంలో దాఖలైన పిటీషన్లపై వాదనలు జరుతున్న నేపథ్యంలో వాదనలు జరిగాయి. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ బేలా ఎం త్రివేతి త్రిసభ్య ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ వ్యవహారానికి సంబంధించి దాఖలైన పలు పిటీషన్లపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బిసి కమిషన్లకు ధర్మాసనం పలు సూచనలు చేసింది. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం అన్ని కులాల నిష్పత్తిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని వాటికి స్పష్టం చేసింది. అలాగే ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలపై లోతైన అధ్యయనం చేయాలని పేర్కొంది. బిసి-డి కేటగిరిలో ఉన్న కులాలను బిసి-ఎలోకి మార్చడం వల్ల కలిగే లాభాలు, అలాగే నష్టాలను గూర్చి కూలంకుషంగా పరిశీలించాలని తెలిపింది. బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలు, కేటగిరీల మార్పులపై వీలైనంత త్వరితగతిన స్పష్టమైన నిర్దిష్టమైన అధ్యయనం చేసి సమగ్ర నివేదికను రూపొందించాలని పేర్కొంది. ఈ ప్రక్రియ అమలు చేసి సంబంధిత నివేదిక సమర్పించిన తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం రెండు తెలుగు రాష్ట్రాల బిసి కమిషన్లకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణ ముగించింది.





మంగళవారం న్యూఢిల్లీలో ఫిక్కీ వార్షిక ఆరోగ్య రక్షణ సదస్సును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కెటిఆర్! నా జోలికొస్తే నీ చిట్టా విప్పుతా

>> హెచ్చరించారు. తెలంగాణ కోసం మంత్రి పదవి వదులుకున్న తనను కోవర్ట్ అనే అర్హత కెటిఆర్‌కు ఉందా అని నిలదీశారు. తనపై కెటిఆర్ చేసిన కోవర్ట్ కామెంట్స్ విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవి వదులుకున్న నన్ను కోవర్టు అనే అర్హత కెటిఆర్‌కు ఉందా అంటూ ప్రశ్నించారు. నాపై మంత్రి కెటిఆర్ తనపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క ఎంపి కూడా మారడం లేదని ఆయన పేర్కొన్నారు. దేశీ పర్యటన నా వ్యక్తిగతం అని, సొంత పార్టీ నేతలు తిట్టిన బాధలోనే తాను ప్రచారానికి వెళ్లడం లేదు అన్నారు. నేను ప్రచారానికి వెళ్లినా వెళ్లక పోయినా వాళ్లకు ఎందుకు అన్నారు. మంత్రి కెటిఆర్ భాగోతం మొత్తం తనకు తెలుసునని, ఆయన వంద దేశాలు తిరిగి ఏం చేశాడో తనకు తెలుసుని తెలిపారు.

**నీ అవినీతి చిట్టా విప్పుతా...**

కెసిఆర్ కుటుంబంపై కోమటిరెడ్డి మండిపడ్డారు.' కల్వకుంట్ల కుటుంబం అంటే కమీషన్ల కుటుంబం, కెటిఆర్ అవినీతి చిట్టామొత్తం నాకు తెలుసునని, నా జోలికి వస్తే నీ చిట్టా విప్పుతానని తెలిపారు. ముందు నీ చెల్లి కవితను కాపాడుకో, సంతోష్‌రావుకు మునుగోడుకు బాధ్యతలు ఎందుకు ఇవ్వలేదు. తెలంగాణ ఉద్యమంలో నేను మంత్రి పదవిని వదిలిన వాడిని, అప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావ్' అని కోమటిరెడ్డి ధ్వజమెత్తారు.

# ఇద్దరు మహిళల నరబలి

>> పతనంతిట్టలోని ఎలంతూర్ గ్రామంలో సమాధిచేసినట్లు తేలింది. తిరువల్లకు చెందిన భగవంత్‌సింగ్, లైలా, ఏజెంట్‌గా వ్యవహరించిన మహ్మద్‌షఫీలనను అదుపులోకి తీసుకుని విచారణచేసారు. ఏజెంట్ షఫీ ఇద్దరు మహిళలను ప్రలోభాలకు గురిచేసి రప్పించాడు. షఫీ కోచిరోడ్డులోని ఎస్‌ఆర్‌ఎంరోడ్డులో నివసిస్తుంటాడు. పద్మమ్ తమిళనాడుకుచెందిన మహిళ అయినా గడచిన 15 ఏళ్లుగా కోచిలోనే నివసిస్తోంది. స్వతహాగా కడవంత్రలో లాటరీ ఏజెంట్‌గా పనిచేస్తోంది. గతనెల 27వ తేదీనుంచి ఆమె ఆచూకీ తెలియడంలేదన్న ఫిర్యాదుపై పోలీసులు గాలింపు ప్రారంభించారు. అలాగే రోస్లిన్ కూడా గత జూన్‌నెలనుంచి ఆచూకీ కనిపించడంలేదు. పోలీసులు పతనంతిట్టలో పద్మమ్ ఫోన్ సిగ్నల్స్‌ను ట్రాక్‌చేసారు. ఈ సిగ్నల్స్ సాయంతోనే భగవంత్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం అరెస్టుచేసిన ఇద్దరునిందితులు నేరం అంగీకరించారు. అయితే ఈనేరంలో మరికొందరి ప్రమేయం ఉంటుందని అనుమానిస్తున్నారు.కోచిపోలీసులు వెలుగులోకి తెచ్చిన ఈసంఘటనపై సిఎం పినరయి విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. బలహీన వైఖరి ఉన్నవారే ఇలాంటిపనులకు పాల్పడతారని, చేతబడి, క్షుద్రవిద్యలు ప్రస్తుత ప్రగతిశీలక సమాజానికి శతృవులేకాకుండా సవాళ్లు వంటివని అన్నారు. పొరుగువారి సంపద సృష్టికోసం అమాయకులను కిడ్నాప్‌చేసి చేతబడిచేసి నరబలి ఇవ్వడం అనేది సభ్యసమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటన అని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడినవారిపై కఠినాతికఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి దుర్ఘటనలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రజలు కూడా ముందుకురావాలని పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.

# హాస్తినలో సిఎం కెసిఆర్

>> హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో యుపికి చేరుకున్న కెసిఆర్ సైఫాయి వెళ్లి ములాయంకు నివాళులు అర్పించారు. కెసిఆర్ వెంట యూపికి సిఎం వెంట వెళ్లిన వారిలో కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా ఉన్నారు. తన తండ్రితో కలిసి ములాయం అంత్యక్రియలకు హాజరువుతన్నట్లుగా ఆమె పేర్కొన్నారు. తండ్రితో కలిసి సైఫాయి చేరుకున్న తమ వీడియోను కూడా ఆమె పోస్ట్ చేశారు.

# లిక్కర్ స్కాంలోకి హవాలా డబ్బు!

>> సిబిఐ ఆధారాలు సేకరించిందని తెలిసింది. ఢిల్లీ లిక్కర్ స్కా ంలో హైదరాబాద్‌లో నమోదైన రాబిన్ డిస్టిల్లరీస్ పాత్ర ఎక్కువగా వుందని సిబిఐ మొదటి నుంచి ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే సిబిఐతో పాటు ఈడీ అధి కారులు ఇప్పటికే పలుమార్లు అభిషేక్ రావుతో పాటు రామచంద్ర పిళ్లైని, వీరి అనుచరులు, సన్నిహితులను విచారించడం విదితమే. ఈ గోల్‌మాల్‌లో ఢిల్లీకి చెందిన స మీర్ మహేంద్రు అనే బడా వ్యాపారిని కూడా విచారించారు. దీనిపై ఓవైపు విచారణ సాగుతుండగానే ఈడీ అధికారులు సమీర్ మహేంద్రును అరెస్టు చేయగా సిబిఐ అ ధికారులు అభిషేక్ రావును అరెస్టు చేయడం సంచలనం రేపింది. వీరిద్దరిని విచారిస్తున్న తరుణంలోనే హైదరాబాద్‌కు చెందిన ఓ పత్రికాధిపతి తనయుడిని సిబిఐ అధి కారులు ఢిల్లీకి పిలిపించి కొన్ని గంటల పాటు విచారించారు. లిక్కర్ స్కాంలో పత్రికాధిపతి తనయుడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఛానల్‌లో భారీగా పెట్టుబడులు వచ్చాయని సిబిఐ నిగ్గు తేల్చడం మరింత సంచలనంగా మారింది. ఇదిలావుండగా లిక్కర్ స్కాం వచ్చే రెండు మూడు రోజుల్లో అనూహ్య మలుపులు తిరిగే వీలుందని తెలుస్తోంది. రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులకు సిబిఐ తాఖీదులు జారీచేసే వీలుందని సమాచారం. వీరిలో అధికార పార్టీకి చెందిన వారు ఎక్కువగా వుండే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో అధికార పార్టీకి చెందిన నా యకులతో సన్నిహితంగా వుంటున్న రియల్టర్లు, ఇతర రంగాలకు చెందిన వ్యాపారులు కూడా వుండే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకు లిక్కర్ స్కాంలో రాష్ట్రంలో ఈ డీ అధికారులు మాత్రమే సోదాలు చేయగా రాబోయే రోజుల్లో సిబిఐ నేరుగా రంగంలో దిగే వీలుందని తెలుస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 786428
2nd Prize Rs.7000/- 96700
3rd Prize Rs.3500/-
01369 18283 31231 36172 41770
42884 54281 59893 77144 79460
4th Prize Rs.200/-
0203 0357 1790 2678 3119 5291 5673
6333 9688 9940
5th Prize Rs.100/-
4674 5562 6647 7118 7302 7752 8111
9283 9365 9602
6th Prize Rs.50/-
0260 1409 3403 4867 6187 7567 8751
0498 1411 3506 4924 6194 7577 8839
0556 1428 3532 4959 6237 7620 8999
0633 2134 3535 5023 6253 7672 9072
0710 2182 3660 5099 6706 7710 9100
0794 2343 3673 5203 6755 7781 9271
0874 2344 3855 5378 6774 8153 9547
0918 2477 3865 5578 6949 8262 9635
0993 2717 3932 5622 7007 8297 9730
1086 3006 3984 5778 7130 8468 9958
1207 3015 4116 5782 7185 8533
1355 3049 4207 5867 7298 8680
1357 3262 4500 6068 7344 8682
1376 3318 4633 6118 7439 8726
1392 3337 4671 6138 7525 8735

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 316267
2nd Prize Rs.7000/- 83951
3rd Prize Rs.3500/-
00199 02325 13925 24005 37007
48083 51846 52553 90217 92564
4th Prize Rs.200/-
0475 0896 1112 6034 6624 6788 6931
7590 7619 7822
5th Prize Rs.100/-
0373 1636 1645 4379 4498 4709 5155
6231 6392 6685
6th Prize Rs.50/-
0195 2385 3653 5129 6431 7995 9094
0203 2401 3825 5148 6664 8026 9100
0215 2418 3916 5240 6907 8041 9107
0239 2507 4165 5247 7013 8182 9495
0434 2561 4229 5363 7222 8298 9695
0539 2584 4335 5489 7349 8494 9725
0552 2840 4415 5663 7437 8506 9751
0623 2909 4432 5670 7529 8537 9787
1135 3207 4566 5849 7534 8638 9834
1220 3290 4601 5933 7641 8655 9901
1315 3303 4689 6297 7671 8673
1479 3363 4705 6309 7831 8831
1739 3427 4850 6330 7899 8978
1928 3504 4904 6356 7907 9057
1998 3516 5062 6363 7958 9089

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:11/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 673517
2nd Prize Rs.7000/- 50559
3rd Prize Rs.3500/-
12559 13513 18413 26073 57160
57774 68996 75474 77993 89889
4th Prize Rs.200/-
0206 0582 0827 1543 5711 6083 7221
8501 9533 9605
5th Prize Rs.100/-
0270 0750 2459 3934 4443 5348 5950
6183 6501 9504
6th Prize Rs.50/-
0052 1515 3412 4903 6379 7506 8853
0072 1548 3463 5022 6396 7874 9075
0143 1581 3501 5107 6467 7927 9119
0488 1686 3579 5194 6552 7934 9270
0556 1919 3706 5261 6568 8015 9446
0587 2185 3781 5287 6606 8025 9474
0670 2438 4111 5333 6846 8139 9523
0715 2650 4201 5337 6876 8141 9532
0819 2925 4484 5701 7015 8460 9874
0889 2995 4543 5720 7040 8480 9920
0905 3157 4742 5846 7073 8542
1228 3186 4793 5911 7120 8547
1290 3217 4804 6078 7191 8589
1448 3269 4837 6143 7259 8755
1453 3355 4871 6281 7456 8773

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 467781
2nd Prize Rs.7000/- 40137
3rd Prize Rs.3500/-
03198 04658 28654 32248 41860
49444 61191 61246 65962 92150
4th Prize Rs.200/-
1286 1318 1375 3734 5486 5813 7778
8772 9006 9683
5th Prize Rs.100/-
1374 2103 3046 3197 4238 6274 6930
7622 7843 8686
6th Prize Rs.50/-
0009 0934 3099 4535 6291 7755 8859
0049 1583 3114 4636 6309 7789 8860
0068 1662 3149 4751 6622 8072 8977
0229 1741 3282 4791 6753 8131 9016
0289 1968 3301 4932 6773 8189 9019
0330 2054 3451 5008 6814 8193 9191
0400 2263 3513 5042 7206 8200 9615
0526 2299 3892 5253 7210 8224 9693
0558 2310 3908 5385 7245 8292 9786
0573 2662 3909 5427 7315 8420 9862
0638 2776 3932 5579 7346 8508
0669 2810 4091 5674 7481 8535
0837 2821 4164 5736 7483 8574
0845 2923 4399 5894 7573 8655
0920 3056 4421 6176 7708 8661

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 189894
2nd Prize Rs.7000/- 84353
3rd Prize Rs.3500/-
02138 18654 30712 35485 37445
40770 49854 77873 84007 84752
4th Prize Rs.200/-
0658 1793 5376 5947 6816 8011 8613
8786 8807 8877
5th Prize Rs.100/-
0530 3673 4240 5560 7133 7841 8738
9619 9652 9797
6th Prize Rs.50/-
0026 1627 2926 4516 6340 7664 9382
0135 1629 2937 4594 6471 7683 9461
0228 1702 3255 4901 6609 7804 9533
0468 1851 3373 4917 6696 7811 9548
0762 1919 3500 5014 6740 8270 9558
0931 1960 3709 5158 6772 8338 9590
0956 2049 3753 5541 6822 8363 9729
0979 2267 3865 5613 6919 8436 9735
0987 2372 3907 5656 6969 8506 9977
1226 2437 3978 5996 7023 8868 9983
1375 2562 4032 6113 7134 8883
1528 2597 4058 6125 7422 9028
1577 2697 4257 6179 7525 9063
1581 2701 4271 6215 7553 9234
1596 2861 4431 6289 7558 9308

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 249639
2nd Prize Rs.7000/- 44124
3rd Prize Rs.3500/-
07291 15044 16402 65090 65470
66242 66302 68462 83158 98266
4th Prize Rs.200/-
0334 1022 1975 2079 3467 3930 4262
6730 7663 7866
5th Prize Rs.100/-
0218 0885 3203 4418 5873 6114 7754
7912 8712 9487
6th Prize Rs.50/-
0000 1330 2901 4606 6060 7046 8908
0094 1353 2975 4770 6068 7276 9035
0159 1502 2997 4839 6184 7307 9044
0219 1514 3193 4846 6314 7316 9208
0250 1671 3251 5008 6330 7357 9444
0253 1797 3471 5061 6342 7390 9465
0359 2170 3643 5262 6442 7597 9477
0436 2254 3963 5436 6494 7627 9549
0482 2282 4066 5496 6500 7676 9787
0706 2443 4218 5652 6518 7705 9917
0725 2477 4317 5659 6714 8056
0814 2506 4346 5720 6847 8245
0888 2526 4393 5798 6873 8765
0926 2645 4560 5896 6910 8826
1207 2697 4589 6010 7006 8896

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 613202
2nd Prize Rs.7000/- 99046
3rd Prize Rs.3500/-
04881 15651 30538 39492 47293
72623 82144 86748 91221 95573
4th Prize Rs.200/-
1004 4926 5532 5668 5757 6483 7050
7634 7865 8927
5th Prize Rs.100/-
0276 0592 1104 2379 5431 5498 5821
8286 8910 9491
6th Prize Rs.50/-
0040 1200 2794 4191 5353 7476 9118
0121 1202 2930 4419 5493 7607 9149
0167 1242 3022 4532 5745 7666 9374
0169 1546 3049 4600 5758 7853 9425
0400 1784 3103 4607 5966 7894 9452
0427 1878 3279 4654 6191 7903 9546
0543 2039 3557 4806 6312 8071 9553
0572 2160 3622 4901 6314 8161 9583
0670 2218 3646 4940 6476 8246 9697
0695 2230 3916 5045 6627 8369 9953
0774 2356 3937 5102 6639 8371
0811 2378 4025 5271 6659 8466
0874 2631 4063 5309 7000 8550
1001 2709 4077 5333 7029 8615
1166 2736 4119 5345 7309 8817

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 277935
2nd Prize Rs.7000/- 79876
3rd Prize Rs.3500/-
09745 17432 18905 45406 74247
74464 83529 84875 93991 98984
4th Prize Rs.200/-
1562 2238 4526 5321 6185 7125 7604
8274 8885 9194
5th Prize Rs.100/-
2152 3404 3751 3868 4849 5931 8544
9156 9214 9688
6th Prize Rs.50/-
0010 1595 3011 4154 5167 6981 8696
0061 1650 3256 4161 5186 6998 8950
0113 1670 3306 4206 5287 7199 9124
0483 1702 3340 4283 5519 7240 9163
0502 1891 3424 4286 5549 7245 9302
0543 2026 3581 4534 5581 7320 9421
0602 2156 3729 4553 5828 7381 9580
0672 2209 3730 4678 5864 7443 9670
0693 2459 3732 4737 5940 7569 9751
0700 2610 3742 4758 6008 7952 9772
0719 2624 3894 4799 6023 8244
0837 2717 3958 4848 6492 8258
0880 2905 4030 4894 6545 8383
0961 2935 4038 4937 6684 8461
1245 2997 4121 5057 6862 8469

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728528
2nd Prize Rs.7000/- 37381
3rd Prize Rs.3500/-
13424 14235 18404 26138 30471
54419 66699 72462 87912 96575
4th Prize Rs.200/-
0496 0639 0708 3265 3368 3414 6210
7578 7919 9999
5th Prize Rs.100/-
0421 1114 2015 2050 3967 4844 6160
6566 8227 8800
6th Prize Rs.50/-
0048 0713 2893 4344 6101 7160 9123
0058 0800 3045 4456 6246 7178 9138
0078 0987 3077 5045 6278 7242 9263
0104 1324 3078 5055 6430 7343 9419
0108 1384 3203 5305 6454 7414 9517
0259 1398 3309 5335 6537 7680 9589
0278 1470 3405 5403 6559 8099 9719
0348 2236 3547 5405 6560 8170 9747
0365 2284 3592 5546 6624 8200 9770
0390 2315 3795 5631 6634 8529 9823
0486 2325 3801 5719 6760 8785
0488 2584 3854 5727 6771 8836
0593 2621 3884 5746 6865 8880
0616 2757 3961 5804 6983 9056
0621 2848 4128 5900 7089 9101

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 946437
2nd Prize Rs.7000/- 42140
3rd Prize Rs.3500/-
27076 65514 75342 79662 83537
84882 86354 89051 93653 94835
4th Prize Rs.200/-
2359 3927 4551 5087 5992 7512 8262
8943 9026 9739
5th Prize Rs.100/-
0782 1566 3089 3678 3707 4300 5268
5525 6654 7970
6th Prize Rs.50/-
0050 2017 3235 4545 6258 7492 8775
0086 2025 3289 4695 6267 7554 8863
0162 2141 3348 4790 6348 7566 9116
0198 2255 3363 4808 6576 7641 9119
0466 2259 3418 4889 6668 7668 9138
0677 2421 3620 5039 6759 7729 9162
0775 2478 3670 5075 6764 7835 9360
0810 2630 3754 5209 6782 7927 9370
1176 2671 3802 5217 7014 7995 9589
1242 2712 3839 5371 7021 8360 9811
1342 2732 4129 5463 7023 8434
1387 2851 4138 5606 7069 8566
1506 2914 4158 5840 7290 8602
1661 3022 4178 5860 7325 8723
1812 3191 4469 6190 7479 8763

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 351406
2nd Prize Rs.7000/- 73410
3rd Prize Rs.3500/-
16441 27747 38643 49228 51118
62596 62815 73620 84231 95320
4th Prize Rs.200/-
0864 1765 1963 2354 4750 5217 6940
7008 7235 8596
5th Prize Rs.100/-
3387 4046 4781 5054 5497 6090 7761
8120 9043 9046
6th Prize Rs.50/-
0142 1529 3093 4336 6290 7139 8333
0274 1550 3169 4423 6425 7177 8593
0395 1827 3207 4590 6484 7277 8675
0463 1884 3217 4819 6521 7324 8857
0539 2008 3221 4831 6544 7359 8938
0690 2026 3226 5171 6558 7461 9071
0760 2127 3318 5183 6630 7616 9102
0887 2293 3440 5216 6633 7637 9524
1030 2437 3755 5479 6682 7988 9904
1056 2542 3895 5650 6717 8086 9949
1236 2577 3958 5697 6747 8137
1307 2602 4052 5785 6796 8164
1421 2662 4083 5786 6819 8189
1433 2707 4093 6206 6836 8250
1526 2751 4220 6273 7065 8319

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 672798
2nd Prize Rs.7000/- 59224
3rd Prize Rs.3500/-
15971 26672 37264 37855 48658
59671 61544 72340 83624 94572
4th Prize Rs.200/-
0503 2196 4176 4406 4476 5231 6227
6798 7963 9617
5th Prize Rs.100/-
0217 3068 3535 5300 5564 6531 7305
8063 9099 9674
6th Prize Rs.50/-
0134 1401 3550 5126 6605 7526 8901
0235 1411 3560 5249 6718 7561 9360
0251 1482 3606 5301 6736 7619 9563
0284 1592 3642 5532 6771 7648 9566
0443 1623 3774 5702 7031 7983 9568
0461 1631 3908 5791 7060 8128 9586
0468 1891 3947 5961 7144 8161 9745
0499 1902 3953 5970 7228 8171 9776
0581 2086 3979 6131 7277 8204 9811
0623 2178 3984 6163 7346 8221 9911
0825 2472 4109 6380 7359 8231
0951 2536 4535 6423 7380 8505
1091 2902 4644 6488 7426 8604
1223 3166 4740 6490 7439 8695
1242 3507 4900 6571 7489 8787

# ప్రారంభమయిన వెంకటేశ్వర వైభవోత్సవాలు



## దర్శించుకున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 11, ప్రభాత వార్త:** లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైభ వోత్సవాలు మంగళవారం ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభం అయి, తోమాల సేవ, అర్చన, నివేదన, అష్టదళ పాద పద్మారాధన, వసంతోత్సవం తదితర సేవలు తిరుపతిలో జరిగే విధంగానే నిర్వహించారు. మొదటి రోజు వైభవోత్సవాలకు తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కుటుంబసభ్యులతో హాజరయ్యారు. ఎంతో అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి వైభవోత్సవాలు నిర్వహించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఫొటో ఎగ్జిబిషన్ భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

## కార్యకర్తల బీమా కోసం రూ.26.11 కోట్ల ప్రీమియం చెల్లింపు

### ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెక్కును అందించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలకు ప్రమాద భీమా సౌకర్యాన్ని మరోసారి కల్పించింది. గత ఆరు సంవత్సరాలుగా కార్యకర్తల కోసం ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించిన టిఆర్ఎస్ పార్టీ ఈ సంవత్సరం సైతం ఏడవసారి ప్రమాద బీమా ప్రీమియాన్ని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించింది. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు గారి చేతుల మీదుగా భీమా కంపెనీకి ప్రమాద బీమా కోసం చెల్లించే రూ. 26.11 కోట్ల ప్రీమియం చెక్కుని అందించారు. ఇప్పటిదాకా టిఆర్ఎస్ పార్టీ గత ఏడు సంవత్సరాలుగా సుమారు 66 కోట్ల రూపాయల బీమా ప్రీమియంను చెల్లించింది. పార్టీ కల్పించిన ఆ ప్రమాద బీమా సౌకర్యం వలన అకస్మాత్తుగా వివిధ ప్రమాదాల్లో చనిపోయిన 7000 మంది పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచింది. పార్టీ చెల్లించిన ఈ బీమా సౌకర్యం వలన 70 సంవత్సరాల లోపు ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుంది. ఏదైనా ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణం సంభవిస్తే రెండు లక్షల రూపాయలు పూర్తిగా వికలాంగులు అయితే లక్ష రూపాయలు పాక్షికంగా వికలాంగులైతే 50వేల రూపాయల బీమా భరోసా అందుతుంది. ప్రగతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి బృందానికి ఈ చెక్కును అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు పార్టీ భీమా వ్యవహారాల ఇన్‌చార్జీ, పార్టీ జనరల్ సెక్రటరీ సోమ భరత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెంలో రేపు వాసవీ మాత వెండి రథోత్సవం

### చినజీయర్ స్వామి రాక

**తాడేపల్లిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఈ నెల 13వ తేదీ గురువారం శ్రీ వాసవీ మాత వెండి రథోత్సవం జరగనుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చేతులు మీదుగా గురువారం సాయంత్రం 3గంటల 6 నిముషాలకు వాసవీ మాత వెండి రథోత్సవాన్ని ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరా లను స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్ననాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి మండ బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు,ఉత్సవకమిటీ ఛైర్మన్ చలంచర్ల మురళి,కోఛైర్మన్ ఒబి లిశెట్టినటరాజ్, రథోత్సవ కమిటీ ఛైర్మన్ చలంచర్ల హరిప్రసాద్‌లు మాట్లాడారు.


భారత ప్రభుత్వము

**కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ**

**ఉపాధి కల్పన డైరెక్టొరేట్ జనరల్**

**F.No.A1-D011(11)/1/2022 - పరిపాలన విభాగం**

**కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ యొక్క నేషనల్ కెరీర్ సర్వీస్ ప్రాజెక్టు క్రింద కాంట్రాక్టు ప్రాతిపదికన యువ వృత్తి నిపుణుల పదవుల కోసం దరఖాస్తుల ఆహ్వానం.**

కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ, డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ వారు నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వీసు యొక్క ఆధునీకరించబడిన వెర్షన్ "నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్"ను ప్రారంభించినారు. ఈ పోర్టల్ ఉద్యోగార్థి/ఉపాధి కల్పనదారు నమోదు, ఖాళీల ప్రకటన, సలహాదారు సేవలు, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ఉద్యోగ ఫెయిర్‌లు, ఆన్‌లైన్ ఉపాధి కల్పన శిక్షణ, రెండు భాషల్లో కాల్ సెంటరు, ఉపాధి రంగాలు మరియు ప్రొఫైల్స్‌తో ఉన్నత కెరీర్ అంశాలు మరియు సంబంధిత సేవలు మొ॥వానితో కూడిన ఉమ్మడి, కేంద్రీకృత ప్లాట్‌ఫాంగా మెరుగైన సేవల శ్రేణిని అందిస్తుంది.

నేషనల్ కెరీర్ సర్వీసు ప్రాజెక్టు క్రింద, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మోడల్ కెరీర్ సెంటర్లలో నియామకం కోసం కాంట్రాక్టు ప్రాతిపదికన యువ వృత్తి నిపుణుల నుండి దరఖాస్తులు ఆహ్వానింపబడతాయి. యువ వృత్తి నిపుణులు డైరెక్టర్, NICS, ఉపాధి కల్పన డైరెక్టర్ జనరల్, కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ వారి సర్వతోముఖ పర్యవేక్షణలో ఉంటారు. దరఖాస్తులు, అర్హతా నియమావళి/నిబంధనలు www.ncs.gov.in పై లభ్యంగా గలవు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in NCS పోర్టల్ పై దరఖాస్తు చేసికొనవచ్చును. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపుగా ఉంటుంది. ఎటువంటి భౌతిక దరఖాస్తులు అంగీకరింపబడవు. దరఖాస్తు చేయుటకు దయచేసి దిగువనిచ్చిన లింక్‌ను చూడగలరు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు కోసం లింక్ చేయగలరు:

| వ. నం. | ఖాళీలు గల ప్రాంతం | ఖాళీల సంఖ్య | ప్రకటనా లింకు |
|---|---|---|---|
| 1. | ఈశాన్య రాష్ట్రాలు & ఈశాన్య రాష్ట్రాల సమీప ప్రాంతాలు | 43 | https://www.ncs.gov.in//Pages/ViewJobDetails.aspx?JSID=t0HL0oQEjhw%3D |
| 2. | దక్షిన రాష్ట్రాలు & దక్షిణ భారత రాష్ట్రాల సమీప ప్రాంతాలు | 40 | https://www.ncs.gov.in//Pages/ViewJobDetails.aspx?JSID=%2FIvwhGJ1W6A%3D |
| 3. | ఉత్తర రాష్ట్రాలు | 27 | https://www.ncs.gov.in//Pages/ViewJobDetails.aspx?JSID=i2%2B2kGiOaec%3D |
| 4. | జమ్మూ & కశ్మీర్ మరియు లడఖ్ | 12 | https://www.ncs.gov.in//Pages/ViewJobDetails.aspx?JSID=hhTuB6816XM%3D |

మరిన్ని వివరములకు లింక్ చేయగలరు:
https://labour.gov.in/circulars

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కెరీర్ సర్వీస్
డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్
కార్మిక మరియు ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ

CBC 23188/12/0002/2223


## ఐసెట్ కౌన్సెలింగ్‌కు 27,748 మంది దరఖాస్తు

### స్లాట్ బుకింగ్‌కు నేటితో గడువు ముగింపు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2022 కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం వరకు రాష్ట్రవ్యాప్తంగా 27,748 మంది ప్రాసెసింగ్ ఫీజ్ చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోవడానికి నేటి(బుధవారం)తో గడువు ముగియనుందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 13 వరకు కొనసాగించనున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు 5051 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైనట్టు కమిషనర్ తెలిపారు.

## అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వ్యవసాయం కలిసి రాక నష్టాల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని ఒక తండాలో లకావత్ రవి (45) అనే రైతు తనకు ఉన్న రెండున్నర ఎకరాల్లో పత్తి, మిర్చి పంటలను సాగు చేశారు. ఇందుకు అందినకాడల్లా అప్పులు సైతం చేశారు. మరోపక్క తనకున్న ఇద్దరు కుమార్తెల వివాహానికి మరి కొంత మొత్తాన్ని అప్పు చేశారు. అయితే పంటలు సక్రమంగా పండగా, దిగుబడి వచ్చిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాక పోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు మరింత పెరిగాయి. ఈ అప్పులను ఇక తీర్చే పరిస్థితి కనిపించకపోవడంతో పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. అలాగే హన్మకొండ జిల్లా పరకాలలో గండెసిరి రాజు (40) పంటలు పండించేందుకు, కుమార్తె వివాహానికి అందినకాడల్లా అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చారు.

అయితే చేలు దెబ్బతిని, పంటల దిగుబడి రాక పెట్టుబడి కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి. వీటిని తీర్చే మార్గం కనిపించక పోవడంతో పురుగుల మందు తాగి ఆయన ఆత్మ హత్యకు పాల్పడ్డారు. కాగా నారాయణ్‌పేట్ జిల్లా కృష్ణ మండలం గుడె బల్లూరులో కౌలు రైతు ప్రవీణ్ కుమార్ (38) విద్యుద్ఘాతంతో ప్రాణాలు కోల్పోయారు. తన పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వేసే సమయంలో వ్యవసాయం కోసం తీసుకొచ్చిన అప్పులను ఏ విధంగా తీర్చాలనే ఆలోచిస్తూ పరధ్యానంగా వ్యవహరించడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు స్థానికులు వెల్లడించారు.


**e-Auction For Salvage Disposal of Fire Affected Building, Plant and Machinery ( approx. 15.20 MT )**

**E-Auction forms** are invited for participating in e-auction for Disposal of Salvage of Plant and Machinery, **On "As Is Where Is" basis,** belonging to **M/s Aktinos Pharma Pvt. Ltd., Vizag.**

**Inspection can be done till: 15/10/2022 Till 12:00 PM (with Prior Appointment), Contact:** Sh. Ramakrishna B.: 9666654302 / Mukul Gupta: +91-9999707373

**Date of E-Auction is 15/10/2022 from 03:30 PM onwards. E-Auction Forms with Earnest Money Deposit (EMD) to be submitted latest by 15/10/2022 up to by 2:00 PM at the auctioneer's address.**

**E-Auction Portal iswww.rlasalvage.auction, visit and register yourself.** Forms can be obtained from the details given below: **For Enquiries please Contact:** Mr. Mukul Gupta: +91-9999707373, R L Agarwal Salvage Solution LLP, Plot No. 18, Block C2, Sushant Lok Phase-1, Gurgaon-122002.



**నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000 / 9244-040-23396552, ఫ్యాక్స్: 040-23310076,
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ, వెబ్‌సైట్: www.nims.edu.in

Ref:-RC.No.:05/2022-23 టెండరు ప్రకటన తేది: 10.10.2022

నిమ్స్, RT వార్డ్ వద్ద బహిరంగ ప్రాంతం నుండి సీపేజీల నిరోధించే సివిల్ టెండరు పనులకు, నమోదిత సంస్థలు/కాంట్రాక్టర్లు/ఉత్పత్తిదారుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా టెండరుదారులు పాల్గొనవచ్చును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.eprocurement.gov.in నుండి టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ స్వీకరణకు చివరి తేదీ: 17.10.2022 మ.03.00గం.ల వరకు.

DIPR.No.1864-DP/CL/Advt/1/2022-23 తేదీ: 11.10.2022 సం/-.మెడికల్ సూపరింటెండెంట్.



**IL&FS Transportation Networks Limited (ITNL) & Group Companies,**
Regd. Off: The IL&FS Financial Centre, Plot no. C-22, G-Block,
Bandra- Kurla Complex, Bandra (E), Mumbai 4000 051
CIN: L45203MH2000PLC129790

**IL&FS Maritime Infrastructure Company Ltd (IMICL)**
Regd. Off: The IL&FS Financial Centre, Plot no. C-22, G-Block,
Bandra- Kurla Complex, Bandra (E), Mumbai 4000 051
CIN: U45201MH2006PLC165803

&

**IL&FS Engineering and Construction Company Limited (IECCL)**
Regd. Off. Door No. 8-2-120/113, B-Block, First Floor, Sanali Info Park,
Road No.2, Banjara Hills, Hyderabad – 500033, Telangana
CIN:L45201TG1988PLC008624

**SALE OF PLANT & MACHINERY EQUIPMENT MATERIAL, SHUTTERING AND SCAFFOLDING, VEHICLES, FURNITURE & FIXTURE, TEMPORARY INFRASTRUCTURE, IT ASSETS, MISCELLANEOUS ASSETS, INVENTORY AND SCRAP ASSETS.**

Expression of Interest is invited for lump sum sale of used Plant & Machinery Equipment, Material, and Vehicles assets ("the Materials") on "**AS IS WHERE IS BASIS**" and "**AS IS WHAT IS BASIS**" lying at the project sites in the states of

| | | | |
|---|---|---|---|
| 1 | Gujarat | 8 | Jharkhand |
| 2 | Karnataka | 9 | Kerala |
| 3 | Haryana | 10 | Tamil Nadu |
| 4 | Assam | 11 | Uttar Pradesh & Delhi NCR |
| 5 | Telangana | 12 | West Bengal |
| 6 | Rajasthan | 13 | Bihar |
| 7 | Maharashtra | 14 | Andhra Pradesh |

The details of the Materials to be sold, Time & Date of Inspection, last date of submission of bids, Process for submission of bids, Terms and Conditions and other related information is provided in the Request for Proposal (RFP) uploaded on the website of the respective Companies :

**Contact details of Company Officials for respective companies are given below:**

1) **ITNL** - Kiran More / Sachin Kadam
Mobile no - +91- 9820314649 / 9930127403, http://www.itnlindia.com/ad.aspx
2) **IMICL**- Sajal Ghosh
Mobile No: + 91- 9920417233, https://www.ilfsindia.com/asset-divestment/
3) **IECCL**- Krishna Chandra
Mobile No: + 91- 9830610674, http://ilfsengg.com/html/advertisements.php





వార్త

మంచివారిలో పోటీ ఎప్పుడూ మంచిదే. భావ చౌర్యం చేసే పోటీ మాత్రం మంచిది కాదు.

-జాన్ లాసెటర్

# చేజారుతున్న శాంతిభద్రతలు!


శాంతిభద్రతలు లేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శాంతిభద్రతలు కాపాడేందుకు పాలకులు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూసినా హోంమంత్రిగా ఎవరు ఉన్నా శాంతిభద్రతల విభాగం ఒక్క సందర్భంలో తప్పా ముఖ్యమంత్రి వద్దనే కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా ఒకటి,రెండు దశాబ్దాలుగా నేరాలసంఖ్య ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతోపాటు సైబర్ నేరాలు కూడా లెక్కకు అందడం లేదు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసం కాదు భయభక్తులు కూడా ఉండాలి. అవి సన్నగిల్లితే హత్యలు,దోపిడీలు ప్రారంభమై అరాచకం ప్రబలుతుంది. ఇటీవల జరిగిన, జరుగుతున్న హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, తదితర నేరాలు చూస్తుంటే చట్టాలన్నా, ఆ చట్టాలను కాపాడే పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. మొన్న కాకినాడ జిల్లాలో ప్రేమను నిరాకరించిందని ఇరవైరెండేళ్ల యువతిని పట్టపగలు అందరు చూస్తుండగా ఒక యువకుడు గొంతుకోసి ఇష్టానుసారంగా నరికి హత్యచేశాడు. ఒక దశలో ఆ యువతి అటూఇటూ కదలకుండా కాళ్లతో తొక్కిపెట్టి కత్తితో గొంతుకోశాడు. ఆ యువతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. పొలాల్లో పనిచేస్తున్నవారు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ యువకుడిని పట్టుకొని చెట్టుకు కట్టేశారు. ఆ యువకుడిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదు. పోలీసులకు అప్పగించమని డిమాండ్ చేస్తున్నాడంటే అర్థం చేసుకోవచ్చు. చివరకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో మొన్న బహిర్భూమికి వెళ్లిన దళిత మైనర్ బాలికపై లైంగికదాడి చేశారు. ఇక రాజస్థాన్‌లో అజీమిర్ జిల్లాలో దళితమహిళను బందీగా ఉంచి సామూహిక అత్యాచారానికి కొందరు కామాంధులు పాల్పడ్డారు. అత్యాచారానికి పాల్పడిన వీడియోను తీసి బయటపెడతామని, డబ్బులు వసూలు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇక జైపూర్‌లో మరో దారుణం జరిగింది. వందేళ్లకుపైగా వయసు ఉన్న వృద్ధురాలి కాళ్లను నరికి వెండి కడియాలు ఎత్తుకుపోయారు. తీవ్ర రక్తస్రావంలో పడివున్న వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి కేసులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇక కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని అనుసరిస్తూ కొందరు హత్యాపరంపరను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా మరెన్ని నిబంధనలు విధిస్తున్నా అవేమీ పని చేయడం లేదు. వెంటాడి ప్రజలందరూ చూస్తుండగానే ఈ రాక్షసకాండ కొనసాగిస్తున్నారు. ఇక రాయలసీమలో ఫ్యాక్షన్ తగ్గినట్టు కన్పిస్తున్నా నిన్న హిందూపురంలో ఇంటిదగ్గర కాపుకాచి కారుదిగి లోపలికి వస్తున్నరాజకీయ నేతను కళ్లల్లో కారం చల్లి దారుణంగా హత్యచేశారు. పల్నాడులో అదేరోజు కారుతో గుద్ది హత్యచేశారని మృతిని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి హత్యలు, అత్యాచారాలు నిత్యం జరుగుతున్నాయి. గతంలో కడప జిల్లాలో వందలాది మంది ప్రజలు చూస్తుండగా పట్టపగలు ఒక వ్యక్తిని మరొక వ్యక్తి కదలకుండా పట్టుకోగా ఇంకొకరు వేటకొడవలితో అత్యంత కిరాతకంగా కర్కశంగా చనిపోయేవరకు నరికి ఆ తర్వాత తాపీగా నడిచిపోయారు. కొందరు ఈ కిరాతకాన్ని వీడియోలో చిత్రీకరించారు. అలా చంపిన నిందితులు నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. ఈ హత్యలుఫ్రాక్షన్ కారణంగా జరుగుతున్నాయా? మరే ఇతర కారణాలు? ఏదిఏమైనా ఇవి హత్యలే. అందులోనూ ప్రజలు ప్రత్యక్షంగా వీక్షిస్తుండగా నరికి చంపుతున్నారంటే శాంతిభద్రతలు ఎంత భద్రంగా ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. బాధితులు ఎంతటి నేరస్తులైనా నడిరోడ్డులో అంత పాశవికంగా చంపుతుంటే వందలాది మంది వీక్షించారే తప్ప ఒక్కరైనా కాపాడే ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. సాధారణ వ్యక్తులు హత్యకు గురైతే పోలీసులు కేసులు నమోదు చేసుకోవడం, కోర్టుకు పంపడంతో చేతులు దులుపుకుంటున్నారు. అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవసరమైన సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడ నడిబొడ్డులో జరిగిన ఆయేషా కేసు పరిశీలిస్తే దర్యాప్తులోని డొల్లతనమే చెప్పకనే చెబుతున్నది. ఎనిమిదేళ్లు శిక్ష అనుభవించిన తర్వాత ఆ యువకుడికి ఆ కేసుతో సంబంధంలేదనిన్యాయస్థానం తీర్పు ఇచ్చింది నిర్దోషిగా బయటకువచ్చాడు. కానీ అసలు దోషిఎవరు?దర్యాప్తులో ఎందుకు ఇలా జరిగింది? కారణాలేమిటి?కారకులు ఎవరు? అన్నీప్రశ్నలే.ఇలా ఎన్నోకేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇందుకు రాజకీయాలతోపాటు ఎన్నో కారణాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని త్రికరణశుద్ధిగా అమలు చేస్తే ఇవి రూపుమాపడం పెద్దకష్టం కాక పోవచ్చు. అంతేకాని హంతకులను రక్షించడానికి కేసును నీరుగార్చడానికి అధికారులు తమ చదువును, తెలివిని అధికారాన్ని ఉపయోగిస్తే శాంతిభద్రతలు ప్రశ్నార్థకంగా మారుతాయి. ఈ నేరాల పరంపర ఇలా కొనసాగుతూనే ఉంటుంది.

పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం. జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.



జె.హావెన్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

# ఉప ఎన్నికల్లో ఉచితాల ఉప్పెన రానున్నదా?

**వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలికకాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి.**

డా॥చాగంటి బుచ్చయ్య

మునుగోడులో ఉప ఎన్నికల అలజడి ముంచుకొస్తున్నది. ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షిక ఎన్నికలు ప్రజాస్వామ్యాన్నికి జీవకర్రలాంటివి. గత కాలపు ఎన్నికల్లో వినవచ్చిన ఆదర్శాలు అటకెక్కినాయి. సిద్ధాంత, రాద్ధాంతాలు కనుమరుగయినాయి. తదనంతర కాలపు ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సమాలోచనలలో ఎన్నికల హామీల పత్రాలు అలరారుతుండేవి. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధికోసం వివిధ పార్టీలు చేపట్టిన చర్యలు ప్రముఖ చర్చనీయాంశంగా ఉండేవి. ప్రస్తుతం ఇవన్నీ చారిత్రక సత్యాలుగా మారాయి.కాగా ప్రస్తుతం ఎన్నికల తరుణంలో అన్నిపార్టీలు తమఎన్నికల ప్రణాళికలను ప్రకటించడం ఆనవాయితీగా మారింది.వీటన్నింటిలో జనాకర్షణ పథకాలే ప్రముఖంగా ఉంటున్నాయనేది నిర్వివాదాంశం. ఒకవైపు దేశవ్యాప్తంగా ఉచితాలను నిలిపివేయాలని అటు సుప్రీంకోర్టు, ఇటు ఎలక్షన్ కమిషన్ సూచనలు చేస్తుంటే ఈఅంశాన్ని పెడచెవినపెట్టి అనేకనూతన ఉచితాలను పంచడంలో పార్టీలు ఒక దానితో మరొకటి పోటీపడుతున్నాయి. ప్రజల తక్షణ అవసరాల కోసం లక్షలకొద్ది ప్రజాధనాన్ని ఏరులుగా పారిస్తున్నాయి.పార్టీలన్నీ జనాకర్షణ పథకాలే జయకేతనాలని భావిస్తున్నట్లు ఉంది. ఆరునూరైనా, అవాంతరాలెన్ని ఎదురైనా జనాకర్షక విధానాలు అప్రతిహతంగా కొనసాగిస్తామని అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నాయి. ఫలితంగా రాష్ట్రప్రగతి కోసం పనిచేస్తాం, ప్రగతి సాధిస్తాం వంటి మాటల స్థానంలో ఇచ్చుకోవడం, పుచ్చుకోవడం అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని గమనించాలి. పార్టీలన్నీ వనరులను దృష్టిలో పెట్టుకొని వాగ్దానాలు చేయాలని, వనరుల దన్నులేని వాగ్దానాలు నీటి మీద రాతలేనని, పార్టీన్ని ఎడాపెడా జనాకర్షణ పథకాలను చేపట్టడంలో పోటీపడితే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రగతి పథకాలకు వనరుల కొరత ఏర్పడే ప్రమాదముందని, పర్యావసానంగా ప్రజల వద్దనుండి వసూలు చేసిన పన్నులు పంపకాలకు, అప్పులతో అభివృద్ధికిక్రృషి చేయాల్సిన అగత్యం ఏర్పడింది. దీర్ఘకాలికంగా రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టక తప్పని స్థితి దాపురిస్తుందని హెచ్చరిస్తున్న వారున్నారు. సిద్ధాంతాలు దీర్ఘకాలిక విధానాల కంటే తాత్కాలికంగా లబ్ధిని చేకూర్చే విధానాలు పథకాల ద్వారా నేడు ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నంలో రాష్ట్రంలోని పార్టీలు నిమగ్నమై ఉన్నాయి. ఒక్కొక్క పార్టీ ఒక్కటికి బదులుగా రెండు మూడు హామీ పథకాలను విడుదల చేయడం మరింత ఆసక్తికరమైన అంశంగా భావించాలి. ఎన్నికలు రాగానే పార్టీలన్నీ కొత్త ప్రణాళికతో వాగ్దానాల జడివానలతో ఓటరు ముందుకు వస్తున్నాయి. గెలిచిన తరువాత హామీల తీరు హామీలదే. ప్రభుత్వం తీరు ప్రభుత్వానిదే. నిబద్ధత, చట్టబద్ధత లేని ఈవాగ్దానాలు ఏమైనాయని వెనక్కి తిరిగి ఆలోచించే తీరిక, ఓపిక అధికార పార్టీకి కొరవడుతున్నది. వీటిని గురించి ఓటు వేసిన ఓటరు కానీ, ఎన్నుకోబడిన నాయకుడు గాని వైరిపక్షంగాని పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ ఎన్నికలొస్తేనే వాగ్దానాల గొడవ వాటికి గుర్తొస్తుంది. కాగా మతిమరపు మానవ లక్షణమైనందున పాత వాగ్దానాలకు నీళ్లొదిలి కొత్త నినాదాలతో మళ్లీ ఓటరు ముందుకు రాగలుగుతున్నాయి.నిలదీసే చైతన్యంగల ఓటర్లు లేనంతవరకు పార్టీలు నింపాదిగా పబ్బం గడుపుకోగలుగుతున్నాయి. ఎన్నికల బరిలో విజయసాధన కోసం సబ్సిడీలను సాధనాలుగా ఎంచుకుంటే జనాకర్షణ పథకాలే జాతీయవిధానాలుగా మారే ప్రమాదమున్నది. ఒక్క మాటలో పార్టీలన్నీ జనాకర్షణ పథకాలపైనే జైత్రయాత్ర కొనసాగించడానికి యత్నిస్తే రాష్ట్రంలో ముందుతరాల వారికి మనం ఇచ్చేది అప్పులతో కూడిన అంధకారబంధమైన రాజకీయ వారసత్వమే తప్పవేరొకటి కాదని గ్రహించాలి. ఈ నేపథ్యంలో తక్షణ అవసరాలను సమకూర్చడం ద్వారా అందలమెక్కాలనే విధంగా పరిణామం చెందిన పార్టీల నాయకులు ప్రవృతిని మరింత విశ్లేషించాల్సిన



అవసరం ఎంతైనా ఉంది. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడి దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నాం కాని ఆర్థిక ప్రజాస్వామ్యం లేని రాజకీయ ప్రజాస్వామ్యం నిరర్ధకం అని గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు. ఫలితంగా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే ప్రయత్నాలు ప్రారంభించాము. ప్రణాళికలే దేశ ప్రగతికి సిసలైన మార్గమని నెహ్రూ నమ్మారు. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల ప్రగతికి పటిష్టమైన పునాదులు వేయడం జరిగింది. 1955లో కాంగ్రెస్ సామ్యవాదరీతి సమాజస్థాపనే తన లక్ష్యమని తీర్మానించింది. సంక్షేమ రాజ్యస్థాపనే ప్రభుత్వ ధ్యేయమైనప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు, జనాకర్షణ పథకాలకు మధ్య స్పష్టమైన తేడాను నాటి ప్రభుత్వం గుర్తించిందని గమనించాలి. నెహ్రూ అనంతరం దీర్ఘకాలం దేశపాలనా భారాన్ని నిర్వహించిన ఇందిరాగాంధీసంక్షేమ రాజ్యస్థాపనకు తోడ్పడే ఆదేశసూత్రాల అమలుకే అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. సంక్షేమ రాజ్యసేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంకోసం ఆమె ఎంతో కృషి చేశారు. కాగా 1975 జులైలో ప్రవేశపెట్టిన 20సూత్రాల పథకంలో జనాకర్షణ పథకాలు లక్షణాలు కొన్ని గోచరించాయని గమనించాలి. 1977లో ఓటమి, 1980లో తిరిగి అధికారంచేపట్టిన తర్వాత పథకాలలో బలహీన వర్గాలకు రుణసహాయం, ఇళ్లస్థలాల పంపకం, పౌష్టికాహార సరఫరా పథకం వంటివి నూతన 20 సూత్రాల పథకంలో స్థానం సంపాదించుకున్నవి. తదనంతరపు గరీబీ హటావో నినాదం ప్రజాభిమానాన్ని చూరగొని జనాకర్షక పథకాలు చేపట్టడానికి తెర లేపిందనవచ్చు. కాగా 1984లో అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల అమలుకే అధిక ప్రాధాన్యతనను ఇచ్చింది. కాగా కాంగ్రెస్‌పార్టీ దేశంలో అనేకరాష్ట్రాలలో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందగలిగింది. కానీ తమిళనాటమాత్రం పొందలేకపోయిందని గమనించాలి. కారణం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు చేపట్టిన జనాకర్షణ పథకాలు జనాదరణకు నోచుకోవడమే. మధ్యాహ్నభోజన పథకాన్ని అక్కడి ప్రజలు మహాప్రసాదంగా భావించారు.బడిపిల్లలకు భోజన పథకం సబ్సిడీ బియ్యం ఉచిత దోవతులు, చీరల పంపకాలతో ప్రారంభమై నేడు టి.వీలు, లాప్‌టాప్‌లు పంచేదశకు జనాకర్షణ పథకాలు చేరుకున్నాయి. తమిళనాడులోని జనాకర్షణ పథకాల పట్ల జనానికి ఉన్న ఆకర్షణను పసిగట్టిన ఎన్టీరామారావు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం సాధించిన తిరుగులేనివిజయాల్లో ఈపథకాలే ప్రముఖ పాత్ర వహించాయనేది జగద్వితమే. తదనంతరం ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో సబ్సిడీలరద్దు, స్వావలంబనమే ముద్దు అనే నినాదం తెరపైకి వచ్చింది. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి కనీసం రెండు పూటల అన్నానైనా అందివ్వాలనేదే తమ సబ్సిడీ విధానం వెనుక ఉన్న తాత్విక పునాది అని నాటి ప్రభుత్వం తమ విధానాలను సమర్థించుకున్నది. కాగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మొదటి ముందస్తు ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటాపోటీగా జనాకర్షణ సేద్యంతో ఓట్ల పంట పండించడానికి ప్రయత్నించాయి. అణగారిన వర్గాలను ఆదుకోవాల్సిన అవసరమున్నప్పటికి ఓటర్లలో ఉచిత వరాల పట్ల మొగ్గుచూపే మనస్తత్వం దీర్ఘకాలంలో అభిలషణీయమైన విధానం కాదనేవారున్నారు. ఇటువంటి విధానాలు ప్రజలలో పరాధీనత భారాన్ని పెంచుతాయని 'చేపలు పట్టడం నేర్పడానికి బదులుగా చేపలను పట్టి ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నది. అనుత్పాదక పథకాలపై పెట్టే ఖర్చు ఆ తరువాత ఆర్థిక వ్యవస్థను గుదిబండలా తయారు చేస్తుందని అంటున్నారు. వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలిక కాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి. ●

# తెలుగుభాషను బతికించుకోవాలి!


సి.హెచ్.ప్రతాప్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా సంస్కృతుల పరిరక్షణ దిశగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నది నిర్వివాదాంశం. తెలుగు భాషా సంఘాన్ని పూర్తిగా పునరుద్ధరించి వాటికి నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించి, పర్యవేక్షణకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. అధికారికంగా అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ప్రముఖ తెలంగాణ కవుల అముద్రిత రచనలను ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వెలుగులోనికి తీసుకురావడం,తెలంగాణ కవులు,కళాకారులను గౌరవించి వారికి గౌరవ వేతనాలను అందించడం,కాళోజీ ,దాశరథిల పేరిట ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం,ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టడం, తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ పునః ప్రారంభం వంటి చర్యలద్వారా రాష్ట్రప్రభుత్వం తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే చర్యలు చేపట్టింది. రాష్ట్రప్రభుత్వం నుండి తెలుగు భాష,సాహిత్య పరిరక్షణకు మరిన్ని క్రియాశీలక చర్యలు ఆశిస్తుండగా,ఈవిద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం తెలుగు భాషాభిమానులకు కొరుకుడు పడని విషయం అయింది. ఎందరోవిద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మాతృభాషలోనే కనీసం పదవ తరగతి వరకు విద్యాబోధనసాగాలని సూచిస్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రపంచ దేశాలలో కూడా ఎన్నో విస్తృత పరిశోధనలు జరిగాయి. అబ్దుల్ కలాం, శ్రీనివాసన్ రామానుజం, స్వామినాథన్, ఆర్‌కె మీనన్, సర్వేపల్లిరాధాకృష్ణన్,ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు మాతృభాషలోనే చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం తెలుగు భాషాభిమానులకు మింగుడుపడని విషయం. పాశ్చాత్య సంస్కృతి వేగంగా చొచ్చుకొస్తున్న వేళ తెలుగు భాష కాస్తంతైనా బతికిబట్టకట్టగలుగుతోంది అంటే అదిప్రభుత్వ పాఠశాలల దయ వలనే. ప్రాథమిక స్థాయిలో తెలుగులోనే విద్యాబోధన జరిగేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాదీపం ఆరిపోకుండా ఉండాలంటే కనీసం ప్రాథమికోన్నత స్థాయి వరకైనా తెలుగు మాధ్యమంలోనే చదవాలని నిబంధన రావాలి. అంతేగాక ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయిలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ఎంచుకునే అవకాశాన్ని రద్దు చేయాలి. విద్యార్థులందరూ విధిగా తెలుగునే చదివి తీరాలనే నిబంధన పెట్టాలి. తెలుగును 'ద్వితీయ భాష' అని పిలవడమే ఎంతో అసహ్యంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ద్వితీయ భాష కావడం ఏమిటి? ఎక్కడి నుంచో వచ్చిన ఆంగ్లం ప్రథమ భాష కావడం ఏమిటి? ఇది మనల్ని అవమానించుకోవడం కాదా? ఈ తీరు మారాలి. జాతి జనులలో తెలుగుభాషా పునాదులు గట్టిపడాలంటే ప్రాథమిక పాఠశాలలోనే తెలుగు భాషా ఉపాధ్యా యులను నియమించాలి. అలాగే భాషాభివృద్ధికి కృషిచేయడానికి తెలుగు భాషకు ఒక మంత్రిత్వశాఖను కేటాయించాలి.అధికార భాషా సంఘానికి కూడా హైకోర్టుకున్న అధికారాలను ఇవ్వాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలుపర్చకపోతే జరిమానాలు విధించే అధికారం, శిక్షలు వేసే అధికారం, ఉద్యోగులను సస్పెండ్ చేసే అధికారం అధికారభాషా సంఘానికి ఉండాలి. అప్పుడు కాని తెలుగు భాష అమలు సవ్యంగా సాగదు. త్వరగా అంతరించిపోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో రెండేళ్ల క్రితమే హెచ్చరించినా మాతృభాషను పరిరక్షించుకోవడానికి చేస్తున్న కృషి అతిస్వల్పం. 2020 నుండి నేటివరకు నిరాదరణ కారణంగా ఉన్నో దిన, వార, పక్ష, మాస పత్రికలతోపాటు చాలా ఆన్‌లైన్ పత్రికలు మూతపడినట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ప్రసార మాధ్యమాలు, సినిమాల ద్వారా తెలుగు భాష దారుణంగా ఖూనీ అవుతోంది. స్కూళ నుండి తెలుగు నెమ్మదిగా మాయమవుతూ పరభాషలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. తెలుగువారి ఇళ్లలో తెలుగు తప్ప ఇతర భాషలే వినవస్తున్నాయి. తెలుగు భాషకు నిస్సందేహంగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు వారందరూ త్వరగా మేల్కొని భాషను బతికించుకునే ప్రయత్నం చేయాలి. ●

# ఆత్మహత్యల్లో కూలీలే అధికం!

రావుశ్రీ

జాతీయ నేర రికార్డ్స్ బ్యూరో (యన్.సి.ఆర్.బి) 2021 నివేదిక ప్రకారం దేశంలో 2021లో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అని తెలిపింది. వీరిలో 42,004 మందిరోజువారీ కూలీలే ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ఆత్మహత్యల సంఖ్యలో 2014లో 12 శాతంగా ఉన్న రోజువారీ కూలీలు నేడు అనగా 2021 నాటికి 25 శాతం ఉండుట దేనికి సంకేతం?ఒకపక్క సెనెక్స్ నిఫ్టీ సూచికలు పైపైకి, మిలియనీర్ల సంఖ్య వేల సంఖ్యలో పెరగడం, జీఎస్టీ వసూలు ప్రతి నెలా లక్ష రూపాయలు పైబడి ఆర్జించుట, బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను పక్కకు నెట్టి మనదేశం ముందుకు వెళ్లడం పైకి చూడడానికి, మాధ్యమాల్లో ముందు వరుసలో ఉండుట చూస్తూ ఉంటే మన అభివృద్ధి మేడిపండు చూడ మేలిమై ఉండు అనే చందంగా ఉంది అని అనుటలో సందేహం లేదు.కనీసం రోజుకు ఒక పూట తిండి లేని జనం కోకొల్లలుగా ఉన్నారు. ఆకలి కేకలు, పోషకాహార లోపంతో దేశంలో సగం మంది జనం ఆక్రందన చెందుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లేకపోవడం. నిరుద్యోగం రోజురోజుకు సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. అధిక ధరలు, నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నాయి. దీనికి తోడు గత రెండు సంవత్సరాలు కొవిడ్ కారణంగా పలు పరిశ్రమలు, నిర్మాణ రంగం కుదేల్ అయింది. రోజువారీ పనులు 'ఈవెంట్ ఇండస్ట్రీ' పర్యాటకరంగం వంటివి అన్‌స్కిల్ వర్కర్లకు,సెమీ స్కిల్డ్ వర్కర్లకు పని కల్పించేవిగా ఉండేవి. ఈ కరోనా కాలంలో లాక్ డౌన్, కర్ఫ్యూలతో మొత్తంవ్యవస్థ చిందరవందరగా మారి, వలస కూలీల బతుకులు దుర్భరం అవుతున్నాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆఖరి శరణ్యంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. క్రెడిట్ కార్డులు వినియోగం, లోన్‌యాప్‌లు వాడుతూ తిరిగి చెల్లించే పరిస్థితి లేక వందల కొద్దీ ప్రజలు బతుకులు ముగించుట మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. 2021 ఆత్మహత్యల విశ్లేషణ చేస్తే 25.6 శాతం మంది డైలీ వేతనజీవులే (రోజువారీ కూలీలే), 14.1 శాతం గృహిణులు, 12.3 శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారు, 9.7శాతం వేతనజీవులు, 8.4శాతం నిరుద్యోగులు, ఎనిమిది శాతంస్టూడెంట్స్, 6.6 శాతం రైతులు, 0.9 శాతం పదవీ విరమణ చేసిన వారు, మిగిలిన 14 శాతం ఇతర వర్గాలకు చెందినవారు. సాక్షాత్తు దేశరాజధాని న్యూఢిల్లీలో ఒక సెంటర్ వద్ద ఉదయాన్నే 200 మంది పనుల కోసం గుమిగూడి ఉంటారు. కేవలం ఒకరికి లేదా ఇద్దరికి మాత్రమే పని దొరుకుతుంది. మిగిలిన వారంతా నిరాశతో వెనుదిరుగుతారు. ఆకలితో పడుకుంటున్నారని తెలిపారు. వారానికి కనీసం రెండు రోజులు



కూడా పని దొరకడం లేదు అని తెలిపారు.కొవిడ్ అనంతరం కూడా నేటికీ అన్ని రంగాలు పూర్తిస్థాయిలో పని ప్రారంభం కాలేదు. అదే సమయంలో స్వస్థలాలకు వెళ్లిన వలస కార్మికులు తిరిగి రాలేదు. దీంతో వ్యవసాయ రంగంలో పనులు చేయడం వల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం పడగ విప్పింది. కష్టానికి తగ్గ వేతనాలు రాక, కుటుంబాలు పోషించడం కత్తిమీద సాములా తయారైంది. దీంతో పిల్లలు చదువులు కొండెక్కినాయి. వివిధ రకాల అనారోగ్యాలు, తల్లిదండ్రుల సంరక్షణ వేతన జీవులపై పెనుప్రభావం చూపుతూ, నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 32 శాతం కుటుంబ సమస్యలతో, ముఖ్యంగా ఒడిషాలో 4,033 మంది అతి ఎక్కువగా కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అనారోగ్యంతో ఎక్కువగా ఆత్మహత్య చేసుకున్న వారు పంజాబ్, సిక్కింలో అధికంగా ఉన్నారు. మొత్తం ఆత్మహత్యల్లో ఎక్కువగా 1,09,749 మంది వివాహితులు. మహారాష్ట్రలో అధికంగా 22,207 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. నూటికి 72 శాతం పురుషులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదే సమయంలో మహిళలు 27 శాతం ఉంటున్నారు. 2020 నుంచి 2021 నాటికి 7.2 శాతం ఆత్మహత్యలు పెరిగాయి అని నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద అర్హులైన వారికి ప్రభుత్వాలు ఆహార ధాన్యాలు ఇవ్వడం ద్వారా కొంతమంది బతుకులు సజీవంగానే ఉన్నా 2011 సెనెక్స్ జనాభా లెక్కల ప్రకారం ఇచ్చుట వలన ఈ దశాబ్దకాలంలో పెరిగిన జనాభాకు సరిగా అందకపోవడంతో ఆకలి బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. జెయన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ రోజువారీ కూలీల బతుకులు చిందరవందర అయ్యాయి అని, నిర్మాణరంగం కుదేల్ అవుటచే పనులు దొరక్క వీరి జీవితాలు దుర్భరం అవుతున్నాయి అని తెలిపారు.కేవలం ఈ ఏప్రిల్-జులై నెలల మధ్య కాలంలో నిర్మాణ రంగం 15శాతం వేగం మందగించింది. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం అమలు చేసి ప్రతీ ఒక్కరికీ పని కల్పించాలి అని పలువురు పేర్కొంటున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి వంటి పథకాల ద్వారా ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలను బలోపేతం చేయాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. పైపై అభివృద్ధి సూచికలు చూసి మురిసిపోకుండా, వాస్తవంగా దేశంలో ఉన్న పేద మధ్యతరగతి సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులు గుర్తించి, వారి అభివృద్ధికి కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. ప్రజల అందరికీ సామాజిక, ఆర్థిక భద్రత అందించడానికి ఇకనైనా పటిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. పన్నుల వ్యవస్థ పునఃసమీక్ష చేయాలి. స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్యవ్యవస్థ నిర్మించడమే నేటి పాలకుల భుజస్కంధాలపై ఉన్న అత్యంత ప్రాధ్యాత కలిగిన అంశం. దేశ శతాబ్ది ఉత్సవాల నాటికైనా భారత ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడానికి నేటి పాలకులు కంకణం కట్టుకోవాలి. అదే అందరి ఆశయం కావాలి. ●

# ప్రజావాక్కు



## ప్రాథమిక పాఠశాలలకు గదుల కొరత

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాథమిక పాఠశాలలు, గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నవి.ప్రాథమికపాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో మండలాల్లో దాదాపుగాప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు సరిపోయేవిధంగా తరగతిగదులు లేకపోవడంతో చెట్ల కింద ఆరుబయట విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితి దాపురించింది. ప్రతి యేటా బడ్జెట్లో విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినా ప్రాథమిక పాఠశాల రూపురేఖలుమారడంలేదు.అనేకప్రాథమిక పాఠశాలలో కరోనా అనంతరం విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగింది. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం వలన విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు కూడా సతమతమవుతూ ఒక గదిలోనే ఐదు తరగతులను కూర్చుండబెట్టి విద్యాబోధనగావిస్తూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల జాబితాలను సేకరించి ప్రతి తరగతికి ఒక్కో తరగతి గది ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

## దొందుదొందే

పది సంవత్సరాల పాటు దేశాన్ని పట్టి పీడించే జన జీవనాన్ని అతలాకుతలం చేసిన యుపిఎ పాలనను మరచిపోవడం దేశ ప్రజలకు సాధ్యంకాదు. వారికి సంబంధించినంతవరకు అది వారికొచ్చిన పీడకల.పీడకలలు మళ్లీమళ్లీ రావాలని వారు కోరుకోలేదు. కాని వెనువెంటనే ఎన్డీయే రూపంలో మరింత భయంకరమైన పీడకల వారి ప్రమేయం లేకుండానే వచ్చేసింది. ఆ కల ప్రజలకు భరించలేనంత బాధ కలిగించింది. ఆ బాధ మళ్లీ కలగకుండాఉండాలంటే 2024ఎన్నికలలో ఈ రెండుకూటములు ఓడిపోవాలి. పేద ప్రజలకు మంచి చేయగల ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటుకావాలి.అలాకాక బిజెపి, కాంగ్రెస్‌లలో ఏ ఒక్క పార్టీ అధికారాన్ని చేపట్టినా ప్రజలకు కష్టాలు తప్పవు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెలసకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్న పరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం.పండుగలు జరుపుకోవాలంటే ఒకటోతారీఖున జీతాలు పడితేనే కుటుంబ సభ్యులందరితో ఆనందంగా జరుపుకునే వేడుక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలు ఇస్తే ఉద్యోగులకు ఊరట.

-యాదవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

## భారంగా ఆలయ సేవా రుసుములు

కుటుంబ సభ్యులందరూ ప్రతి యేడాది తమ ఇష్ట దైవాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం పరిపాటి.కరోనా కారణంగా రెండేళ్లపాటుపుణ్యక్షేత్రాల సందర్శనకుదూరమైన భక్తులు ఇప్పుడు తీర్థయాత్రలకు క్యూకడుతున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో దేవాలయ అధికారులు ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు అన్వేషిస్తున్నారు.వివిధ రకాల సేవలను రెట్టింపు చేసేశారు. ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, వాహన పూజలు, తలనీలాల టికెట్ ధరలు భారీగా పెంచేశారు. వసతి గదుల రుసుము, వాహనాల టోల్‌గేట్ రుసుములు రెట్టింపయ్యాయి. పూజా సామాగ్రి ధరలు కూడా పెరిగాయి. ఇటీవల ఆర్టీసీ బస్సుఛార్జీలు కూడా భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## హరిస్తున్న పౌరుల హక్కులు

రాజకీయంలో పాలకులు పార్టీలపరంగా ప్రజామోదాన్ని బట్టి ఎన్నుకోబడుతుంటారు. ఆయా పాలకులు వారి పార్టీ అధిష్ఠాన సిద్ధాంతాలకు,ఒడంబడికలకు,అభిమానానికి కట్టుబడిఉంటారు. ప్రజలకందే సదుపాయాలపై పార్టీల సిద్ధాంతాల ప్రభావముండదు. ఆ ప్రాంతంఅభివృద్ధికి ఎవరు కృషి చేస్తే వారిని ఆయా ప్రాంత వాసులు కనీస కృతజ్ఞతతో అభిమానించి ఆనందిస్తుంటారు. చెడుజరిగితే అదే పంథాలో పుంఖానుపుంఖాలుగా విమర్శలు కూడా గుప్పిస్తుంటారు.ఇవి పౌరులఅభిప్రాయాన్ని వ్యక్తం చేసే కనీస హక్కులు. ఈ భావాభిప్రాయ వ్యక్తీకరణ పౌరునిది కాని పార్టీదికాదు.వీలుంటే మంచిచెడులు వివరించి ఆకట్టుకోవాలితప్ప రాజకీయ ప్రమేయంతో పార్టీలకంట గట్టుకొని బెదిరింపులకు పాల్పడితే పౌరుల హక్కులు హరించినట్లే. ఇది విజ్ఞులు, మేధావివర్గం గ్రహించగలిగి ముందుకు సాగాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## క్రీడా మైదానాలు ఉండాలి

నేడు కొన్ని పాఠశాలలు,కాలేజీలు కేవలం విద్యాబోధనకు మాత్రమే ప్రాముఖ్యం ఇస్తూపిల్లల శారీరకఆరోగ్యం మీద దృష్టిపెట్టడం లేదు. ఇదివరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్యాయామ తరగతులుండేవి. అందువల్ల పిల్లలు శారీరకంగా కూడా దృఢంగా ఉండేవారు. నేడు విద్యాసంస్థలు కూడా ఈ విషయం మీద దృష్టిపెట్టాలి. తల్లిదండ్రులు కూడా క్రీడామైదానాలు ఉన్న స్కూళ్లు, కాలేజీలలో తమ పిల్లలని చేర్పించాలి. విద్యతోపాటు పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వరద పీడిత పాకిస్థాన్‌లో నోబెల్ గ్రహీత పర్యటన



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** బాలికలు విద్యావంతులు కావాలని, బాలికా విద్యపై విస్తృత ప్రచారంచేసి తాలిబన్ మిలిటెంట్ల కాల్పులకు గురైన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ పదేళ్ల తర్వాత మళ్లీ పాకిస్థాన్‌లో పర్యటనకు వచ్చారు. ఇటీవల పాకిస్థాన్‌లో సంభవించినప్రకృతివైపరీత్యాల్లో జరిగిన అపార నష్టంనుంచి కోలుకునేందుకు అంతర్జాతీయ మానవతా సాయం అవసరమని ప్రపంచానికి చాటిచెప్పేందుకే ఆమె పాకిస్థాన్‌లో పర్యటించారు. బాలికావిద్యపై ఆమె విస్తృత ప్రచారంచేస్తుండగా తాలిబన్ మిలిటెంట్లు ఆమెతలకు ఎక్కుపెట్టి కాల్పులుజరిపారు. అప్పటినుంచి ఆమెప్రాణరక్షణకోసం బ్రిటన్‌లో చికిత్సలు పొందింది. ప్రపంచ విద్యా న్యాయవాదిగా ఆమె నోబెల్ శాంతిబహుమతిని కూడా పొందింది. నోబెల్‌పురస్కారం పొందిన పిన్నవయస్కురాలిగా కూడా ఆమె గుర్తింపుపొందారు. ఆమెపై దాడిజరిగే సమయానికి ఆమె వయసు 15 ఏళ్లు. తర్వాత పదిసంవత్సరాలకు ప్రస్తుతం పాకిస్థాన్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల బాధిత కుటుంబాలను సందర్శించేందుకు ఆమె పాక్‌లో అడుగుపెట్టారు. పాకిస్థాన్ వరదల ప్రభావంపై అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకు తనవంతు కృషిచేసేందుకే ఆమె రెండోసారి పాకిస్థాన్‌లో పర్యటిస్తోంది. పాకిస్థాన్‌లోప్రకృతి విపత్తులు సంభవించి అత్యధికభాగం వరదనీటి అడుగునే ఉండిపోయాయి. సుమారు 80 లక్షలమంది జనాభా ఇపుడు ఆరోగ్యసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2800 కోట్ల డాలర్లవరకూ ప్రకృతివైపరీత్యాలకారణంగా నష్టం వాటిల్లినట్లు పాక్‌ప్రభుత్వంకూడా అంచనావేసింది.

గత ఏడాది ఆఫ్ఘనిస్తాన్‌లో మిలిటెన్సీ తాలిబన్‌పాలన ప్రారంభం అయినప్పటినుంచి సరిహద్దుల వెంబడి మళ్లీ తాలిబన్ మిలిటెన్సీ పెరుగుతోంది. ఇదిలా ఉంటే ముందురోజు పాఠశాల బస్సుపై జరిపిన దాడిలో ఒక డ్రైవర్‌ను కాల్చివేసారు. మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ స్కూలునుంచే రెండువేలమంది విద్యార్థులను బయటికిపంపించివేసారు. ఈఘాతుకం పాకిస్థాన్ తాలిబన్ల పనేనని స్థానికులు నిందించినా తాలిబన్లు మాత్రం తాము కాదని ప్రకటించారు.

# భారత్ ఆర్థికవృద్ధి 6.8% మాత్రమే
## వృద్ధిరేటు తగ్గించిన ఐఎంఎఫ్




**వాషింగ్టన్, అక్టోబరు 11:** అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ (ఐఎంఎఫ్)భారత ఆర్థికసంవత్సరం వృద్ధి అంచనాలను 6.8శాతంగా నిర్ణయించింది. 60 బేసిస్‌పాయింట్ల కోత విధించి జిడిపి వృద్ధిరేటు తగ్గుతుందని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయ సంక్షోభం పెరుగుతోందని, ద్రవ్యోల్బణ సంక్షోభ ఛాయలు ప్రపంచ వ్యాప్తంగా నెల కొనడంతో ఆప్రభావం భారత్ పైనే ఉంటుందని అంచనా వేసింది. అంతకుముందు జులైలో వేసిన అంచనాలకంటే 0.6పర్సంటేజి పాయింట్లు తగ్గించినట్లు వెల్లడించింది.ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదికలను జులైలో విడుదలచేసింది. ఆనాడు భారత వృద్ధిరేటు 7.4శాతంగా ఉంటుందని అంచనా వేసింది. 80 బేసిస్ పాయింట్లుపెరుగుతాయనిక ఊడా వెల్లడించింది. అయితే ఇతర అంతర్జాతీయ సంస్థల తరహాలోనే ఇపుడు ఐఎంఎఫ్ కూడా భారత జిడిపి వృద్ధిరేటును 7శాతంలోపే ఉంటుం దని వెల్లడించింది. ప్రపంచబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకులు కూడా ఇదే గణాంకాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మాత్రం 2024 ఆర్థిక సంవత్సరానికి 6.1శాతంగా ఉంటుందని ప్రకటించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీవ్రస్థాయి సవాల్లను ఎదుర్కొంటున్నదని, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ద్రవ్యోల్బణం కారణంగా జీవన వ్యయ సంక్షోభంపెరగడం చైనాలో ఆర్థిక మందగమనం వంటివి చవిచూస్తామని ఐఎంఎఫ్ ఆర్థిక ప్రతినిధి పియర్రీ ఒలివర్ గౌరించాస్ వెల్లడించారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికవృద్ధి 2022 సంవత్సరానికిగాను స్థిరంగా 3.2శాతం వద్దనే ఉంటుందని, 2023లో మాత్రం 20 బేసిస్ పాయింట్లు తగ్గి 2.7శాతంగా ఉంటుందని తెలిపింది. మరో 25శాతం వరకూ తగ్గి ఒకదశలో రెండుశాతానికి కూడా చేరవచ్చని అంచనావేసింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మూడోవంతు 2023లోనే తగ్గుతుందని అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనాలు ఆర్థికవృద్ధికి విఘాతం కలిగిస్తాయని అంచనావేసింది. 2023లో ప్రపంచదేశాల్లో అనేకమందిప్రజలు మాంద్యం తరహా పరిస్థితులు ఎదుర్కొనవచ్చని కూడా హెచ్చరించింది. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం 4.7శాతంగా ఉంటే ఇపుడు 2022లో 8.8శాతానికి చేరుతుందని, 2023లో 6.5శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. 2024లో ద్రవ్యోల్బణం 4.1శాతానికి దిగిరావచ్చని కూడా ఐఎంఎఫ్ వివరించింది. రెండుత్రైమాసికాలు ప్రపంచంలోని మూడోవంతు దేశాల్లోప్రతికూల అభివృద్ధిని నమోదుచేసాయని ఐఎంఎఫ్ వెల్లడించింది. అనేక దేశాలకు 2022కంటే 2023 మరింత అధ్వాన్నంగా మారుతుందని తెలిపింది. ఇప్పటికే ఆర్థిక వృద్ధిపరంగా భారతీయ స్టేట్‌బ్యాంకు 6.8శాతం, ప్రపంచ బ్యాంకు 6.5, సిటీగ్రూప్ 6.7శాతం, ఐఎంఎఫ్ 6.8, ఫిచ్ఏడు, ఇండియా రేటింగ్స్ 6.9, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏడు, రిజర్వుబ్యాంకు ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసిన సంగతితెలిసిందే.



# భారత్ పాక్‌ల మధ్య విమాన, రైలు సర్వీసులు నిలిపివేత

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** భారత పాకిస్థాన్ దేశాలమధ్య నిర్వహించిన విమానసర్వీసులు, రైలు సర్వీసులను నిలిపివేసామని, ఈ రెండు సర్వీసులను పునరుద్ధరించేప్రతిపాదన ఏదీపరిశీలనలో లేదని పాకిస్థాన్ రైల్వే విమానయానశాఖ మంత్రి ఖ్వాజాసాద్ రఫీక్ వెల్లడించారు. 2019లో జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపదిని రద్దుచేయాలని భారత్ తీసుకున్న చర్య తర్వాత రెండుదేశాలమధ్య విమానసర్వీసులు, భూమి అనుసంధానం కూడా నిలిపివేసామని, సంఝౌతా ఎక్స్‌ప్రెస్,లాహోర్ ఢిల్లీ బస్సు సర్వీసులను కూడా నిలిపివేసినట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య సంబంధాలు కొనసాగేందుకు ముందే పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌సంస్థ లాహోర్‌నుంచి న్యూఢిల్లీకి వారానికి రెండుసార్లు విమాన సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటించారు. 2017లో వాణిజ్యకారణాలకారణంగా కరాచీనుంచి ముంబైకి పాక్ ఎయిర్‌లైన్స్ వారానికి ఒకసారి విమానసర్వీసును ట్రాఫిక్ తగ్గడంతో నిలిపివేసింది. 2016లో పఠాన్‌కోట్ వైమానిక దళస్థావరంపై పొరుగుదేశంలోని తీవ్రవాదగ్రూపులుజరిపిన ఉగ్రదాడి తర్వాత భారత్‌పాకిస్థాన్‌లమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. యూరిలోని భారత ఆర్మీక్యాంపుపై దాడితోసహా తదుపరి దాడులు సంబంధాలను మరింత దెబ్బతీసాయి. 2019 ఫిబ్రవరి 26వ తేదీ పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు మరణించినందుకు ప్రతిస్పందనగా భారత యుద్ధవిమానాలు పాకిస్థాన్‌లోపల ఉన్న జైషే మహ్మద్ ఉగ్రవాదశిక్షణా శిబిరాన్ని ఢీకొట్టిన తర్వాత ఈ బంధం మరింత క్షీణించింది. 2019 ఆగస్టులో జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలను ఉపసంహరించుకోవడంతోపాటు రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజిస్తున్నట్లు భారత్‌ప్రకటించిన తర్వాత సంబంధాలు క్షీణించాయి. భారత దేశ నిర్ణయం తర్వాత పాకిస్థాన్ న్యూఢిల్లీతో దౌత్యబంధాలను తగ్గించి భారత రాయబారిని బహిష్కరించింది. అప్పటినుంచి భారత్ పాకిస్థాన్‌లమధ్య వాణిజ్యబంధాలు కూడా తెగిపోయాయి.

# ఆస్కార్ రేసులోని ' ఛెల్లో షో' బాలనటుడు రాహుల్ కోలీ కన్నుమూత
## కేన్సర్ వల్ల మరణం, 14 తర్వాత అంత్యక్రియలు



**ముంబయి, అక్టోబరు 11:** భారత్ తరఫున ఆస్కార్ బరిలోకి దిగుతున్న 'ఛెల్లో షో' బాల నటుల్లో ఒకరైన రాహుల్ కోలీ కన్నుమూశాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న రాహుల్ ఈ నెల 2న మరణించినట్లు ఆయన తండ్రి రాముకోలీ తెలియజేశారు. రాముకోలీ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదల కానుండగా రాహుల్ మరణించడం చిత్రబృందాన్ని కలిచివేసింది. రాహుల్‌కు ఇప్పుడు 15 ఏళ్లే. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. అదేరోజున తమ కుటుంబం సినిమా చూస్తుందని రాముకోలీ తెలిపారు. ఆ తర్వాతే అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. ఈ సినిమాలో రాహుల్ కోలీ రైల్వే సిగ్నల్‌మ్యాన్ కుమారుడు. చిత్ర ప్రధాన పాత్రధారి సమయ్(భవిన్ రాబారి)కి క్లోజ్ ఫ్రెండ్‌గా నటించాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న రాహుల్ కోలీ, చనిపోయే తరుణంలో ఈ సినిమాలో నటించాడు. సినిమాని అమితంగా ఇష్టపడే తొమ్మిదేళ్ల కుర్రాడి కథతో ఛెల్లో షో రూపొందింది. ఈ సినిమా దర్శకుడు నళిన్‌పాన్ బాల్య అనుభవాలు ఈ సినిమా కథకు ఆధారమని చెబుతున్నారు. ఈ సినిమాలో ప్రధాన పాత్ర అయిన సమయ్‌గా భవిన్ నటించాడు. గుజరాతీ భాషలో తీసిన ఈ సినిమాను ఇంగ్లీష్‌లోకి లాస్ట్ ఫిల్మ్ షోగా అనువదించారు. అది ఈ నెల 13న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని తొలిసారి గతేడాది జూన్ 10న ట్రిబెకా చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. ఈ సినిమా ఇప్పటికే స్పెయిన్‌లో జరిగిన వల్లాడోలిడ్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో గోల్డెన్ స్పైక్ పురస్కారంతోపాటు పలు అవార్డులను అందుకుంది. ఇప్పుడు భారత్ తరఫున ఆస్కార్ 2023కు ఉత్తమ విదేశీ చిత్రంగా బరిలోకి దిగుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1954, మృతులు 5
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,16,394

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1954 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,16,394కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,60,198 మంది కోలుకోగా 27,374మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,28,822కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,24,985కి చేరగా, 79,74,195మంది వరకు కోలుకున్నారు. 1,48,358మంది ప్రాణాలు కోల్పోయారు .కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 13,848కి చేరింది.అందులో 67,37,381మంది కోలుకున్నారు. 71,267మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,800కి చేరింది. అందులో 40, 22, 821మంది కోలుకున్నారు. 40,288మంది మర ణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,87,255కి చేరింది. అందులో 35,44,637మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

# రెండు బుల్లెట్లు దిగబడినా వీరోచితంగా పోరాడిన శునకం

**శ్రీనగర్, అక్టోబరు 11:** మాతృదేశాన్ని రక్షించుకునే క్రమంలో ప్రాణాల మీదకు వచ్చినా మన సైనికులు వెనకడుగు వేయకుండా వీరోచితంగా పోరాడతారు. వారి శిక్షణలో ఓ శునకం కూడా అదే తరహాలో పోరాడి వృత్తిపై తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ జాగిలం తీవ్రంగా గాయపడింది. గాయాలైనప్పటికీ అది వారితో పోరాడడంతో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు దక్షిణ కశ్మీర్‌లోని తంగపావా ప్రాంతంలో నక్కినట్లు సైనికులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేపట్టిన భద్రతా బలగాలు వారిని గుర్తించే పనిని జాగిలానికి అప్పగించారు. దానిపేరు జూమ్, దానికి ఎంతో కఠిన శిక్షణ ఇచ్చాం, నిబద్ధతకు మారుపేరుగా ఉండేది, గతంలో జరిగిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు వెల్లడించారు. తనిఖీలు చేపట్టగా జూమ్ ఉగ్రవాదులను గుర్తించి వారిపై దాడిచేసింది. పోరాటం చేసే క్రమంలోనే రెండు తుపాకీ బుల్లెట్లు దిగబడ్డాయి. అయినా వెరవకుండా అది పోరాటం సాగించింది. జూమ్ వల్ల వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న దళాలు టెర్రరిస్టులను హత మార్చాయని తెలిపారు. అనంతరం దాన్ని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. ఇదే ఘటనలో సైనికులు కూడా గాయపడినట్లు తెలుస్తోంది. జూమ్ ఒక్కటే కాకుండా పదుల సంఖ్యలో జాగిలాలకు ఇండియన్ ఆర్మీ అత్యంత కఠినమైన శిక్షణను అందిస్తోంది. వీటివల్లే గతంలోనూ, ప్రస్తుతం పలువురు ఉగ్రవాదుల దాడులను ఇండియన్ ఆర్మీ నిరోధించగలుగుతోంది.

# ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు సరఫరా చేస్తామని జోబైడెన్ హామీ



**వాషింగ్టన్, అక్టోబరు11:** ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తెలిపారు. రష్యా క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో బైడెన్ సోమవారం ఫోన్ సంభాషణ జరిపారు. ఆ సందర్భంగా జెలెన్‌స్కీకి బైడెన్ ఈమేరకు హామీ ఇచ్చారు. అయితే, ఏ రకమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఉక్రెయిన్‌కు సరఫరా చేసేది శ్వేతసౌధం వెల్లడించలేదు. గతంలో ఉక్రెయిన్‌కు నేషనల్ అడ్వాన్స్‌డ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్స్(ఎన్ఎఎస్ఎఎంఎస్)ను ఇచ్చేందుకు అమెరికా ఆమోదం తెలిపింది. ఎన్ఎఎస్ఎఎంఎస్ వ్యవస్థ రష్యా ప్రయోగిస్తున్న క్రూజ్ క్షిపణులను సమర్థవంతంగా ఎదుర్కోగలదు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ఓ సీనియర్ అధికారి గతంలో తాము ఉక్రెయిన్‌కు తరలించిన కొన్ని ఆయుధాల జాబితాను వెల్లడించారు. వీటిలో 1400 స్టింగర్ క్షిపణులు, నిఘా కోసం వినియోగించే మల్టిఫుల్ రాడార్లు ఉన్నాయి. వీటితోపాటు ఎస్..300 వ్యవస్థను అందించారు. ఇవేగాక ఆగస్టులో బైడెన్ మరో ప్యాకేజీని ప్రకటించారు. వాటిలో 8 ఎన్ఎఎస్ఎఎంఎస్ వ్యవస్థలున్నాయి. వీటిలో రెండు వ్యవస్థలు రెండు నెలల్లో ఉక్రెయిన్‌కు చేరే అవకాశముంది. ఉక్రెయిన్‌పై ఇటీవల జరిగిన క్షిపణి దాడులను బైడెన్ తీవ్రంగా ఖండించారు. దాడుల్లో గాయపడినవారికి సానుభూతి తెలిపారు. రష్యావి మతిలేని చర్యలని విమర్శించారు. ఉక్రెయిన్ ఆత్మరక్షణకు అవసరమైన సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అందస్తామని బైడెన్ చెప్పారని శ్వేతసౌధం వెల్లడించింది. అంతేగాక ఉక్రెయిన్‌పై యుద్ధానికి పాల్పడుతున్న రష్యా తగిన మూల్యం చెల్లించుకునేలా మిత్ర దేశాలతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నామని జెలెన్‌స్కీకి వివరించారు.

# మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ
## ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయంలో పూజలు

**భోపాల్, అక్టోబరు11:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం ప్రారంభించారు. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ప్రధాని తొలుత మహాకాళ్ మందిరంలో పూజలు చేశారు. ఆ తర్వాత మహాకాళేశ్వర్ ఆలయంలో మహాకాళ్‌లోక్ కారిడార్ ఫేజ్ 1ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..ఉజ్జయిని పవిత్ర ఆధ్యాత్మిక నగరమని కొనియాడారు. ఈ ఆలయం చరిత్రకు ఓ సాక్షాత్కారంగా నిలుస్తుందన్నారు. శ్రీ మహాకాళ్‌లోక్ ఆలయంలోని దివ్యత్వాన్ని జాతికి అంకితమిస్తున్నామన్నారు. శివుడు అన్నిచోట్లా ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్, కేంద్ర విమానయానశాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు.900 మీటర్ల పొడవుతో నిర్మించే ఈ కారిడార్‌కు అంచనా వ్యయం రూ.856 కోట్లుగా నిర్ణయించారు. ఫేజ్ 1 నిర్మాణానికి రూ.351 కోట్లు కేటాయించారు. పాత రుద్రసాగర్ చుట్టూ కారిడార్ నిర్మిస్తారు. శిల్పకళ ఉట్టిపడేలా 108 స్తంభాలు ఏర్పాటు చేస్తారు. శివుడు, శక్తి దేవతకు చెందిన 200 విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. మ్యూజికల్ ఫౌంటెన్‌ను నిర్మిస్తారు. ఆలయాన్ని ఏకకాలంలో రెండు లక్షలమంది దర్శించుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పిస్తారు. 12



జ్యోతిర్లింగాల్లో ఒకటైన ఉజ్జయిని మహాకాళ్ మందిరం వద్ద మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని వేలాది ఆలయాలను సుందరంగా అలంకరించారు. దీపాలు వెలిగించారు. ఆ రాష్ట్ర ప్రజలు తమ ఇళ్లలోనూ దీపాలు వెలిగించారు.

# 26 / 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్‌ను అమెరికాకు అప్పగించకుండా పాక్ నాటకీయత
## దర్యాప్తులో తమ సైన్యం పాత్ర బయటపడుతుందన్న భయం




**వాషింగ్టన్, అక్టోబరు11:** ముంబయిలో జరిగిన 26 బై 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్ విషయంలో పాకిస్థాన్ నాటకీయత ప్రదర్శిస్తోంది. అతడి వివరాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బిఐ)కి అందించడంలో జాప్యం చేస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఆంక్షలు విధించే ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్ నుంచి పాక్ బయటపడాలంటే సాజిద్ వివరాలను ఎఫ్‌బిఐకి అందించాల్సిందే. సాజిద్‌మిర్ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది. ప్రస్తుతం ఈ సంస్థ ఐక్యరాజ్యసమితి ఆంక్షల జాబితాలో ఉంది. ఒక డానిష్ పత్రిక కార్యాలయం, అందులోని ఉద్యోగులపై దాడికి 2008లో ఉగ్రకుట్ర పన్నినట్లు అతనిపై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో 2011లో ఇల్లినాయిస్ కోర్టు అతనిపై వారెంట్ జారీ చేసింది. దాంతోపాటు ముంబయిపై దాడులు జరిపిన కేసులోనూ ప్రశ్నించేందుకు సాజిద్‌ను తమకు అప్పగించాలని పాక్‌ను ఎఫ్‌బిఐ కోరింది. అయితే, అతణ్ని అప్పగించడం వల్ల ఉగ్రవాదుల వెనుక తమ సైన్యం, లష్కరే తోయిబా ఉన్న విషయాలు బయటకు వస్తాయని పాక్ భయపడుతోంది. యువతకు ఉగ్రశిక్షణ ఇచ్చాడన్న ఆరోపణలు కూడా సాజిద్‌పై ఉన్నాయి. ఇండియన్ ముజాహిదిన్‌ను ఏర్పాటు చేయడంలో కూడా అతడి పాత్ర ఉన్నట్లు సమాచారం. సాజిద్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించకుండా పాక్‌తోపాటు చైనా అడ్డుకుంటున్నాయి. గతంలో ఓసారి ఐరాసలో చైనా తన వీటో హక్కును కూడా సాజిద్ కోసం వినియోగించడం గమనార్హం. ముంబయిలో ఉగ్రదాడి జరిపినపుడు నారిమన్ పాయింట్ వద్ద చాబాద్ హౌస్‌లో యూదులపైనా దాడులు జరిగాయి. దాంతో, యూదులకు రక్షణ కల్పించే ఇజ్రాయెల్ కూడా సాజిద్ కోసం గాలిస్తోంది. ఆ సమయంలో యూదులను తలపై కాల్చాలని సాజిద్ ఉగ్రవాదులకు సూచించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే సాజిద్ తలపై ఇజ్రాయెల్ 5 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. గత పదేళ్లుగా సాజిద్ చనిపోయాడని పాక్ నాటకమాడింది. ఆ తర్వాత అమెరికా ఒత్తిడిమేరకు అతణ్ని అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి సాజిద్‌కు 15 ఏళ్ల శిక్ష పడగా పాక్ జైలులో ఉన్నాడు.

# రష్యా డిమాండ్ తిరస్కరిస్తూ భారత్ ఓటు



**మాస్కో, అక్టోబరు 11:** ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జరిగిన ఓటింగ్‌లో రష్యా డిమాండ్‌ను తిరస్కరిస్తూ భారత్ ఓటు వేసింది. ఉక్రెయిన్‌లోని లుహాన్స్క్, దొనెట్స్క్, ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాలను రష్యాలో విలీనం చేసుకోవడాన్ని ఖండిస్తూ అల్బానియా తీర్మానం ప్రతిపాదించింది. దీనిపై రికార్డెడ్ ఓటింగ్ నిర్వహించాలని కోరింది. కానీ రష్యా మాత్రం ఈ తీర్మానంపై రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేపట్టాలని డిమాండ్ చేసింది. కానీ మాస్కో డిమాండ్‌పై ఓటింగ్ నిర్వహించగా, 107 దేశాలు తిరస్కరించాయి. వీటిల్లో భారత్ కూడా ఉంది. రికార్డెడ్ బ్యాలెట్‌కు అనుకూలంగా న్యూఢిల్లీ ఓటు వేసింది. కేవలం 13 దేశాలు మాత్రమే రష్యాకు అనుకూలంగా మద్దతు తెలిపాయి. మరో 39 దేశాలు ఓటింగ్‌కు దూరమయ్యాయి. వీటిల్లో రష్యా, చైనా కూడా ఉండడం విశేషం. మరోవైపు అల్బానియా తీర్మానం స్వీకరించే అంశాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యుఎన్‌జిఎ) పునఃపరిశీలించాలని రష్యా కోరింది. కానీ యుఎన్‌జిఎ మాత్రం తీర్మానం స్వీకరించే విషయాన్ని పునః పరిశీలించకూడదని నిర్ణయించింది. భారత్ సహా మొత్తం 104 దేశాలు ఇందుకు అనుకూలంగా ఓటు వేయగా, 16 దేశాలు వ్యతిరేకించాయి. మరో 34 దేశాలు గైర్హాజరయ్యాయి. ఈ పరిణామాలపై రష్యా శాశ్వత ప్రతినిధి వాసిల్లీ నెబెన్జియా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వం భారీ మోసానికి చిహ్నంగా మారిందని వ్యాఖ్యానించారు. అధ్యక్ష స్థానంలోని వ్యక్తి ఇందుకు కీలక సూత్రధారి అని పేర్కొన్నారు.

# ఫేస్‌బుక్ మాతృసంస్థపై రష్యాలో నిషేధం





**మాస్కో, అక్టోబరు 11:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాను రష్యా ఉగ్రవాదులు, వేర్పాటువాదుల జాబితాలో చేర్చినట్లుప్రకటించింది. రష్యాకు చెందిన ఫెడరల్‌సర్వీస్ ఫర్ ఫైనాన్షియల్ మానిటరింగ్ సంస్థ రోజ్‌ఫిన్ మానిటరింగ్ ఈమేరకు రష్యాక సిఫా రసులు చేయడంతో ప్రభుత్వం వీటిని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. సంస్థ అమెరికా కేంద్రంగా ఉన్న టెక్నాలజీ దిగ్గజంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మెటా గ్రూపు పరిధిలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలుపనిచేస్తున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా మిలిటరీ చర్యలు కొనసాగిస్తున్న తరుణంలో మెటా అనుబంధంగా ఉన్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్‌లపై నిషేధం ఆంక్షలు విధించింది. రస్సో ఫోబియాను పెంచుతోందని రష్యా సంస్థలు ఆరోపించాయి. దీనిపై మెటా సంస్థ రష్యాలోని మాస్కోకోర్టులో అప్పీలు చేసింది. అయినా కూడా కోర్టు అప్పీలును తిరస్కరించింది. మార్చిలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై నిషేధం విధించింది. ఉక్రెయిన్‌వాసులు చేసిన పోస్టులేకానీ మెటా సంస్థ ఎంతమాత్రం బాధ్యత వహించదని తేల్చింది. ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలు రష్యాలో అప్పటినుంచి అటే గత మార్చినుంచి పనిచేయడంలేదు. రష్యావాసులకు అందుబాటులో లేవు. ఇన్‌స్టాగ్రామ్ రష్యాలో అత్యంత ప్రాచుర్యం పొందిన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్. వ్యాపారప్రకటనలు, అమ్మకాలకు కీలకంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని బిలియన్లమంది మెటాసంస్థ యాప్‌ను వినియోగిస్తారు. జాతీయ స్థాయి ఉగ్రవాదులు లేదా అతివాద భావజాలం ఉన్న వ్యక్తులుసంస్థల జాబితాలో రష్యాచేర్చడం వల్ల ఇపుడు రష్యాలో ఈరెండు యాప్‌లు పనిచేయవు. అంతేకాకుండా తాలిబన్, ఇతర రష్య విపక్ష గ్రూపులకు సంబంధించి మద్దతిస్తున్నదన్న భావజాలంతోనే రష్యా నిషేధించిందని చెపుతున్నారు.

# 62.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## 65.62 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయి. కొత్తకేసుల్లో ఉధృతి నెమ్మదించింది. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి 62.71 కోట్లమందికి కరోనాసోకి 65.62 లక్షలమంది చనిపోయారు. మరో 38,698 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.98 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదయి 19.26 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.09 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 7755 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 11.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.10 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 13.30 లక్షల మరణాలు సంభవించాయి.మరో 10,196 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# వేర్పాటువాద నేత అల్తాఫ్ షా కన్నుమూత



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** కశ్మీర్ వేర్పాటువాద నేత అల్తాఫ్ అహ్మద్ షా మృతి చెందారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. అల్తాఫ్ చనిపోయిన విషయాన్ని ఆయన కుమార్తె రువా షా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఒక ఖైదీగా తన తండ్రి చనిపోయారని ఆమె ట్వీట్ చేశారు. తీవ్రవాదులకు నిధులు అందిస్తున్నారనే ఆరోపణలతో 2017లో ఆయన అరెస్ట్ అయ్యారు. కిడ్నీ కేన్సర్‌తో బాధ పడుతున్న ఆయన ఈ నెల ప్రారంభంలో ఎయిమ్స్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి మరింత విషమించి మృతి చెందారు.

# బోధన ఆసుపత్రుల్లో కార్డియాక్, కాటరాక్ట్ సర్జరీలు పెరగాలి




- డయాలసిస్ సేవలు సమర్థవంతంగా అందేలా చూడాలి
- టీచింగ్ హాస్పిటల్లకు 15 రోజుల్లో ఎయిర్ శాంపిలర్స్
- డిఎంఇ పరిధిలోని టీచింగ్ ఆసుపత్రుల్లో పనితీరుపై నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీచింగ్ ఆసుపత్రుల్లో కార్డియాక్, కాటరాక్ట్, ట్రామా, ఈఎన్‌టీ వంటి సర్జరీలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచించారు. డయాలసిస్ సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని టీచింగ్ హాస్పిటల్లకు 15 రోజుల్లో ఎయిర్ శాంపిలర్స్‌ను పంపించనున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని డీఎంఈ పరిధిలోని టీచింగ్ హాస్పిటల్ల పనితీరుపై మంత్రి హరీశ్‌రావు మంగళవారం నెలవారీ సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాక్షి, టీఎస్‌ఎంఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం ఓఎస్‌డీ గంగాధర్‌తోపాటు వైద్యాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని టీచింగ్ ఆసుపత్రుల పనితీరు, పురోగతి ప్రతి నెలా పెరుగుతుందని మంత్రి అధికారులను అభినందించారు. ప్రతివారం ఆసుపత్రుల్లో ఉన్న ఇన్ఫెక్షన్ కంట్రోల్ యూనిట్లను ఆర్‌ఎంవోలు, సూపరింటెండెంట్లు సమీక్ష నిర్వహించాలన్నారు.

మరో 15 రోజుల్లో అన్ని ఆసుపత్రులకు ఎయిర్ శాంపిలర్స్ పంపుతామన్నారు. ఎయిర్ చెకింగ్‌తోపాటు స్టెరిలైజేషన్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అలక్ష్యం చేస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలోని రూ. కోటి వరకు నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. వచ్చే వారంలో ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయనున్నట్టు చెప్పారు. ఆసుపత్రుల్లోని ఆపరేషన్ థియేటర్లలో రొటేషన్ పద్ధతిలో ఇన్‌ఛార్జిగా ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. థియేటర్ల పని తీరును ఆసుపత్రి ఆర్‌ఎంవో, సూపరింటెండెంట్, ప్రొఫెసర్లు సమీక్షించాలన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో తప్పకుండా రౌండ్స్ వేయాలన్నారు. హాస్పిటల్లలో నర్సింగ్ స్టాఫ్ 40:30:30 రేషియోలో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావు వైద్యాధికారులను ఆదేశించారు. సాయంత్రం, రాత్రివేళల్లో అవసరమైన వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఓపీ, ఐసీయూ, పోస్ట్ ఆపరేషన్ విధులు ఎవరు నైపుణ్యంతో విధులు నిర్వర్తించగలుగుతారో గుర్తించి అందుకు అనుగుణంగా ఆ సిబ్బందిని నియమించే బాధ్యత సూపరింటెండెంట్స్‌దేనని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో నిబంధనల మేరకు రాత్రివేళ పోస్ట్ మార్టం చేయాలన్నారు. జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రులకు జెరియాట్రిక్ కేర్ సెంటర్లను ఇవ్వాలని నిర్ణయించినట్టు మంత్రి హరీష్ రావు తెలిపారు.

అన్ని ఆసుపత్రుల ఆర్‌ఎంవోలు, సూపరింటెండెంట్లు అవయవ దానాన్ని ప్రోత్సహించాలని మంత్రి హరీష్ రావు సూచించారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిపనిచేయాలన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో ప్రతి నెలా జీవన్ దాన్ ద్వారా అవయవ దానం జరుగుతోందని.. ఉస్మానియా ఆసుపత్రి సిబ్బందికి అభినందనలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు.. ఇతర ఆసుపత్రుల సూపరింటెండెంట్స్ జీవన్ దాన్‌ను ప్రోత్సహించాలని ఆదేశించారు.

## మునుగోడు ఉపఎన్నికల్లో టిజెఎస్ అభ్యర్థిగా పల్లె వినయ్‌గౌడ్

### ప్రకటించిన అధ్యక్షుడు కోదండరాం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పోటీ చేయనుంది. ఈ పోటీల్లో జన సమితి అభ్యర్థిగా పల్లె వినయ్‌గౌడ్‌ను పోటీలో ఉంటారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో.కోదండరాం తెలిపారు. బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీల ఆదిపత్య పోరు మునుగోడు ఉప ఎన్నికకు కారణమైందన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కెసిఆర్ అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కెసిఆర్ అడ్డగోలుగా అధికారం చెలాయించి ఆస్తులను కూడబెట్టుకున్నారని, ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను వదిలేసి జాతీయ రాజకీయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ అస్తిత్వం కోసం తెలంగాణ జన సమితి పోరాటం చేస్తుందన్నారు.

## మా కార్యకర్తలను చంపేసినా అడిగేవారెవ్వరు ఉండరా?

### చండూరు ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంటల్లో చిక్కుకున్న ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘటనను ఉపేక్షించరాదని, ఈ రోజు ఈ ఘటన జరిగింది. రేపు మరొకటి జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని కూడా వదిలేసి తాడోపేడో తేల్చుకోవడానికి కూర్చున్నారని అన్నారు. ఎంకంటే ఈ ఘటనను తేలిగ్గా వదిలేస్తే, రేపు తమ కార్యకర్తలను చంపేసినా అడిగేవారెవ్వరు? అంటూ వ్యాఖ్యానించారు. చండూరు ఘటనపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిని శిక్షించాలని లేకపోతే తాము ధర్నా చేపట్టాల్సి ఉంటుందన్నారు.

## బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా?

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా? అంటూ రాష్ట్ర మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. బిజెపి ఎంపిల ప్రకటనలపై ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఎందుకు మౌనం వహిస్తున్నారంటూ నిలదీశారు. మోడికి చెవులు ఉన్నప్పటికీ, చెవిటి వాడిలా మౌనంగా ఉండటం దారుణం అన్నారు. ప్రధాని మౌనాన్ని ట్విట్టర్ వేదికగా ఎండగట్టారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా బిజెపి ఎంపిలు చేసిన వ్యాఖ్యలను మంత్రి కెటిఆర్ తన ట్వీట్‌కు జతపరిచారు. బిజెపి ఎంపి వర్మ హిందూ సభలో మాట్లాడుతూ ఓ వర్గాన్ని పూర్తి నిషేదించాలని వ్యాఖ్యానించారన్నారు. మరో ఎంపి ప్రాగ్యా ఠాకూర్ గాంధీని చంపిన గాడ్సేను దేశ భక్తుడిగా వర్ణిస్తారన్నారు. ఇంకో ఎండి బండి సంజయ్ మసీదులను తవ్వి చూడాలని, అందులో శివలింగాలు బయటపడితే వాటిని ముస్లింలకు అప్పగించాలని కామెంట్ చేస్తారన్నారు. బిల్కిన్ బానో రేపిస్టులు సంస్కారులు అని కొందరు పేర్కొంటున్నారని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## దాగుడుమూతలు ఆడుతున్న బిజెపి, టిఆర్ఎస్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీలు రెండు దాగుడు మూతలు ఆడుతున్నాయంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిని పాల్వాయి స్రవంతిని అధిష్టానం నియమించిందన్నారు. అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, తాను కూడా ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి గురించి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలుసునన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం, చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు తెలియాలన్నారు. అనుకోకుండా ఉప ఎన్నిక వచ్చిందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవకుండా కుట్ర చేస్తున్నారన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్ ఒక రాజకీయ చీకటి వ్యవహారం నడుస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు.

> కాంగ్రెస్ పార్టీ గెలవకూడదదని కుట్ర: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

ఇది కెసిఆర్, మోడి, అమిత్ షా మద్య జరుగుతున్న వ్యవహారం అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన క్షణాల్లోనే ఆమోదించడం జరిగిందన్నారు. టిఆర్‌ఎస్ వంద కోట్లు, బిజెపి వంద కోట్లు సిద్ద ంచేసుకున్నాయన్నారు. టిఆర్‌ఎస్, బిజెపి దగ్గర ఉన్న డబ్బు వాళ్ల సంపాదించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బుల లేదనాన్నరు. ఇలా వందల కోట్లు ఖర్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో లేదన్నారు. ఉపాధి హామి ద్వారా పని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పది రోజుల్లో విపరీతంగా డబ్బులు పంచుతున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కెసిఆర్‌ది, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోడి డైరక్షన్‌లో పనిచేస్తుందన్నారు. టిఆర్‌ఎస్, బిజెపి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్ దగ్గర నోట్లు ముద్రించే మిషన్‌లు ఉన్నాయా? అవి ప్రజల సొమ్ము అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ్ముడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు, అందుకే రాలేకపోవచ్చు అన్నారు. ప్రచారానికి రాను అని అదిష్టానానికి ఆయన ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఒక్క కుటుంబంలో రెండు, మూడు పార్టీలు ఉన్న సందర్భాలు ఉన్నాయన్నారు.

చండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తగుల బెట్టడంలతో ఇద్దరి చేయి ఉందన్నారు. కెసిఆర్ దగ్గర రాష్ట్ర, బిజెపి దగ్గర కేంద్ర పోలీసులు ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర పోలీసులు డమ్మీ అని కార్యాలయం తగుల బెట్టారన్నారు. పోలీసుల్లో కొందరు టిఆర్‌ఎస్, బిజెపి కార్యాకర్తలు గుండాలుగా మారి దాడులు చేయిస్తున్నారన్నారు. అధికారంలో ఎవరు ఉంటే వాళ్ల మాటే పోలీసులు వినాలన్నారు. పోలీసులు కూడా ఇంత నీచమైన పరిస్తితుల్లో ఉండవచ్చునన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇవన్ని చేయిస్తారన్నారు. కాంగ్రెస్ కార్యాలయం తగలబెట్టడంలో పోలీసులు ప్రమేయం ఉందన్నారు. డిజిపి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరిని వదలం అన్నారు.

## చాళుక్యుల కాలంనాటి వినాయక రాతివిగ్రహం లభ్యం


గవ్వలపల్లిలోని శివాలయంలోని చాళుక్యుల కాలం నాటి వినాయక రాతి విగ్రహం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లిలోని శివాలయంలో చాళుక్యుల కాలం నాటి వినాయక విగ్రహం లభ్యమైంది. ఈ విగ్రహాన్ని తెలంగాణ చరిత్ర బృందం, యువచరిత్ర పరిశోధకుడు కోలిపాక శ్రీనివాస్ తన క్షేత్ర పర్యటనలో గుర్తించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 5 అడుగుల ఎత్తున్న ఈ భారీగణపతి తలదువ్వి పాపడ తీసినట్లు చేట చెవులు కుండలాలతో, ఏక దంతంతో, రెండు చేతులతో, కుడిచేత విరిగిన దంతం, ఎడమ చేత తొండానికి కుడుము అందిస్తున్నట్లు, జంధ్యంతో రెండు నాగుల ఉదర బంధంతో, లలితాస నంలో కనిపిస్తున్నాడని తెలి పారు. శిల్పశైలిని బట్టి ఈ వినాయకుడు 10, 11 (చాళుక్య) శతాబ్దాల కాలం నాటిదని, వినాయకుడి ఉదరం మీద సాధరణంగా నాగబంధం ఉంటుంది. కాని ఈ విగ్రహంలో మాత్రం రెండు నాగులు విడిగా కనిపిస్తున్నాయని అన్నారు. గ్రామంలో శివాలయంలో ఉన్న ఈ వినాయక విగ్రహం అరుదైనదని, ఇంతకుముందు కూడ ఎక్కడా ఈ విగ్రహం కని పించలేదని తెలిపారు. ఈ వినాయక విగ్రహం 15 సంవత్సరాల క్రితం గ్రామంలోని పడకుల కుంట కాలువ విస్తరణలో దొరికిందని గ్రామస్తులు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### డిఎలు మంజూరు చేయాలి

### మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఒ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం నేతలు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా డీఏలు మంజూరు చేయాలని, ఈహెచ్‌ఎస్ స్కీం అమలు చేయాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో హైదరబాద్ నగర శాఖ కార్యదర్శి శ్రీకాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. టీఎన్‌జీవో సంఘం నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చినట్టు టీఎన్‌జీవో అధ్యక్షులు రాజేందర్ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి హరీశ్‌రావుకు సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## 'మా హక్కులు, మా భవిష్యత్' నినాదంతో పురోగమించాలి

### బాలికలకు మహిళా, శిశు సంక్షేమ మంత్రి సత్యవతిరాథోడ్ హితవు



**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** 'మా హక్కులు, మా భవిష్యత్' అనే నినాదంతో భవిష్యత్‌లో బాలికలు ముందుకు పయనించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భగా మంగళవారం హైదరాబాద్‌లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శిశువిహార్‌లో బాలికలకు డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లలు సగర్వంగా తలెత్తుకునేలా చేశారన్నారు. తమ ప్రభుత్వం ఆడపిల్లలకు అన్ని విధాలుగాను అండగా నిలిచిందని చెప్పారు. గర్భం దాల్చినప్పటి ఉండి పిల్లలు పుట్టి, వారికి వివాహం చేసేంత వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తీసుకొచ్చామని, దీంతో 18 ఏళ్ల నిండితేనే పెళ్లి చేయాలనే ఆలోచన ప్రతీ ఒక్కరిలోనూ వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా భరోసా, షీ టీం, సఃకేంద్రాలు బాలికలకు, మహిళలకు భద్రతా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాలను ఆడపిల్లలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య, జాయింట్ డైరక్టర్లు లక్ష్మీదేవి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

### స్నేహితుడి ప్రోద్బలంతో ఆన్‌లైన్ బెట్టింగ్ డబ్బులు పోయి ఆర్థిక ఇబ్బందులు తాళలేక సెల్ఫీ విడియో తీసి ఆత్మహత్య

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి నిండు ప్రాణాలను బలికొంది. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మలక్‌పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి(26) అనే యువకుడు సోమవారం సెల్ఫీ విడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ సిఐ రమేష్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రామకృష్ణారెడ్డి గత కొన్ని నెలలుగా హన్మకొండ నగరంలోని రెవిన్యూ కాలనీలో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ నివసిస్తున్నాడు. కాగా పక్క రూమ్‌లోనే కిరాయికి ఉంటున్న స్నేహితుడి ప్రోద్భలంతో గత ఆరు నెలల నుండి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వ్యసనానికి అలవాటు పడి సుమారు పదిలక్షల రూపాయల వరకు అప్పు చేసి నష్టపోగా గత నాలుగు నెలల నుండి ఆన్‌లైన్ బెట్టింగుల వారి వేదింపులకు తాళలేక హన్మకొండ సమీపాన రాంపూర్ వద్ద సోమవారం తాను సెల్ఫీ వీడియో తీసి తన బాదను వెలిబుచ్చి ఫ్యామిలికి పంపి పురుగుల మందు తాగి సూసైడ్ చేసుకున్నాడు. కాగా బందువులు హుటాహుటిన రాంపూర్‌కి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రామకృష్ణారెడ్డిని ఎంజిఎంకు తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి అన్నా రాజేందర్‌రెడ్డి పిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఒంటేరు రమేష్ తెలిపారు. కాగా కుటుంబ సభ్యులకు పంపిన సెల్ఫీ వీడియోలో రామకృష్ణారెడ్డి తాను గత కొంత కాలంగా ఆన్‌లైన్ బెటింగ్ గేమ్స్‌లో ఐపిఎల్ గేమ్స్‌లో బెట్టింగ్ ఆట ఆడటంతో లక్షల్లో నష్టపోయానని ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం అప్పు చేయడం జరిగిందని, అప్పుల వాళ్ల వేదింపులతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌వాళ్ల వేదింపులు తాళలేక అప్పులు తీర్చలేక తాను చనిపోతున్నానని సెల్ఫీ వీడియోలో రామకృష్ణ తన ఆవేదనను వెలిబుచ్చాడు. కాగా ఏదో ఒక చోట ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడి వ్యసనాలకు లోనై యువత తమ నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నప్పటికి కొత్తగా వచ్చిన పలు రకాల ఆన్‌లైన్ యాప్‌లను నివారించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా చేతికి అందిన కొడుకు యుక్త వయస్సులోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలికావడంతో రామకృష్ణారెడ్డి సమీప బందువులు కన్నీరు మున్నీరు కావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కాగా సెల్ఫీ వీడియో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుండటం, యువకుని ఆవేదనను విన్న ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో వచ్చే యాప్‌లను నివారించి యువకుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.


మృతుడు రామకృష్ణారెడ్డి (ఫైల్)

## ఇన్వెస్ట్‌మెంట్ మోసం కేసులో 12 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

### పట్టుబడిన వారిలో నలుగురు చైనీయులు

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ (పెట్టుబడుల గోల్‌మాల్) కేసులో నగర సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వీరి లో నలుగురు చైనా దేశానికి చెందిన వారు కాగా ఐదుగురు ఢిల్లీకి చెందిన వారు.

మిగతా ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు. వీరంతా కలిసి ఒక ముఠాగా ఏర్పడి జంట నగరాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు చెందిన వారిని ఒక పద్ధతి ప్రకారం టార్గెట్ చేసి వారి నుంచి సుమారు 600 కోట్ల రూపాయల వరకు పె ట్టుబడుల పేరిట వసూళ్లకు పాల్పడినట్లు సైబర్ క్రైం పోలీసులకు అందిన ఫిర్యాదుపై రంగంలో దిగిన అధికారులు 12 మందిని కటకటాల్లో నెట్టారు. బాధితుల్లో హైద రాబాద్‌కు చెందిన వారు వందల సంఖ్యలో వున్నట్లు సమాచారం.

## ప్రారంభమైన ఎంసెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్

### నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్..

### 13 వరకు ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2022 ఇంజనీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సె లింగ్ మంగళవారంనుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 3374 మంది విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. సెకండ్ ఫేజ్‌లో 22,820 సీట్లకు కౌన్సె లింగ్ నిర్వహించనున్నారు. నేడు(బుధవారం) కూడా విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది.

నేడు(బుధవారం), రేపు(గురువారం) విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. అక్టోబర్ 16న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

## పాలిటెక్నిక్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు 20 వరకు అవకాశం

### సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొన్ని ఓల్డ్ బ్యాచ్‌లకు సంబంధించిన పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపుకు గడువును పెంచారు. ఓల్డ్ స్కీమ్స్ అయిన సీ-09, సీ-14, సీ-16 విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవడానికి అవకాశం కల్పించిందని సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి డిసెంబర్‌లో పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిపారు. అయితే వారికి సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 20 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రభుత్వం మరోసారి వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడానికి అనుమతించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునట్టు తెలిపారు. పెంచిన గడువును పాత బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని శ్రీనాథ్ సూచించారు.

## 2019-20లో పనిచేసిన విద్యా వలంటీర్లకు వేతనాలు మంజూరు

### రూ. 5.76 కోట్లను విడుదల చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2019-20 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వేతనాలను మంజూరు చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు చెల్లించాల్సిన గౌరవ వేతనాలను మంజూరు చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు రూ. 5,76,99,000ను విడుదల చేస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వెంటనే వారి హాజరు మేరకు వారి అకౌంట్స్‌లో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన జిల్లా విద్యా శాఖ అధికారుల(డీఈవో)ను ఆదేశించారు. వేతనాల చెల్లింపు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 85

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 85 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,696 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 10,403మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,63,629మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,071 మంది కోలుకోగా (99.45శాతం) మంగళవారం 74 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 514కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 47 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ట్రాఫిక్ పోలీసు అధికారులతో కొత్వాల్ భేటీ

### కొత్త నియమాల అమలుకు అందరు కృషి చేయాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జంట నగరాలలో కొత్తగా అమల్లోకి తెచ్చిన ట్రాఫిక్ నియమాల అ మలుకు సంబంధించి సిటీ కొత్వాల్ నగర ట్రాఫిక్ పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షించారు. పబ్లిక్‌గార్డెన్స్ వద్ద గల ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ సమావేశంలో కొత్త నియమాల అమలు తీరుతెన్నులను ఆయన ఈ సందర్భంగా సమీక్షించడంతో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులకు అనేక అంశాల పై దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసు అధికారుల విధులు కఠినంగా వుంటాయని, ఇదే సమయంలో అనేక సవాళ్లతో కూడుకుని వుంటుందని, ఈ క్రమంలోనే ఒత్తిళ్లు తలెత్తుతాయని ఆయన అన్నారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన రోప్ నియమాలు కచ్చితంగా అమలు కావాల్సిందేనని, సిటీ ట్రాఫిక్ వ్యవస్థను దారిలోకి తేవాల్సిందేనని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటం పనికిరాదని, అందరు సమిష్టిగా కృషిచేసి ఫలి తాలను రాబట్టాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు కచ్చితంగా గీత దాటకుం డా చూడాలని, ఇదే సమయంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ విషయంలో కఠినంగా వుండాల ని ఆయన కోరారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ విషయంలో కఠినంగా వుండాలని, పాదచారుల కోసం నిర్మించిన వీటిని కచ్చితంగా వారికోసమే వుండేలా చూడాలని, ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ ఆయా ప్రాంతాలలోని జంక్షన్లను అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, వాస్తవాలను తెలుసుకుని వీలునుబట్టి మార్పులు చేర్పులు చేయాలని ఆయన సూచించారు.

ఫ్రీ లెఫ్ట్ విధానిన్ని కూడా కఠినంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల ను ఇబ్బందులకు గురిచేయరాదని, వాహనదారులతో గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్, డిసిపిలు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థ (టిటిఐ)ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను ఆయన నేరుగా చూశారు. దీంతో పాటు మందుబాబులకు అక్కడి అధికారులు ఇస్తున్న కౌన్సిలింగ్‌ను పరిశీలించారు.


ట్రాఫిక్ పోలీసు అధికారులతో జరిగిన భేటీలో కొత్త నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ సహా ఇతర అధికారులున్నారు

# మునుగోడులో ఓటర్ల నమోదుపై హైకోర్టులో బిజెపి పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** మునుగోడులో ఓటర్ల నమోదుపై హైకోర్టులో బిజెపి పిటిషన్ దాఖలు చేసింది. జులై 31 వరకు ఉన్న ఓటర్ల జాబితానే పరిగణలోకి తీసుకునేలా ఆదేశించాలని ధర్మాసనాన్ని బిజెపి కోరింది. ఫామ్ 6 కింద అప్లయ్ చేసుకున్న వారిలో తప్పుడు ఓటర్లు ఉన్నారని కమలం పార్టీ తెలిపింది. తక్కువ టైమ్‌లోనే సుమారు 25వేల దరఖాస్తులు వచ్చాయని కోర్టుకు వెల్లడించింది. ఈనెల 14న ఎన్నికల సంఘం మునుగోడు ఓటర్ల లిస్ట్‌ను ప్రకటించనుందని, హైకోర్టు ఆదేశించేంత వరకు ఓటర్ల లిస్ట్ ప్రకటించవద్దని ఉత్తర్వులు ఇవ్వాలని బిజెపి కోరింది. కాగా, బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 13న తెలంగాణ హైకోర్టు విచారించనుంది.



# రోడ్డుపైనే రాహుల్ పుష్‌అప్‌లు!

## వైరల్ అయిన ఫొటోలు, వీడియోలు

**బెంగళూర్, అక్టోబరు 11 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పలు ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకుంటున్నాయి. తమిళనాడులోని కన్యాకుమారి నుంచి ప్రారంభించిన యాత్ర ప్రస్తుతం కర్నాటకలో కొనసాగుతోంది. ఈ యాత్రలో భాగంగా రాహుల్ పలు సందర్భాల్లో వ్యవహరించిన తీరుకు సంబంధించిన ఆసక్తికర ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా కర్నాటకలో రోడ్డుపైనే పుష్‌అప్‌లు తీసిన ఫోటోను కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సూర్జేవాలా ట్వీట్ చేశారు. ఓ బాలుడితో కలిసి రాహుల్, కర్నాటక పిసిసి చీఫ్ డికె శివకుమార్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ పుష్ అప్‌లు తీసిన ఫోటోను సూర్జేవాలా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నితిన్ అగర్వాల్ 'రాహుల్ పుష్ అప్ ఛాలెంజ్' అంటూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇటీవల వర్షంలో తడుస్తూ రాహుల్‌గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగించిన ఫోటో, కర్నాటక సీనియర్ నేత సిద్ధరామయ్య చేయి పట్టుకొని రాహుల్ పరుగెత్తడం, అలాగే పార్టీ జెండా పట్టుకొని డికె శివకుమార్‌తో కలిసి రన్‌లో పాల్గొనడంవంటి దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.

# గ్రూప్-1 పరీక్షకు తొలిసారి బయోమెట్రిక్ ఫీచర్

## అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** రాష్ట్ర వ్యాప్తంగా 1019 కేంద్రాల్లో 3.8 లక్షల మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మంగళవారం బిఆర్‌కె భవన్‌లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి,డిజిపి మహేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1019 కేంద్రాల్లో 3.8 లక్షల మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ హాజరవుతున్నారని చెప్పారు. పరీక్ష సజావుగా జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 16న జరుగనున్న నేపథ్యంలో... స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించి,పోలీస్ రక్షణ ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించాలని సూచించారు.

ఈ పరీక్షలకోసం తొలిసారిగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్‌పై అభ్యర్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అభ్యర్థులు కూడా హాల్ టిక్కెట్లను డౌన్‌లౌడ్ చేసుకోవాలని,చివరి నిమిషంలో ఆలస్యం జరగకుండా ఉండేందుకు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు,పారిశుధ్యం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఇన్‌చార్జీలు,రూట్ ఆఫీసర్లు,లైజన్ ఆఫీసర్లు,అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లు,చీఫ్ సూపరింటెండెంట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం సూచనలను పాటించాలని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రాలలో 16వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరగాల్సిన ప్రిలిమినరీ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్) కోసం అభ్యర్థులు వారి హాల్ టిక్కెట్‌లను టిఎస్‌పిఎస్‌సి కమిషనర్ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లౌడ్ చేసుకోవాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్, జిఏడి సెక్రటరీ శేషాద్రి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంగీతాకాశంలో కలకాలం వెలిగే నక్షత్రం సాలూరి

- సంగీతసమ్రాట్ డా. సాలూరి రాజేశ్వరరావు శతజయంతి వేడుకల్లో డా.కె.వి.రమణాచారి
- రసమయి, సాలూరి సంగీత పురస్కారాల ప్రదానోత్సవం



సాలూరి శతజయంతి సంగీత పురస్కార గ్రహీతలతో కె.వి.రమణాచారి, జస్టిస్ చంద్రకుమార్, వాసూరావు, ఎం.కె.రాము తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 11, ప్రభాతవార్త :** చిన్నతనంలోనే హరికథలు చెప్పిన, సంగీత సాధన చేసిన, హార్మోనియం, తబల, మృదంగం, పియానా, వయోలిన, ఫ్లూట్, డోలక్ నేర్చుకున్నా వీటన్నింటిని సాధనచేసి తాను ఒక సంగీతజ్ఞుడుగా ఉండేరీతిలో ఉభయగాత్ర సిద్ధి ఉండడం వల్లనే సాలూరు రాజేశ్వరరావు సంగీత వినీలాకాశంలో కలకాలం వెలిగే నక్షత్రం నిలిచిపోయారని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళ వారం సాయంత్రం 5.30గంటల నుండి రసమయి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము పర్యవేక్షణలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఆత్మీయ అతిథులు సాలూరి వాసూరావు, డా. ఎం.కె.రాము, రామాచారి తదితరులతో కలిసి రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, కళైమామణి, కళాపూర్ణ, సంగీతసమ్రాట్, ప్రముఖ నటుడు డా. సాలూరు రాజేశ్వరరావు శతజయంతి మహోత్సవం పురస్కరించుకొని జ్యోతిప్రకాశనం రామాయణమంత్రం శ్రీమన్ నారాయణ భజనం భక్తిగీతాలాపనాంతరం గత నాలుగు దశాబ్దాలకుపైగా సంగీత కళలో విశేషమైన కృషిచేస్తున్న స్వరకర్తలు, గాయకులు విజయలక్ష్మి శర్మ, వేదవతి ప్రభాకర్‌రావు, శశికళాస్వామి, సురేఖామూర్తి, విజయలక్ష్మి, కలగ కృష్ణమోహన్, బొబ్బిలి భాస్కరరెడ్డి, ఎన్.సుధీర్‌కుమార్, డి.ఎ.మిత్రలను ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి వారి ప్రతిష్ఠాత్మక సాలూరి శతజయంతి సంగీత పురస్కారాలను ప్రదానంచేసి, రసలీల జవాలు డివిడిని ఆవిష్కరించారు. డా. ఎం.కె.రాము స్వాగతోపన్యాసం కావించగా సభకుముందు పురస్కార గ్రహీతలైన గాయకులచే డా. సాలూరి రాజేశ్వరరావు స్వరపరచిన ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాలను ఆలపించి అధికసంఖ్యలో హాజరైన సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను అలరించి సినీసంగీతలోకంలో విహారం చేశారు.

# హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం: ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాయలసీమ వాసులు గతంలో రాజధాని కోల్పోయారు ఇప్పుడు హైకోర్టు వస్తే అభివృద్ధి అవుతుంది. కర్నూలులో హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. రాయలసీమ అభివృద్ధి కోసం హైకోర్టు కోసం జేఏసీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. టిడిపి, బిజెపి, సీపీఐలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలని కోరుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకించటం భావ్యం కాదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలకు భయపడిపోయామనడం సరైంది కాదన్నారు. రాజీనామాలు చేయడం మాకు కొత్త కాదన్నారు. మంగళవారం కడప నగరంలో వైసిపి కార్యాలయంలో పార్టీకేయుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.లక్ష కోట్లు వెచ్చించాలి ప్రయోజనంలేదు. టిడిపి హయాంలో రూ. 15వేల కోట్లు ఖర్చు చేసిన ఏమి నిర్మించింది గారన్నారు. ఇప్పుడు మరో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒరిగేది ఏమీలేదని తెలిపారు. కొన్ని మీడియాలు వికేంద్రీకరణపై చర్చలో భాగం కొందరుప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. అమరావతి నిర్మాణం పేరుతో భ్రాంతి కలిగించారు. టిడిపి నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందనేది సాక్ష్యాలతో అసెంబ్లీలో నిరూపించామన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర ఒక బూటకమన్నారు. అమరావతి ఉద్యమం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఒక ప్రాంత ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఉద్యమం చేస్తున్న రైతులు నిజమైన రైతులు కాదని, కమర్షియల్ ఫార్మర్స్. ఆ పాదాలు వాడుతున్న వారు రైతులు కాదన్నారు. ప్రాజెక్టుల కోసం త్యాగం చేసిన వారు నిజమైన రైతులని తెలిపారు. అసాధ్యమైన రాజధానిని నిర్మించామని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అక్కడ టి కోట్లు కూడా లేవన్నారు. అమరావతికి పెట్టిన ఖర్చు వైజాగ్‌లో పెట్టి ఉంటే అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేదని పేర్కొన్నారు. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటును ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులను పరిశీలించాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రోజుకు ఒక స్టాండ్ మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన విధానాలు పలుమార్లు మార్చారన్నారు తెలిపారు.

# షిండే వర్గానికి 'కత్తి డాలు' గుర్తు కేటాయింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** మహారాష్ట్రలో శివసేన వర్గాలమధ్య జరుగుతున్న పోరు పతాకస్థాయికిచేరింది. షిండే వర్గం శివసేనకు ఎన్నికల సంఘం రెండుకత్తులు డాలు ఉన్న గుర్తును కేటాయించింది. అంధేరి తూర్పు నియోజకవర్గం ఉప ఎన్నికకోసం ఈ గుర్తును కేటాయిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు ఇకపై షిండే గ్రూపు బాలాసాహెబాంచి శివసేనగా పిలవబడుతుంది. ఈ పేరును ఎన్నికల సంఘం కూడా ఆమోదించింది. ప్రస్తుత శివసేన గుర్తుపై నెలకొన్న వివాదం పరిష్కారం అయ్యేంతవరకూ రెండు గ్రూపులు తమకు కేటాయించిన పేర్లు, గుర్తులను మాత్రమే వినియోగించాలని వెల్లడించింది. ప్రజ్వలిస్తున్న జ్యోతిని శివసేన థాకరే వర్గానికి కేటాయించింది. షిండేవర్గం అందచేసిన మూడు గుర్తులను కూడా అనుమతించలేదు. కొత్త గుర్తులు అందచేయాలని కోరింది. దీనితో సూర్యుడు, ఢల్‌తల్వార్ రెండింటిని అందచేసింది. మిజోరమ్‌పార్టీకి అప్పటికే సూర్యునిగుర్తుకేటాయించామని, తమిళనాడులో డిఎంకెపార్టీ, పుదుచ్చేరిలో కూడా అదే గుర్తును కొనసాగిస్తున్నందున ఈ గుర్తుఇవ్వలేమని తెలిపింది.

# దేశంలోనే నం. వన్‌గా నిలుస్తున్న తెలంగాణ పోలీసు వ్యవస్థ

## మహిళా భద్రత షి టీమ్స్ దేశానికే ఆదర్శప్రాయం

## హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ పోలీసు వ్యవస్థ నిలుస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన మహమూద్ అలీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, డిజిపి మహేందర్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి 3.40 కోట్ల రూపాయలతో గోదావరిఖనిలో నిర్మించిన పోలీసు సంక్షేమ అతిథి గృహాన్ని, 3.50కోట్లతో నిర్మించిన గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో శాంతి భద్రతలు తప్పడం, నక్సలిజం పెరుగుతుందనే వంటి అనేక అపోహలను సిఎం కెసిఆర్ నాయకత్వంలో మన పోలీసు శాఖ పటాపంచలు చేసిందని , దేశంలోనే అత్యుత్తమంగా శాంతి భద్రతలను కాపాడుతూ మన పోలీసులు ఆదర్శంగా నిలిచారని హోంమంత్రి తెలిపారు. మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షీ టీంలు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నాయని, దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. అనేక రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేసి అక్కడ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గోదావరిఖనిలో ప్రారంభించిన భవనాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని మంత్రి సూచించారు.



పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కాని మాట్లాడుతూ రానున్న రోజుల్లో రామగుండం పోలీస్ కమీషనరేట్ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు వీలుగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ గోదావరిఖనిలో పోలీస్ స్టేషన్ భవనం నిర్మించుకున్నా మని, వీటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డిజిపి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలను చేపడుతున్నామన్నారు. పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో రూ.3.4 కోట్ల వ్యయంతో పోలీసు అతిథి గృహం నిర్మించడానికి సహకరించిన ఎన్టీపీసీ సంస్థకు, రూ.3.5 కోట్లతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నిర్మించడానికి సహకరించిన సింగరేణి సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజగోపాల్‌రెడ్డికి అమిత్‌షా రూ.22వేల కోట్లు ఇచ్చినట్లుగా మణికంఠాగూర్ ఆరోపణ

## సోషల్ మీడియా వేదికగా నవ్వులు పూయిస్తున్న విడియో

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలో రాజకీయ పార్టీలు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. అదే సమయంలో సెటైర్లతో కూడిన టపాసులు కూడా పేలుతున్నాయి. తాజాగా కడుపుబ్బా నవ్వించే వీడియోలు ప్రత్యర్థులపై ఆయా పార్టీల నేతలు చేస్తున్న విచిత్రదాడులు కూడా మొదలయ్యాయి. ఈ తరహా కొత్త దాడుల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మంగళవారం సోషల్ మీడియా వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్టు చేశారు. ఈ వీడియోలో మునుగోడులో బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుగుల్ పే ద్వారా రూ.22000 కోట్లు చెల్లించినట్లుగా ఠాగూర్ వెల్లడించారు అది కూడా బిజెపిలోకి స్వాగతం చెబుతూ ఈ మొత్తాన్ని పంపించారట. ఠాగూర్ వీడియోలో తొలుత గుగుల్ పే స్క్రీన్‌పై మోడితో కలిసి ఉన్న అమిత్ షా ఫోటో కనిపిస్తుంది. ఆ తరువాత ఆర్‌జి పాల్ కొట్టగానే రాజగోపాల్‌రెడ్డి ఖాతా కనిపిస్తుంది. ఆ ఖాతాకు రూ.22000కోట్లను ఎంటర్ చేసి అమిత్ షా వెల్‌కమ్ టూ బిజెపి అని టైప్ చేసి పిన్ ఎంటర్ చేయగానే అమిత్ షాకు చెందిన స్విస్ బ్యాంకు ఖాతా నుంచి కోమటిరెడ్డి రూ.22000కోట్లు జమ అవుతాయి. ఈమొత్తాన్ని స్వీకరించినట్లు కోమటిరెడ్డి కూడా రిసీవుడ్ అంటూ మెసేజ్ పెట్టారు. అంతకుముందుకు థ్యాంక్యూ అంటూ అమిత్ షాకు కృతజ్ఞతలు కూడా చెప్పారు. ఈ ట్రాన్సక్షన్‌కు సంబంధించి అమిత్ షాకు ఓ స్క్రాచ్ కార్డు రాగా, అమిత్ షా దాన్ని ఓపెన్ చేశారు. అందులో బెటర్ లక్ నెక్స్ట్ టైమ్ మునుగోడు నాట్ ఫర్ సేల్ అనే సందేశం కనిపిస్తుంది. ఈ వీడియోకు ఇంటరెస్టింగ్ ఫ్యాక్ట్ అంటూ ఠాగూర్ ఓ కామెంట్ జత చేశారు.

## ఎపి నుండి వచ్చిన విద్యుత్ ఉద్యోగుల విషయంలో

# రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

## 15 రోజుల్లో నియామక ఉత్తర్వులకు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ఉమ్మడి విద్యుత్ ఉద్యోగుల విభజనకు సంబంధించిన ఆదేశాలను అమలు చేయలేదని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం విద్యుత్ ఉద్యోగుల విభజన ప్రక్రియపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేసింది. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన పలువురు విద్యుత్ ఉద్యోగులకు నియమక ఉత్తర్వులు ఇచ్చే విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేదని సంబంధిత ఉద్యోగులు దాఖలు చేసిన పిటీషనపై న్యాయస్థానంలో వాదోపవాదాలు జరిగాయి. దీనిపై విద్యుత్ ఉద్యోగుల విభజన విషయంలో జస్టిస్ ధర్మాధికారి కమిటీ నివేదిక ప్రకారం నడుచుకోవాలని పలుమార్లు ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం కావాలనే అమలు చేయం లేదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేసింది. ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడ కోర్టు ధిక్కారమే అవుతుందని స్పష్టం చేసింది.

# టిఆర్ఎస్, బిజెపి సంయుక్తంగా కాంగ్రెస్ కట్టడికి కుట్రలు

**చండూరు కాంగ్రెస్ కార్యాలయానికి నిప్పు**
**నిందితులపై 24గంటల్లో చర్యలు తీసుకోవాలి**
**పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నో, చిత్ర విచిత్రాలతో పాటు మరెన్నో కుట్రలకు సాక్షంగా నిలుస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికార పార్టీలు బిజెపి, టిఆర్ఎస్ సంయుక్తంగా వ్యూహాలు రచిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారానికి అడుగడుగునా ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు. తాజాగా మునుగోడు కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆ రెండు పార్టీలకు చెందిన వారు దగ్గం చేశారన్నారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక

ప్రత్యర్థులు దుష్ట చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రధానంగా టిపిసిసి అధ్యక్షుడిగా చండూరులో తన పర్యటన నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి చండూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తగులబెట్టి ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసోకవాలని డిమాండ్ చేశారు. పార్టీ దిమ్మెలు కూల్చిన, పార్టీ కార్యాలయాలు తగులబెట్టినా మునుగోడు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అన్నారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరు అన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌లకు వణుకుపుట్టిందని, బెదిరిస్తే బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమ పార్టీ కార్యాలయం మీద దాడి చేసిన వాళ్లను 24గంటల్లో అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేకపోతే నల్గొండ కార్యాలయం ముందు తానే ధర్నా చేస్తానని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్, బిజెపిలకు వ్యతిరేకంగా ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. నిందితులపు పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సౌండ్.. పబ్‌లపై..

» నిర్వహిస్తున్న గచ్చిబౌలి ఎయిర్‌లైన్ పబ్ మీద సోమవారం రాత్రి మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు డిజె సౌండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తుండడంతో పబ్ నిర్వాహకులు సహా మొత్తం 7గురిని అరెస్టు చేయడంతో పాటు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... కొండాపూర్‌లోని శరత్‌సిటీ క్యాపిటల్ మాల్(ఎఎంబి మాల్)లో ఎయిర్ లైవ్ బార్ అండ్ రెస్టారెంట్ పబ్ ఉంది. కాగా ఎయిర్ లవ్ పబ్ హైకోర్టు ఆదేశాలను దిక్కరించి అర్ధరాత్రి వరకు డిజె సౌండ్‌తో స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తుందని సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు సోమవారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు.

గచ్చిబౌలి పోలీసులతో కలిసి నిర్వహించిన ఈ దాడుల్లో పబ్ నిర్వాహకులు అర్ధరాత్రి వరకు అనుమతికి మించి డిజె సౌండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దీంతో పబ్ కార్యకలాపాలను నిలిపివేయించిన పోలీసులు పబ్ యజమాని అతిన్ అగర్వాల్, మేనేజర్ బుదాని వినీత్(42), బార్ మేనేజర్ బొక్కరి రాజు(31), సింగర్ ఖాద్రి అమన్(33), గిటార్ ప్లేయర్ ఖాద్రి ఉమర్(23), కీబోర్డు ప్లేయర్ ఖాద్రీ బిలాల్(30), డ్రమ్స్ ప్లేయర్ దీప్ బెనర్జీ(28)లను అదుపులోకి తీసుకున్నారు. పబ్ నుంచి 5డిజె బాక్సులు, 6ఇన్ ఎయిర్ బాక్సులు, 2సిడి ప్లేయర్లు, డిజె మిక్సర్, 7 మైక్ స్టాండ్‌లు, మానిటర్లు, లౌడ్ స్పీకర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎయిర్ లైవ్ పబ్ మీద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొత్వాళ్లలో.. డిస్మిస్‌ల స్పెషల్ కొత్వాళ్లు వేరయా

**నాడు కృష్ణారావు.. నేడు ఆనంద్**
**2002..2003 మధ్యన సుమారు 70 మందిపై వేటు వేసిన కృష్ణారావు**
**తాజాగా పది నెలల వ్యవధిలో 55 మందిని తొలగించిన ఆనంద్**

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగాలంటేనే క్రమశిక్షణతో కూడుకున్నదనే సంగతి తెలిసిందే. కానిస్టేబుళ్ల నుంచి ఐపిఎస్ అధికారుల వరకు అందరు కచ్చితంగా క్రమశిక్షణను పాటించి బుద్ధిగా డ్యూటీలు చేయాల్సిందేననడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇందులో ఎలాంటి తేడా వచ్చినా ఉద్యోగాలు పోవడం గ్యారం టీ అనేది విదితమే. వివాహితను తుపాకితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు ఆమెను, ఆమె భర్తను కిడ్నాప్ చేసిన కేసులో మారెడ్‌పల్లి మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావును కొత్వాల్ సి.వి ఆనంద్ సోమవారం డిస్మిస్ చేయడం సంచలనం రేపింది. ఆయనతో పాటు పది నెలల వ్యవధిలో మొత్తం 55 మంది అధికారులు, సిబ్బం దిని కమిషనర్ డిస్మిస్ లేదా ఉద్యోగాల నుంచి పూర్తిగా తొలగించడం చేశారు. సి.వి ఆనంద్ గత ఏడాది డిసెంబర్ 25వ తేదీన సిటీ పోలీసు కమిషనర్‌గా అప్పటి కమి షనర్ అంజనీ కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి డ్యూటీలో ఇష్టానుసారం వ్యవహరించిన వారిని, క్రమశిక్షణ తప్పిన వారిని, మహిళలపై అత్యా చారం లేదా వేధింపులకు పాల్పడ్డ వారిని, భార్యను వేధించిన వారిని, అక్రమ సంబంధాలు కలిగిన వారిని, మద్యం మత్తులో ఉద్యోగాలకు వచ్చిన వారిని, విధి నిర్వహణలో పై అధికారులతో అనవసరంగా గొడవలు పెట్టుకున్న వారిని, డ్యూటీలో సహచర మహిళా అధికారులను వేధించిన వారిని మొత్తం 55 మందిని డిస్మిస్ లేదా ఉద్యోగాల నుంచి తొలగించడం, బలవంతంగా పదవీ విరమణ చేయించడం చేశారు. వేటుపడ్డ వారిలో నాగేశ్వరరావుతో పాటు రెండేళ్ల క్రితం లాలాగూడ ఇన్‌స్పెక్టర్‌గా వున్న శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్ ఐలు నరసింహా, శ్యాంలు అధికారులు కాగా మిగతా వారు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మినిస్టీరియల్ స్టాఫ్. నాగేశ్వర రావు ఉదంతం అందరికి తెలిసిందే. శ్రీనివాస్ రెడ్డి రాత్రి వేళ స్టేషన్‌లోనే విధుల్లో వున్న మహిళా కానిస్టేబుల్‌ను లైంగికంగా వేధించాడు. ఎస్ఐ నరసింహ తన బ్యాచ్‌మెట్ అయిన మహిళా ఎస్ఐతో అనుచితంగా ప్రవర్తించడంతో పాటు ఫోన్‌లో అశ్లీల మెసేజ్‌లు వుంచాడు. ఆర్ఐ శ్రీనివాస్ భార్యను హింసించడంతో పాటు ఇద్దరు మ హిళలతో అక్రమ సంబంధం కలిగివున్నాడు. ఇలా అధికారులు మహిళలను వేధించడం లేదా అత్యాచార కేసుల్లో నిందితులుగా వుండడం విశేషం. సిటీ పోలీసు విభాగంలో 10 నెలల వ్యవధిలో 55 మందిపై వేటు వేయడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారిగా చెప్పాలి. ఇంతకు ముందు ఎంవి కృష్ణారావు సిటీ కొత్వాల్‌గా వున్న 2002...2003 మధ్యన దాదాపు 70 మందిపై వేటు పడింది. అప్పట్లో కొత్వాల్ కృష్ణారావు కార్యాలయం నుంచి ప్రతీ నెలలో ఐదు నుంచి పది మంది వరకు ఉద్యో గాలు కోల్పోయేవారంటే అతిశయోక్తి కాదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర సిబ్బందిని ఆయన నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ లేదా డిస్మిస్ చేయడం లేదా ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా బలవంతంగా పదవీ విరమణ చేయించే వారు, కృష్ణారావు కమిషనర్‌గా వున్న సమయంలో విధి నిర్వహ ణలో ఏ మాత్రం తేడా వచ్చినా ఆయన ఎంతమాత్రం సహించేవారు కాదు. అప్పట్లో సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా వున్న ఓ అధికారి చెప్పాపెట్టకుండా ఐదు రోజుల పాటు సెలవు తీసుకున్నందుకు సదరు ఇన్‌స్పెక్టర్ గైర్హాజరీ (విధులకు అబ్సెంట్) అయినట్లుగా ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా కృష్ణారావు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇలా చేయడం వల్ల సదరు ఇన్‌స్పెక్టర్ కొంతకాలం సస్పెండ్ అవడంతో పాటు తన సర్వీసులో పదోన్నతులతో పాటు ఫించన్ వెసులుబాటును కోల్పోయారు. అప్పట్లో అనేక మంది కింది స్థాయి సిబ్బంది విధులకు చెప్పాపెట్టకుండా డుమ్మాకొడితే నిర్మొహమాటంగా అబ్సెంట్ వేసేవారు. దీనివల్ల అనేక మంది అప్పటి వరకు వున్న తమ సర్వీసులో చాలా వరకు కోల్పోయేవారు. ఎంవి కృష్ణారావు కమిషనర్‌గా వున్న సమయంలోనే సి.వి ఆనంద్ సెంట్రల్ జోన్ డిసిపిగా వ్యవహరించారు. కృష్ణారావు తరువాత ఆర్.పి సింగ్ నూతన కొత్వాల్‌గా వచ్చిన తరువాత కూడా ఆనంద్ సెంట్రల్ జోన్ కమిషనర్‌గా వున్నారు. ఈ సమయంలో ఒక ఎసిపి, ఇన్‌స్పెక్టర్ మామూళ్ల కోసం స్టేషన్‌లోనే వాదులాడుకుని కొట్టుకునే వరకు వెళ్లినట్లు సమాచారం అందడంతో ఇద్దరిని ఉన్నపళంగా తన జోన్ నుంచి రిలీవ్ అవ్వాలని ఆనంద్ ఆదేశించడం అ ప్పట్లో సంచలనం రేపింది. అప్పట్లో డిసిపిగా వున్న ఆనంద్ తీసుకున్న నిర్ణయం, జారీచేసిన ఆదేశాలు సిటీ పోలీసు విభాగంలో కలకలం రేపింది. మొత్తం మీద ఎంవి కృష్ణారావు తరువాత సి.వి ఆనంద్ క్రమశిక్షణ తప్పిన పోలీసులపై వేటు వేయడంలో ఘనాపాటిగా పేరొందారని చెప్పాలి.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
జిల్లా R&B అధికారి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) మహబూబ్‌నగర్-నిట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
1. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరు (06) పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) MBNR టెండర్ ప్రకటన నం.DB/PA TO E.E/6/Tender/R&B/MBNR/2022-23, తేది: 10.10.2022 ప్రకారం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరుదారులు, టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ https://telangana.gov.in నుండి 13.10.2022న మ.3.00 గం. వద్ద ఆపైన డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ స్వీకరణకు చివరి తేది: 19.10.2022న మ.3.00 గం.వరకు. తదుపరి వివరాలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్, మహబూబ్‌నగర్‌ను సంప్రదించండి.
సం/- జిల్లా రోడ్లు మరియు భవనముల అధికారి, మహబూబ్‌నగర్
DIPR.No.1875-DP/CL/Advt/1/2022-23, తేది: 11.10.2022



# అంతరిక్షంలో రియల్ లొకేషన్లలో!

అంతరిక్షంలో ఇపుడు ఓ సినిమానే నిర్మించబోతున్నారు. ప్రముఖ యాక్షన్ స్టార్ టామ్ క్రూజ్ హీరోగా స్పేస్‌లో ఓ సినిమా తెరకెక్కటానికి రెడీ అవుతోంది.. ఏవిధమైన గ్రాఫిక్స్ లేకుండా సినిమాలో ప్రధాన సన్నివేశాలను అంతరిక్షత కేంద్రంలోని రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించాలని మేకర్స్ భావిస్తున్నారు.. అంతే కాదు చాలా ఆసక్తికరమైన టైటిల్ కోసం పరిశీలన చేస్తున్నారు. ఎలాంటి డూప్‌లు లేకుండా యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టే టాక్ క్రూజ్ అంతరిక్షంలో సైతం అదరగొడతారని మేకర్స్ భావిస్తున్నారు.. దీనికి సంబంధించి యుఎఫ్‌ఇజి చైర్మన్ మాట్లాడుతూ, సినిమాలో ఎక్కువశాతం భూమిపై చిత్రీకరణ ఉంటుందని, ప్రధాన పాత్రను మాత్రం అంతరిక్షంలోకి తీసుకెళ్తామన్నారు. ఆ రకంగా స్పేస్వాక్ చేసిన మొదటి పౌరుడు టామ్ క్రూజ్ అవుతాడని అన్నారు. టామ్ ఇపుడు స్పేస్‌లోనే విన్యాసాలకు రెడీ అవ్వటంతో అక్కడెలాంటి సాహసాలకు ప్రదర్శిస్తారో అన్న ఉత్సాహం, అందోళన సైతం అభిమానుల్లో నెలకొంది..



# నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు....

**నమ్రత బ్యూటిఫుల్ పోస్ట్**

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుటుంబానికి ఓ ప్రత్యేకత ఉంది.. వారు తమ ఫ్యామిలీతో ఎపుడు హ్యాపీ మూమెంట్స్‌తో ఎంజాయ్ చేస్తూ ఉంటారు.. తాజాగా మహేష్‌బాబు భార్య నమ్రత తన ఇద్దరు పిల్లలు గౌతమ్, సితారతో కలిసి జర్నీలో ఉండగా ముగ్గురూ కలిసి ఉన్న సెల్ఫీని షేర్ చేసుకున్నారు. మా ముగ్గురులో ఎలాంటి తేడాలు లేవని, కానీ వారు ఇపుడు 'రోజురోజుకీ మరింత అందంగా మనసుతోపాటు బయట కూడ మారుతున్నారు. ఇపుడు వాళ్లు నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు." వీళ్లు నా టీర్ అంటూ నమ్రత ఈ బ్యూటిఫుల్ పోస్ట్‌ను షేర్ చేశారు..

# 'పాపతో పైలం'. 'హంట్' నుంచి సాంగ్

సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం హంట్... మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. శ్రీకాంత్, భరత్ ప్రధాన పాత్రలు పోషించారు..హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నారు. సినిమాలో పాపతో పైలం.. పాటను విడుదల చేశారు.. పటాకా



సాంగ్ ఆఫ్ ది ఇయర్ అంటూ విడుదల చేసిన పాపతో పైలం..లో సుధీర్‌బాబుతోపాటు అపరారాణి స్టెప్పులు వేశారు.. మరోసారి చిత్రంలో ఆమె సందడి చేసింది.. ఇందులో సుధీర్‌బాబు, అప్సరా రాణితోపాటు శ్రీకాంత్ భరత్ కూడ డ్యాన్స్ చేశారు.. ఈపాటకు యశ్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. జిబ్రాన్ సంగీతం అందించారు. మంగ్లీ, నకాష్ అజీజ్ ఆలపించారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విడుదలైన కొన్ని క్షణాల్లోనే ఈ పాట వైరల్ అయ్యింది.. విజువల్స్ చాలా రిచ్‌గా అన్పించాయి.. ఇదొక స్టైలిష్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నామని శ్రీకాంత్, భరత్ పోలీసు ఆఫీసర్ రోల్స్‌లో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు.. టీజర్‌కు ఇప్పటికే మంచి స్పందన వస్తోందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

# 'జిన్నా'లో విష్ణు మంచు, సన్నీపై రొమాంటిక్ మాస్ మసాలా...



విష్ణు మంచు హీరోగా నటించిన తాజా చిత్రం జిన్నా. పద్మశ్రీ గ్రహీత, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు ఆశీస్సులతో ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంస్థలు రూపొందిస్తున్నాయి.. సన్నీ లియోన్, పాయల్ రాజ్‌పుత్ కథానాయికలు.. సూర్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి జి.నాగేశ్వరరెడ్డి మూల కథ అందించారు. కోన వెంకట్ స్క్రీన్‌ప్లే రాశారు.. ఆయన క్రియేటివ్ ప్రొడ్యూసర్ కూడా.. దీపావళి సందర్భంగా అక్టోబర్ 21న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. తాజాగా మంచు విష్ణు, సన్నీలియోన్ కలిసి చేసిన మంచి మాస్ మసాలా పాట.. జారు మిఠాయి... లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాటను చూస్తుంటే యువత ఉర్రూత లూగేస్తారని తెలుస్తోంది.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.సింహా, నిర్మల రాథోడ్ ఆలపించారు. ఈ రొమాంటిక్ పాటకు ప్రేమ్ రక్షిత్ మాస్టర్ తన మాస్ స్టెప్పులతో ప్రాణం పోశారు..విడుదలైన ట్రైలర్‌కు ఇప్పటికే 3 కోట్ల వ్యూస్‌తో మంచి స్పందన వచ్చింది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు పెరిగాయి.. విష్ణు మంచు ఈ చిత్రంపై బాగా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.. అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది..

# న్యూయార్క్ మేయర్...తగ్గేదేలే!



ఇటీవల ప్రతిష్టాత్మక 'తానా' ఉత్సవాలు అమెరికాలో వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకలకు న్యూయార్క్ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తానా వేడుకల్లో పలువురు తెలుగు ప్రజలు, సెలబ్రిటీలు హాజరయ్యారు.. ప్రముఖ యాంకర్ నటి అనసూయ భరద్వాజ్‌తోపాటు గాయని మంగ్లీ కూడ పాల్గొన్నారు. విశేషం ఏంటంటే న్యూయార్క్ మేయర్‌తో కలిసి అనసూయ బతుకమ్మ సంబరాలను నిర్వహించటం ప్రత్యేక ఆకర్షణ అయ్యింది.. ఆయనతో కలిసి సెల్ఫీలు దిగి ఉత్సాహంగా కన్పించారు.. కాగా పుష్ప సినిమాలో పాపులర్ అయిన సిగ్నేచర్ ఎక్స్ ప్రెషన్‌ను ఏకంగా మేయర్‌తోనే నటింపజేసింది అనసూయ.. దీంతో మేయర్ ..తగ్గేదేలే.. అంటూ ఆయనతో పాటు ఆయన ఆనూయాయులు జతకలిపారు. ఆసన్నివేశంతో కూడ ఫొటో ఇపుడు వైరల్ అయ్యింది.. అన సూయ చాలా ఎమోషనల్ అయ్యారు.. ' గౌరవప్రదమైన సంఘటనతో కూడిన సమయం.. బతు కమ్మ పండుగ న్యూయార్క్ నగరంలో తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంగారు బతుకమ్మ వేడుకలను తెలంగాణ ఆడపడుచులా నిర్వహించటం చాలా గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారామె..

====================

# టీషర్ట్‌పై సందేశం వైరల్




స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. సోషల్ మీడియాలో అమ్మడు చాలా యాక్టివ్ అనే విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆసక్తిరమైన పోస్ట్‌తో అభిమానులను ఆశ్చర్య పరిచింది.. తన పెట్ డాగ్‌ఫొటోను షేర్ చేస్తూ 'వెనక్కి తగ్గా కానీ.. ఓడి పోలేదు' అని క్యాప్షన్ పెట్టింది.. మరో విశేషం ఏంటంటే తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో పెట్టిన ఓ పోస్ట్ ఇంట్రెస్ట్ కల్గిస్తోంది.




మంగళవారం ఉదయం ఆమె తన ముఖం కన్పించకుండా. తను వేసుకున్న టీషర్ట్ మాత్రమే కన్పించేలా ఉన్న ఫొటోను షేర్ చేసింది.. ' ఒక వేళ మీరు దీన్ని కూడ వినాల్సి వస్తే.. మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవరు' అని పోస్ట్‌చేస్తూ రెడ్ హార్ట్ ఎమోజీని జత చేసింది. ఆమె టీషర్ట్‌పై 'యువ విల్ నెవర్ వాక్ అలోన్'.. (మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవలేరు) అనే క్యాప్షన్ ముద్రించబడి ఉంది... కాగా ఇందులో పరోక్ష సందేశం ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.. సమంత తన అనారోగ్యం నుంచి కోలుకోవటానికి తిరిగి పనిలో బిజీ అవ్వటానికి ప్రయత్నిస్తోందని, తాను బలంగా ఉన్నానని, సపోర్ట్ సిస్టమ్ కూడ ఉందని తెలియజేస్తోందని అంటున్నారు.. కాగా సమంత ఇన్‌స్టాపోస్ట్‌పై సెలబ్రిటీలు, ఆమె స్నేహితులు, అభిమానులు బాగానే స్పందిస్తున్నారు.. 'మోర్ పవర్ టు యూ.. బీ స్ట్రాంగ్' అంటూ అర్థం వచ్చేలా ఎమోజీలను సానుకూల సందేశాలను పోస్ట్‌చేయటం విశేషం.. సమంత పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# స్టార్ ఇండియన్ క్రికెటర్ గెస్ట్‌రోల్



ప్రముఖ క్రికెటర్లు సినిమాల్లో అంతగా కన్పించలేదు.. అయితే ప్రస్తుతం టీమిండియా వన్డే ఇంటర్నేషనల్ కెప్టెన్ శిఖర్ ధావన్ ఇపుడు తెరపై ఓ గెస్ట్‌పాత్రలో కన్పించబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్‌లో రిలీజ్ కానున్న డబుల్ ఎక్స్ ఎల్ మూవీలో శిఖర్ ధావన్ చిన్న అతిథి పాత్రలో అలరించనున్నారు. ఈచిత్రంలో సోనాక్షి సిన్హా, హుమా ఖురేషి ప్రధానపాత్రల్లో నటించారు. ఈ విషయంపై శిఖర్‌ను ప్రస్తావించగా, దేశం కోసం ఆడే అథ్లెట్‌గా జీవితం ఎపుడూ చాలా హడావుడిగా ఉంటుంది.. మంచి వినోదాత్మక చిత్రాలను చూడటం నాకు ఇష్టమైన వాటిలో ఒకటి..ఈ అవకాశం నాకు వచ్చి కథ విన్నపుడు ఇది నాపై చాలా ప్రభావం చూపింది... ఇది మొత్తం సమాజానికి ఒకింత అందమైన సందేశం.. అందుకే నేను అంగీకరించాను' అని పేర్కొన్నారు. శిఖర్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్‌గా మారాయి.

# నవ్వులు గ్యారెంటీ: ఫణి కృష్ణ



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్ , హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీసత్యసాయి ఆర్ట్స్ లో మణికృష్ణ సిరికి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం క్రేజీ ఫెలో... ఈచిత్రంలో దిగంగన సూర్యవంశి మిర్నా మీనన్ హీరోయిన్లు, ఈనెల 14న ఈ రిలీజ్ కానుంది. ఈసందర్భంగా దర్శకుడు ఫణికృష్ణ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. పదేళ్లుగా ఇండ్రస్టీలో ఉన్నాను. షార్ట్‌ఫిల్మ్లు , యాడ్‌ఫిల్మ్ చేశాను.. చిన్న సినిమాలకు పనిచేశాను.. కళ్యాణ్‌కృష్ణగారి వద్ద రచన విభాగంలో కూడ చేశాను.క్రేజీ ఫెలో కథ రాధామోహన్‌గారికి చెప్పాను. ఆయనకు నచ్చింది. ఆసినిమాతో బిగ్‌స్రీకన్‌పైకి రావటం ఆనందంగా ఉంది.. ఇది క్యారెక్టర్ బేస్డ్‌మూవీ... హీరో పాత్రను క్రేజీగా డిజైన్ చేశాం.. చెప్పిన మాటని పూర్తిగా వినకపోతే వచ్చే ప్రాబ్లమ్స్‌ను హిలేరియస్‌గా చూపించాం.. చాలా మంచి వినోదం ఉంటుంది.. ఎంటర్‌టైన్‌మెంట్ ఎపుడు వర్కవుట్ అవుతుందని నమ్ముతాను.. ఆది గారిని ఫుల్‌లెంగ్త్ లవ్ ఎంటర్‌టైనర్‌లోచూసి చాలా రోజులైంది.. చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకులు మంచి చిరునవ్వుతో బయటికి వస్తారు. నిర్మాత సినిమాకు కావాల్సింది సమకూర్చారు. మంచి ప్రీపొడక్షన్ వర్క్‌చేశాం.. పక్కాగా చేయటం వల్ల త్వరగా షూటింగ్ పూర్తిచేగలిగాం.. సినిమా బాగుందని తెలిస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారు. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

# మిస్టీరియస్ లవ్‌స్టోరీ..



కర్ణాటక సీనియర్ రాజకీయనేత జమీర్ అహ్మద్‌కుమారుడు జైద్‌ఖాన్, జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా చిత్రం బనారస్.. తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ '(వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమ కథగా రూపొందుతోంది. సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిరకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నవంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ , మలయాళ భాషల్లో విడుదల కానుంది.. నాంది సతీష్ వర్మ ఈచిత్రాన్ని తెలుగురాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈసంద ర్భంగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో మాట్లాడారు. జైన్ ఖాన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నవంబర్ 4న ఈచిత్రం విడుదల అవుతుంద న్నారు. కార్యక్రమంలో సోనాల్ మాంటెరో, సతీష్‌వర్మ, తదితరులు మాట్లాడారు

## 'సిరివెన్నెల'కు నివాళిగా

# 'నువ్వే నువ్వే' అంకితం

త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ స్రవంతి మూవీస్ పతాకంపై రవికిశోర్ నిర్మించిన చిత్రం నువ్వే నువ్వే.. తరుణఫ్, శ్రియశరణ్ జంటగా నటించారు. ప్రకాష్‌రాజ్, చంద్ర మోహన్, సునీల్, రాజీవ్‌కనకాల, తనికెళ్ళ భరణి, అనితాచౌదరి తదితరులు నటించారు. ఈచిత్రం విడుదలై 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎఎంబి సినిమాస్‌లో స్పెషల్ షో వేశారు. ఈ ప్రదర్శనకుయూనిట్ హాజరైంది.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, వనమాలి హౌస్‌లో నువ్వే కావాలి షూటింగ్ జరుగుతుంది.. రవికిశోర్‌గారు నేను పక్కన ఖాళీ స్థలంలో నడుస్తూ మాటల మధ్యలోకథ చెప్పా.. ఆయన చెక్ బుక్ తీసి ఒక అమౌంట్ వేసి ఇచ్చారు.. నువ్వే కావాలి రైటర్‌గా ఎంత రెమ్యూనరేషన్ ఇచ్చారో.. దాదాపుగా అంత అమౌంట్ అడ్వాన్స్‌గా ఇచ్చారు. నేను దాంతో బైక్



కొనుకున్నానని అన్నారు. అప్పటికీ నేను రాసిన నువ్వే కావాలి షూటింగ్‌లో ఉందని, నేను ఏం చేయగలనో తెలియదు. కానీ నేను చెప్పిన కథ విని రవికిశోర్‌గారు ఎంతో నమ్మారు..ఆయనకు నేను ఎన్నిసార్లు కృతజ్ఞతలు తెలిపినా సరిపోదని అన్నారు. నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ, త్రివిక్రమ్ చెప్పిన కథ బాగా నచ్చిందని అన్నారు.. ఇందులో నేను రాముడు అని ఎంతో అప్యాంగా పిలుచుకునే సిరివెన్నెల సీతారామశాస్త్రిగారు లేకపోవటంన ఆయనతో నాకున్న అనుబంధం గురించి చెప్పటానికి మాటలు రావటం లేదన్నారు. సుమారు 80 నుంచి 90 పాటలకు అసోసియేట్ అయ్యామన్నారు.. చాలా పాటలకు రాత్రిళ్లు కూర్చున్నామన్నారు. నా కళ్లలోకి చూసి నచ్చిందో లేదో చెప్పేవారన్నారు. త్రివిక్రమ్ చెప్పినట్టు నువ్వే నువ్వేను ఆయనకు అంకితం ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరో తరుణ్, ప్రకాష్‌రాజ్, శ్రియ, నృత్యదర్శకురాలు సుచిత్రా చంద్రబోస్, శంర్, హరి అనుమోలు, మధుమిత, అనితాచౌదరి, శిల్పా చక్రవర్తి,ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తికరమైన విజువల్స్.. రామ్‌సేతు

స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ప్రస్తుతం ఈ ఏడాదిలో పలు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. పాన్ ఇండియా మార్కెట్‌లో మరో సినిమా 'రామ్ సేతు'తో రాబోతున్నారు. ఈచిత్రానికి అభిషేక్ శర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం ప్రారంభం నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా ఫైనల్‌గా ఈచిత్రానికి సంబంధించి పాన్‌ఇండియా ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను పరిశీలిస్తూ.. చాలా ఆసక్తికంగా ఉంది.. సాలిడ్ విజువల్స్‌తో ఆకట్టుకుంటోంది..



రామాయణంకు ఆధారం అయిన రామ్ సేతును దాని చుట్టూ జరిగే అన్వేషణలో అక్షయ్‌కుమార్ , సత్యదేవ్ తదితరులు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? అనే విధంగా ట్రైలర్ కననఇపస్తోంది. సన్నివేశాలకు అనుగుణంగా భారీ విజువల్స్ చాలా బాగా ఉన్నాయి. ఈచిత్రానికి బిజార్జ్ స్కోర్‌ప్రత్యేకంగా నిలిచింది.. ఈచిత్రం పాన్‌ఇండియస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'నిన్నేచూస్తు'. గీతాలు విడుదల



శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్థమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిని, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

# 'అట్లతద్దోయ్.. ఆరట్లోయ్..'

**ఆశ్వయుజ బహుళ తదియ** నాడు వచ్చే పర్వదినం అట్లతదియ. దీనినే ఉయ్యాల పండుగ, గోరింటాకు పండుగ మరియు చంద్రోదయ ఉమావ్రతం అని కూడా అంటారు. స్త్రీలంతా ముందురోజే గోరింటాకు పెట్టుకుని, అట్లకోసం పిండి సిద్ధం చేసుకునే పనిలో హడావిడిగా వుంటారు. అట్లతదియ రోజు ఉదయాన్నే శుచిగా తయారై గౌరీపూజచేసి పది అట్లను నైవేద్యంగా సమర్పిస్తారు. తరువాత ముత్తయిదువులను పిలిచి అట్లను వాయనంగా సమర్పిస్తారు. ఆడవాళ్ళు



'అట్లతద్దోయ్.. ఆరట్లోయ్..' అంటూ సరదాగా పాటలు పాడుతూ ఊయలలూగుతారు. ఆ రోజంతా స్నేహితులు, తోటి ఆడవాళ్లతో ఆనందంగా తమ సంతోషాల్ని పంచుకుంటూ ఉత్సాహంగా గడుపుతారు. దీనివల్ల ఈ వర్షఋతువులో ఇంటిపనులు చేసే ఆడాళ్లకు కారికం వంటి జబ్బులు రాకుండా అంటే ఎక్కువగా నీటిలో ఉండటం వల్ల అరిచేతులు అరికాళ్ళలో వచ్చే మంటలు రాకుండా గోరింటాకు చేస్తుంది. మినుములు రాహువుకు, బియ్యం చంద్రునికి మరియు అట్లు కుజునికి ప్రితికరమైనవిగా ప్రతీతి. కావున రాహు, చంద్ర, కుజ గ్రహ దోషములన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు. మినుము తింటే ఇనుము తిన్నట్లు అంటారు. పెద్దలు ఎక్కువగా వంగటం, లేవటం వంటి పనులు దైనందిన పనుల్లో ఆడవాళ్లకు ఎదురవుతుంటాయి. కాబట్టి నడుమునకు బలాన్నిచ్చేందుకు ఈ అట్లను తినటంగా అనుకోవచ్చు.



ఈ వ్రతాన్ని స్వయంగా నారద మహాముని పార్వతీదేవికి చెప్పగా ఆమె శివునికోసం చేసినట్టు పురాణ గాథ. దీనికి సంబంధించిన కథగా ఒక రాజకుమార్తె తన సఖులైన మంత్రి, సైన్యాధికారుల కుమార్తెలతో కలిసి ఈ వ్రతం ఆచరిస్తుండగా, ఉపవాసదీక్ష పూర్తికాకమునుపే నీరసించి పడిపోవటంతో ఆమె అన్నగారు చెల్లెలమీద ప్రేమతో చంద్రుడు వచ్చేసాడనిచెప్పి ఆమెను ఆహారం స్వీకరించాచేసాడని, అందువల్ల ముసలి భర్త ఆమెకు లభించి దుఃఖిస్తుండగా పార్వతీదేవి అనుగ్రహంతో ఈ వ్రతమాచరించి అక్షింతలు అతనిపై చల్లగనే యువకుడైనట్టు చెప్పుకుంటారు. అయితే తార్కికంగా గమనిస్తే, ఆ రోజుల్లో ఆడవాళ్ళు అవిశ్రాంతంగా ఇంటిపనులతో తలమునకలై వుండే వాళ్ళు. నలుగురిలో కలవాలన్నా అత్తగారు, భర్తల అనుమతి కావలసివచ్చేది. అయితే ఇలాంటి వ్రతల పేరుతో అయితే కాదనలేకపోతారు కాబట్టి అనుకోవచ్చు. దాని వల్ల స్నేహితులను, బంధువులను కలుసుకుని మానసిక శారీరక ఆరోగ్యం పొందటానికి ఉద్దేశించినట్లు అర్థమౌతుంది.

- దేగల అనితాసూరి

# లక్ష్యం వైపు సాగడానికి ఎప్పుడూ భయపడొద్దు



**ఓ ఏడాది విరామం తీసుకుంటేనే రేసులో నిలబడటం కష్టమనే ఐటి రంగంలో 13 ఏళ్ల గ్యాప్ తర్వాత కూడా నిలదొక్కుకున్నారావిడ. ఏ స్థాయిలో అంటే.. ఇప్పుడావిడ ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలో 40 వేల మందికి బాస్.. అంతే కాదు.. ప్రతిష్ఠాత్మక 'హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్' (హైసియా) అధ్యక్షురాలిగానూ ఎన్నికయ్యారు. ఆవిడే మనీషా సాబూ. మూడు దశాబ్దాల వయస్సున్న ఈ సంస్థకు ఓ మహిళ సారథ్యం ఇదే మొదటిసారి. ఈ హైదరాబాదీ కోడలి ప్రస్థానాన్ని గూర్చి తెలుసుకుందాం..**

నా గురించి చెప్పమంటే.. డ్రీమర్‌ని అంటా. పెద్ద కలలు కనడం వాటిని సాధించేవరకూ ఎంత కష్టమైనా పడట నాకలవాటు. కొత్తగా ప్రయత్నించే వారు. వ్యాపార ఆలోచనలో ఉన్నవారు, విశాల దృక్పథంతో ఆలోచంచే వారు. పెద్దకలలు కని వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నించే వారి నుంచీ స్ఫూర్తి పొందుతూంటా. పుట్టింది మహారాష్ట్రలోని ఔరంగాబాద్. నాన్న ప్రభుత్వ ఉద్యోగి. ఆయన బదిలీల వల్ల దేశంలో దాదాపు అన్ని నగరాలూ తిరిగా. మా శ్రీవారు సంజయ్‌ది హైదరాబాదే.

ముగ్గురన్నయ్యలతో సమానంగా నన్ను పెంచారు అమ్మానాన్న. ఎన్ఐటి నాగ్‌పుర్ నుంచి ఇంజినీరంగ్, ముంబయిలో ఎంబిఎ చేశా. ముందు నుంచీ నా దృష్టి సాఫ్ట్‌వేర్ రంగంపైనే! కులం, ప్రాంతం, లింగంతో సంబంధం లేకుండా సమాన అవకాశాలు, ప్రపంచంలోని ప్రఖ్యాత నిపుణులతో పని చేయొచ్చున్న ఉద్దేశంతోనే దీన్ని ఎంచుకొన్నా. కానీ చదువయ్యాక సొంత ఊరు వెళ్లిపోయాం. కెరియర్ కంటే పెళ్లి ముఖ్యమని నాన్న ఉద్దేశం. అయినా నేను కెరియర్‌కి ఫుల్‌స్టాప్ పెట్టలేదు. చిన్న చిన్న వ్యాపారాలు చేశా. స్కూళ్లలో కంప్యూటర్ పాఠాలూ బోధించా. ఇలా 13 ఏళ్లు గడిచాక 2001లో కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టా. రోజురోజుకీ మారిపోయే రంగం ఇది. ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత ప్రయత్నిస్తుంటే తరస్కరణలు సాధారణమే. వాటికి ముందునుంచీ సిద్ధంగానే ఉన్నా. పరిశ్రమ పోకడలను బట్టి తగిన కోర్సులు నేర్చుకుంటూ వచ్చా. అయినా ఆర్థిక రంగంలో అటుపోట్ల కారణంగా సంస్థల మూసివేత, విలీనాలు జరిగేవి. కెరియర్‌లో నిలదొక్కుకోవడానికి కసితో పనిచేసేదాన్ని. బాధ్యతలు తీసుకోవడంలో ముందుండేదాన్ని. ఈ తీరే హైసియాకు సారథిని చేసింది. ఎంఐటి, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల నుంచి మేనేజ్‌మెంట్ కోర్సు చేశా. ఇన్ఫోసిస్ హైదరాబాద్, ఇండోర్‌లకు హెడ్‌ని కూడా 2010లో హైదరాబాద్ విభాగంలో 23 మంది ఉద్యోగులం ఉండే వాళ్లం ఇప్పుడా సంఖ్య 40వేలకు పైనే ఉద్యోగ ప్రస్థానంలో పదిసార్లు ఎక్స్‌లెన్స్ అవార్డుని అందుకున్నా. ఐఎస్‌బి, ఐఐఐటి, ఇక్ఫాయ్ విద్యార్థులకు ప్రసంగాలనీ ఇస్తుంటాను. తెలంగాణ ప్రభుత్వం నుంచి 'విమెన్ అచీవర్ పురస్కారాన్నీ అందుకొన్నా.

**ఏమిటీ.. హైసియా?** 30 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ సంస్థ ఐటి పరిశ్రమ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి, ఐటి లీడర్‌షిప్, సంబంధిత పాలసీలు మొదలైన అంశాలపై పనిచేస్తుంది. తెలంగాణలో దాదాపు 90 శాతం ఐటి ఉద్యోగులకు ప్రతినిధి.

కొవిడ్.. పెళ్లి, మెటర్నిటీ తర్వాతా ఉద్యోగాన్ని కొనసాగించే వీలును మహిళలకు కల్పించింది. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం వారికి కెరియర్ బ్రేక్ లేదా ఉద్యోగాన్నే వదిలే పరిస్థితి రాకుండా అడ్డుకుంది. అయితే కొంత ఒత్తిడికి కారణమైందన్నదీ వాస్తవమే. నెట్‌వర్కింగ్, తోటివారి నుంచి నేర్చుకోవడం, ప్రొఫెషనల్‌గా ఎదిగే వీలు లేకుండా పోయింది. అందుకే సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని ప్రవేశపెట్టాయి. హైసియా నుంచి మేమూ వివిధ స్థాయిల్లోని కనీసం వెయ్యి మంది మహిళల్లో స్ఫూర్తిని నింపే ప్రోగ్రామ్‌లు, ప్రణాళికల్ని రూపొందిస్తున్నాం.

**స్ఫూర్తిగా నిలవాలని...** హైసియా అధ్యక్షురాలిగా రెండేళ్ల వ్యవధిలో తెలంగాణలో ఐటి పరిశ్రమ వృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నది నా ధ్యేయం. ఇందుకోసం హైసియా సభ్యులు, ప్రభుత్వం, ఇతరులతో కలిసి పనిచేస్తున్నా. ఐటిలో అమ్మాయిల ప్రాధాన్యం పెరగడానికీ కృషి చేస్తున్నా. కాలేజ్ పిల్లలతో మాట్లాడి ఈ రంగంపై అవగాహననూ కల్పిస్తున్నా. ఇప్పటివరకూ ఈ పదవిలో అమ్మాయిలెవరూ లేరు. నాదైన ముద్ర వేయడం ద్వారా మరింత మంది అమ్మాయిలు నాయకత్వహోదాను అందుకునేలా స్ఫూర్తినివ్వాలన్నది లక్ష్యం.

**చుట్టూ చూడండి.. అవకాశాలు బోలెడు..** ఆడవాళ్లకి నేనె చెప్పేదొకటే. కలల్ని కడనానికి, లక్ష్యం వైపు సాగడానికి ఎప్పుడూ భయపడొద్దు. కానీ మనకు కెరియర్‌ను పక్కన పెట్టాల్సొచ్చే పరిస్థితులెన్నో! అలాంటప్పుడు చుట్టూ చూడండి. ఎన్నో ప్రత్యామ్నాయాలు కనిపిస్తాయి. వాటిని అందుకొంటే పరిస్థితుల్లో మార్పు వచ్చినప్పుడు తిరిగి కెరియర్‌ను చక్కగా కొనసాగించొచ్చు. కుటుంబం, బాధ్యతలున్నా మీకంటూ కొన్ని ప్రాధామ్యాలను ఏర్పరచుకోండి. ఏ పని చేసినా మన ముద్ర వేసినప్పుడే విజయం సాధించినట్టు. ❑

# ఇంట్లోనే సహజ క్లీనర్లు !

క్రిములన్నీ పోవాలి.. ఇల్లు తళతళా మెరవాలని క్లీనర్లకు తెగ ఖర్చు పెడతాం కదా! కానీ వాటిల్లో రసాయనాలు మరింత ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి పరిష్కారం? సొంతంగా తయారు చేసుకోవడమే!



- ఒక చిన్న నిమ్మకాయను తురిమి ఆ పొట్టు, రెండు బిర్యానీ ఆకులు కప్పు నీటిలో వేసి మరిగించండి. ఆరాక రెండు టేబుల్ స్పూన్ల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోసి ఉంచకోండి. దీంతో కప్‌బోర్డులు వగైరా తుడవండి. మెరవడమే కాదు.. సహజ సువాసన కూడా స్ప్రే చేసే ప్రతి సారీ బాటిల్‌ను షేక్ చేయడం మాత్రం తప్పనిసరి.
- కప్పు నీటికి పావుకప్పు వెనిగర్ రెండు టేబుల్ స్పూన్ల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. అద్దాలు, కిటికీలను ఈ మిశ్రమంతో తుడిచి చూడండి. తెలిగ్గా శుభ్రపడతాయి.
- అరకప్పు వెనిగర్‌కి 3 టేబుల్ స్పూన్ల చొప్పున ఆలివ్ నూనె, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కలిపి ఓ గాజు బాటిల్‌లో పోసి ఉంచండి. ఏదైనా వస్త్రం లేదా దూది మీద దాన్ని చల్లుకొని చెక్క ఫర్నిచర్‌ని శుభ్రం చేయండి. క్రిములు దూరమవ్వడమే కాదు.. చెక్క, మెరుస్తుంది.
- బాత్‌రూమ్‌లో పసుపు వచ్చని మరకలా? కప్పు వెనిగర్‌కి నిమ్మకాయ రసం, రెండు స్పూన్ల బేకింగ్ సోడా, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ రెండు టేబుల్ స్పూన్ల చొప్పున కలిపి గోడలపై పిచికారీ చేయండి. అరగంట అయ్యాక బ్రష్‌తో రుద్దుతూ కడిగితే సరి!
- కప్పు మరిగించిన నీటికి అరకప్పు వెనిగర్, కొన్ని చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి, ఇల్లు తుడిచే నీటిలోకల పండి. దీంతో తుడిస్తే ఫ్లోర్ తెలిగ్గా శుభ్రమవుతుంది. ❑

# తీపి ఎక్కువ తింటే..

బరువు పెరగడం ఒక్కటే కాదు.. తీపితో మరికొన్ని సమస్యలూ ఉన్నాయి..



- మొటిమలు, యాక్నె పెరగడానికి కారణం తీపి ఎక్కువగా తినడమే అంటున్నాయి అధ్యయనాలు. ఇందుకోసం సంప్రదాయ వంటకాలు ఎక్కువగా తినే గ్రామీణులపైనా శుద్ధి చేసిన తీపి పదార్థాలు ఎక్కువగా తినే పట్టణ యువతపైనా అధ్యయనం చేసినప్పుడు..యాక్నె సమస్య పట్టణ ప్రాంతపు టీనేజర్లలోనే ఎక్కువగా కనిపించింది.
- మనసు బాగోలేప్పుడు తీయగా ఉండే కేకులు, పేస్ట్రీలు, చాక్లెట్లు తింటాం కదా! కానీ అవి దీర్ఘకాలంలో డిప్రెషన్‌లోకి నెట్టేస్తాయట.
- ముఖంలో వయసు ఛాయలు కనిపిస్తున్నా, చర్మం సాగిపోయి ముడతలు పడుతున్నా ప్రధాన కారణం చక్కెరలే. ఇవి చర్మం సాగే గుణాన్ని కోల్పయేలా చేస్తాయి.
- వాపులు తలెత్తడానికీ, దంతాల ఆరోగ్యం పాడవడానికీ, అజీర్తి సమస్యలకి కూడా ఎక్కువగా తీపి తినడమే కారణం. అందుకే శుద్ధి చేసిన చక్కెర్లు అంటే పంచదార ఉండే స్వీట్లకి దూరంగా ఉండాలి. ❑

# బుగ్గలకు గులాబీ అందం !

మెరిసే ముఖానికి కెంపు రంగు అద్దుకున్న బుగ్గలు మరింత అందాన్ని స్తాయి కదూ! అందుకే మేకప్‌లో బ్లష్‌కీ ప్రాధాన్యమెక్కువ. అయితే అది సరిగా నప్పినప్పుడే అందం !



- మీది లేత రంగు చర్మమనుకోండి.. పిచ్, రోజీ పింక్ మ్యాటే లేదా పౌడర్ బ్లష్‌లను ఎంచుకోండి. సహజ గులాబీ రంగు వచ్చేస్తుంది. పసుపు, బంగారు మేనిఛాయా? ముదురు గులాబీ, లేత నారింజ, కాపర్ రంగులను ఎంచుకుంటేసరి.
- చామన ఛాయ వారికి లేత రంగులు నప్పినా.. సహజంగా కనిపించాలంటే నారింజ, టెర్రాకోట, ఇటుకపొడి రంగులు ఎంచుకోవడం మంచిదట. షిమ్మర్‌వి ఎంచుకుంటే మరింత మెరిసిపోవచ్చు. బాగా నలుపు చర్మమైతే ప్లమ్, బర్గండీ, మెరూన్, ఎరుపు రంగులు నప్పుతాయి. పౌడర్ వాటికంటే క్రీమీ బ్లష్‌లను ఎంచుకుంటే మేలు. ❑

## చెలి చిట్కా

బియ్యాన్ని మిక్సీ పట్టేటప్పుడు అందులో చెంచా పంచదార కలిపితే బియ్యపిండి తెల్లగా వస్తుంది.



# సగ్గుబియ్యం - పెరుగు వడలు



**కావలసిన పదార్థాలు :** పెరుగు రెండు కప్పులు, సగ్గుబియ్యం కప్పు, బియ్యం పిండి కప్పు, పసుపు చెంచా, ఉల్లిపాయలు రెండు, కొత్తిమీర కట్ట, కరివేపాకు రెండు రెమ్మలు, పచ్చిమిర్చి నాలుగు, ఉప్పు తగినంత, జీలకర్ర చిటికెడు నూనె పావుకేజీ.

**తయారుచేయు విధానం :** సగ్గుబియ్యాన్ని పెరుగులో రెండు గంటల పాటు నానబెట్టాలి. తరువాత బియ్యం పిండి తీసుకుని నానిన సగ్గు బియ్యాన్ని పిండిలో కలిపి దానిని వడల పిండిలా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో పైన పేర్కొన పదార్థాలన్నింటినీ వేసి బాగా కలపాలి. అనంతరం ఓ బాణలిలో నూనె వేసి కాగిన తరువాత ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసేయాలి. అంతే సగ్గుబియ్యం పెరగు వడలు నోరూరిస్తూ సిద్ధం అవుతాయి. ❑

# పిల్లలు మేకప్ నుంచి దూరంగా..

**కొంతమంది పిల్లలు మేకప్ ఎక్కువగా వేసుకోవడానికి సిద్ధమవుతారు. తల్లి మేకప్ కిట్‌ను తీసుకొని సొంతంగా క్రీంలు సహా లిప్‌స్టిక్ ఏసుకోవడం మొదలు పెడతారు. ఇది చిన్నారులకు పలురకాలు అనారోగ్యాలను తెచ్చిపెట్టే ప్రమాదం ఉందంటున్నారు వైద్య నిపుణులు. మేకప్ నుంచి పిల్లలను దూరంగా ఉంచడం మంచిదని సూచిస్తున్నారు.**

పెద్దవాళ్ల చర్మంతో పోలిస్తే, చిన్నారులది చాలా సున్నితమైంది. మేకప్ ఉత్పత్తుల్లో వినియోగించే రసాయనాల వల్ల పెద్దవాళ్లకన్నా, పిల్లలపై చెడు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మేకప్ ఉత్పత్తుల్లోని ట్యాక్సిన్స్ చిన్నారుల శరీరంలోకి త్వరగా ప్రవేశిస్తాయి. పిల్లల్లో జీవక్రియరేటు శాతం పెద్దల్లో కన్నా అధికంగా ఉంటుందని పలు అధ్యయనాలు కూడా తేల్చి చెప్పాయి. ఇటువంటప్పుడు చిన్నారులు లిప్‌స్టిక్ వంటివి వినియోగిస్తే వారి చర్మం పెద్దల్లోకన్నా 10 శాతం ఎక్కువగా పీల్చుకోవడానికి అవకాశం ఉంది. లిప్‌స్టిక్ తయారీలో వినియోగించే పలు రకాల రసాయనాలను పిల్లల చర్మం పీల్చుకుంటుంది. ఇవి శరీరంలోకి తేలికగా ప్రవేశించి, వారి ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఎక్కువగా ఉంది. అంతేకాదు, మేకప్ ఉత్పత్తులు పిల్లల సున్నితమైన చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. వీరి చర్మానికి బయటి ప్రభావాలను ఎదుర్కొనే శక్తి తక్కువగా ఉండటంతో దురద, దద్దుర్లు, మంట, ఎర్రగా కందిపోవడం, అలర్జీలు త్వరగా సోకుతాయి. ఇవి క్రమేపీ వారిని పలు అనారోగ్యాలకు గురిచేసేప్రమాదమూ లేకపోలేదు.



**ముందు జాగ్రత్త...** ఐలైనర్, ఐషాడో వంటివి చిన్నారులకు నేత్రసంబంధిత సమస్యలను తెచ్చిపెడతాయి. తరచూ మేకప్ వినియోగించే చిన్నారుల ముఖచర్మం పొడిబారి, శాశ్వతంగా నిలిచిపోయే మచ్చలు రావొచ్చు. ప్రత్యేక సందర్భాలు, స్కూల్‌లో కార్యక్రమాలకు మేకప్ వేయాల్సి వస్తే, లైట్ మేకప్ వేయడం మంచిది. పిల్లల కోసం ప్రత్యేకంగా రసాయనాల్లేని వాటిని ఎంచుకోవాలి. ఫౌండేషన్ స్థానంలో పౌడర్, ఐలైనర్ కాకుండా కాటుక, లిప్‌స్టిక్ బదులుగా లిప్‌గ్లాస్ వంటి అలవాటు చేస్తే వారి చర్మానికి హాని ప్రభావం తగ్గుతుంది. లైట్‌గా మేకప్ వేసిన రోజు ముందుగా కొబ్బరినూనెతో తుడిచి, ఆ తర్వాత మైల్డ్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచడం మరవకూడదు. చిన్నవయసులో మేకప్ అవసరం ఉండదని, సహజ సిద్ధంగానే ముఖచర్మం మెరుపులీనుతుందనే అవగాహన వారిలో కలిగించడానికి ప్రయత్నించాలి. మేకప్‌కు వీలైనంత దూరంగా ఉంచితే మంచిది. ❑


# సమయానికి తగినట్లు ..

**నిత్య చదువులో ముందజలో ఉండేది. మంచి ర్యాంకు, అయిదంకెల జీతంతో ఉద్యోగాన్ని సంపాదించింది. తీరా అక్కడ ఇమడలేక ఆఫీస్‌కి వెళ్లాలంటేనే ఆసక్తి లేనట్లు మారింది. పరిస్థితులను అర్థం చేసుకొని సందర్భానికి, సమయానికి తగినట్లుగా అడుగులేసే మానసిక పరిణతి (ఎమోషనల్ ఇంటలిజెన్స్) కొరవడటమే దీనికి కారణమంటున్నారు నిపుణులు.**

చదువుద్వారా మంచి కెరియర్‌లో స్థిర పడొచ్చు. పరిణితి ఉంటే ఎక్కడైనా ఎవరి మధ్యనైనా జీవించగలిగే సామర్థ్యాన్ని పొందొచ్చు. పరిణతి పలు అంశాలతో ముడిపడి ఉంటుంది. మొదటగా స్వీయ అవగాహన అంటే మన లక్ష్యాలు, భావోద్వేగాలు, బలాలు, బలహీనతలపై పూర్తి అవగాహన ఉండాలి. ఆ తర్వాత స్వీయ నిర్వహణ అంటే.. సందర్భాన్ని బట్టి స్పందించడం, మన సామర్థ్యాలను బయట పెట్టడం, సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవడం అలవడతాయి.

**అవగాహన...** మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని గుర్తించగలగాలి. ఈ సామాజికపరమైన అవగాహనతో ఇతరుల భావోద్వేగాలు అర్థమవుతాయి. వాటికి తగినట్లుగా అడుగు వేయాలి. అలాగే ఇతరులతో బంధాలను కాపాడుకొనే నైపుణ్యం తెచ్చుకోవాలి. సానుకూల ఆలోచనావిధానాన్ని అలవరుచుకోవాలి. ఇతరుల సామర్థ్యాలనూ గుర్తించగలగాలి. సమస్య వచ్చినప్పుడు మనవైపు నుంచే కాక అవతలి వారి కోణం నుంచి కూడా ఆలోచించగలగాలి. ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం తెలిసినప్పుడే టీం లీడర్‌గా స్థానాన్ని సంపాదించడమే కాదు, ప్రతి ఒక్కరికీ బాధ్యత తెలుపుతూ.. స్ఫూర్తిధాయకంగా ఎదుగుతాం.

**నేర్చుకోవాలి. ...** సహోద్యోగుల ప్రత్యేకతలను గుర్తించాలి. వారి నుంచి కొత్త విషయాల్నీ నేర్చుకునే ప్రయత్నం చేయాలి. అన్నీ నాకు తెలుసనే ఆలోచన మంచిది కాదు. ఎప్పటిప్పుడు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారే మానసిక పరిణతి సాధించగలరు. ఎదుటివారు తమ అభిప్రాయాలను చెబుతున్నప్పుడు వాటికి మర్యాదనివ్వాలి. వాటి వల్ల సరైన ఫలితాలు లేకపోతే మన అభిప్రాయాన్ని కూడా సున్నితంగా చెప్పగలిగే స్వీయ నియంత్రణ ఉండాలి. మన బలహీనతలను బలాలుగా మార్చుకోవడానికి కృషి చేయకపోతే అపజయమే ఎదురవుతుంది. ఉద్యోగ బాధ్యతలను స్వీకరించి పూర్తిచేయడానికి సామర్థ్యాలను పెంచుకుంటూ ఉంటే, మరెన్నో కొత్తపాఠాలను నేర్చుకోవచ్చు. కెరియర్‌లో విజయాలు సాధించొచ్చు. ❑



# ఐపిఎల్‌చైర్మన్‌గిరీకి దాదా నో!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అధ్యక్షుడు సౌరవ్‌గంగూలీ ఐపిఎల్ చైర్మన్‌పదవిని తిరస్కరించాడు. న్యూఢిల్లీలో బిసిసిఐ బోర్డు పాలకవర్గంతో జరిగినసమావేశంలో దాదాకి ఐపిఎల్‌చైర్మన్‌పదవి ఆఫర్ వస్తే గంగూలీ మాత్రం ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు బిసిసిఐ వర్గాలు తెలిపాయి. భారత జట్టుకు దూకుడు నేర్పిన కెప్టెన్‌గా కితాబు అందుకున్న సౌరవ్‌గంగూలీ బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలుచేపట్టకముందు బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడుగా రెండుసార్లుపనిచేసారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్నారు. మరికొంతకాలం ఆపదవిలో గంగూలీ కొనసాగే వెసులుబాటు ఉంది. కానీ బిసిసిఐ తరపున ఆతడిని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కు పంపించాలని బిసిసిఐ పెద్దలూశించారు. గంగూలీ స్థానంలో బిసిసిఐ అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీని నియమించాలనికూడా ఖరారుచేసారు. ఈక్రమంలోనే దాదాకి ఐపిఎల్‌చైర్మన్‌పదవిని ఆఫర్‌చేసారు. బిసిసిఐ అధ్యక్షుడుగాపనిచేసిన తాను బిసిసిఐలోని ఒక సబ్‌కమిటీకి అధ్యక్షుడిగా ఉండేందుకు దాదా ఇష్టపడలేదు. దాంతో రోజర్‌బిన్నీ మరికొంతకాలం వేచి ఉండక తప్పదన్న వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం బిసిసిఐ కోశాధికారి అరుణ్‌సింగ్‌ధుమాల్ త్వరలోనే ఐపిఎల్‌చైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెపుతున్నారు.





## బిసిసిఐ చైర్మన్‌గా రోజర్‌బిన్నీ ఖరారు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణమండలి ప్రస్తుత చైర్మన్ సౌరభ్ గంగూలీ అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కువెళతారన్న అంచనాలమధ్య గంగూలీ తర్వాత బిసిసిఐ 36వ అధ్యక్షుడుగా మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బాధ్యతలుచేపట్టనున్నారు. 1983లో ప్రపంచకప్ గెలిచినజట్టులో రోజర్‌బిన్నీ కూడా సభ్యుడు. ఆయన ప్రస్తుతంకర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో ఆఫీస్‌బేరర్‌గా ఉన్నాడు. గతంలో సెలక్షన్‌కమిటీ సభ్యుడిగా కూడా పనిచేసాడు. 18వ తేదీజరిగే ఎన్నికలు వార్షిక సమావేశానికి సంబంధించి బిసిసిఐ ముసాయిదా ఎన్నికల జాబితాలో కెస్‌సిఎ కార్యదర్శి సంతోష్‌మోహన్ పేరుకుఉ బదులు ప్రతినిధి బిన్నీ పేరు బయటకు రావడంతో ఊహాగానాలుజోరందుకున్నాయి. అక్టోబరు 18వ తేదీ ముంబయిలో బిసిసిఐకి ఎన్నికలు జరుగుతాయి. వీటికి సంబంధించిననామినేషన్ల స్వీకరణ 11,12 తేదీల్లో ఉంటుంది. 13వ తేదీ నామినేషన్లుపరిశీలించిన తర్వాత ఉపసంహారణకు 14వ తేదీవరకూ తుదిగడువు ఇచ్చారు. ప్రస్తుత బిసిసిఐ కార్యదర్శి జైషా స్థానం మారకపోవచ్చు. బిసిసిఐ ఉపాధ్యక్షబరిలో రాజీవ్‌శుక్లాముందుంగా జాయింట్‌సెక్రటరీ పోస్టుకు దేబోజిత్ సైకియా, రోహన్‌జైట్లీలు పోటీపడుతున్నారు. లీగ్‌క్రికెట్‌చైర్మన్‌గా అంటే ఐపిఎల్ చైర్మన్‌గా అరుణ్‌ధుమాల్ ఎంపిక కావచ్చన్న ప్రచారం ఉంది. కేంద్ర మంత్రివర్గంలోని ప్రభావవంతమైన వ్యక్తి బోర్డు పదవుల ఎంపిక విషయంలోకీలకంగా ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. ముంబయికి ముందురోజే చేరుకున్న బిసిసిఐ చైర్మన్ గంగూలీ డిల్లీలోని పెద్దలతోమంతనాలుసాగించినట్లు సమాచారం. అయితే రెండోసారి దాదాపదవీకాలం పొడిగించేందుకు వారంతా ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది.

# టీమిండియాదే సిరీస్



## 99 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ కుల్దీప్‌యాదవ్

## ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ మహ్మద్‌సిరాజ్

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల సిరీస్ డిసైడర్‌మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై టీమిండియా చెలరేగిపోయింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టును ఏడు వికెట్ల తేడాతో చిత్తుచేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 100 పరుగుల టార్గెట్‌ను మూడు వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలోనే ఛేదించింది. మరో 185 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యం సాధించింది. గబ్బర్‌సేన సిరీస్ కైవసానికి అహరహం శ్రమించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా మహ్మద్‌సిరాజ్‌లు ఎంపికయ్యారు. 19.1 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింది. శుభ్‌మన్ గిల్ 57 బంతుల్లో 49 పరుగులు, శ్రేయస్ అయ్యర్ 23 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ధావన్ ఎనిమిది, ఇషాన్‌కిషన్ పదిపరుగులతో నిరాశపరిచారు. దక్షిణాఫ్రికాలో బౌలర్ ఫార్చ్యూన్ ఒక వికెట్‌సాధించాడు. 100 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన టీమిండియాకు గిల్ అదిరిపోయే బోణీ ఇచ్చాడు. శిఖర్‌తోకలిసి స్కోరుబోర్డు పరుగులు తీయించాడు. అనవసరపు రన్‌కు ప్రయత్నించిన కెప్టెన్ శిఖర్‌ఎనిమిదిపరుగులకే రనౌట్ అయ్యాడు. దీనితో 42 పరుగులకే తొలి వికెట్ నష్టపోయింది. తర్వాత వచ్చిన ఇషాన్ రెండు బౌండరీలు కొట్టి మంచి టచ్‌లోకి వచ్చాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ ఫార్చ్యూన్ బౌలింగ్‌లో డీకాక్‌కు క్యాచౌట్ అయ్యాడు. దీనితో 58పరుగులకు రెండో వికెట్ నష్టపోయింది. ఇక తర్వాత గిల్, శ్రేయస్ అయ్యర్ మరో వికెట్ పడకుండా టార్గెట్ దగ్గరకు తీసుకువెళ్లారు. అయితే అర్థసెంచరీ దిశగా వెళుతున్న గిల్‌ను ఎంగిడి పెవిలియన్ బాటపట్టించాడు. దీనితోమూడు మ్యాచ్‌ల ఇరీస్‌ను టీమిండియా 2:1 తేడాతో కైవసంచేసుకుంది. ఇక ఛేజింగ్‌లో టీమిండియాకు ఇది 301వ విజయం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 17.1 ఓవర్లలో 99 పరుగులకే ఔట్ అయింది. కుల్దీప్‌యాదవ్ 18 పరుగులకు 4 వికెట్లుతీసాడు. వమ్మద్‌సిరాజ్ 17 పరుగులిచ్చి రెండు, వాషింగ్టన్‌సుందర్ 15పరుగులిచ్చి రెండు, షెహ్‌బాజ్‌అహ్మద్ ఏడుపరుగులిచ్చి రెండు వికెట్లు దక్షిణాఫ్రికా పతనం శాసించారు. 4.1 ఓవర్లుమాత్రమే వేసిన కుల్దీప్ యాదవ్ ఓ ఓవర్ మెయిడిన్‌చేసి నాలుగు వికెట్లు తీసాడు. తన ఆటతీరుతో పాత కుల్దీప్‌ను తలపించాడు. వికెట్లకోసం భారత బౌలర్లు పోటీపడటంతో దక్షిణాఫ్రికా 99 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా అంతర్జాతీయ వన్డేల్లో అతితక్కువ స్కోరునమోదుచేసిన చెత్తరికార్డును సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఆ జట్టుకు ఇది నాలుగో అత్యల్ప స్కోరు. ఇక టీమిండియాపై దక్షిణాఫ్రికాకు అదే అతితక్కువ స్కోరు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాజట్టుకు ఆదినుంచే టీమిండియా బౌలర్లు చుక్కలుచూపించారు.వరుస విరామాల్లో సఫారీ బ్యాటర్లు వికెట్లు నష్టపోయారు. మధ్యలో క్లాసెన్‌ప్రతిఘటించినా కుల్దీప్ దెబ్బకి మిగతా బ్యాటర్లు కుదేలయ్యారు. ఫామ్‌లో ఉన్నా తాత్కాలిక కెప్టెన్ డేవిడ్‌మిల్లర్‌కూడా నిరాశపరిచాడు.



## ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇంగ్లండ్‌పై వన్డే సిరీస్‌ను గెలుచుకోవడంలోకీలకపాత్రపోసించిన భారత మహిళలజట్టు కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌సింగ్‌కౌర్‌కు అరుదైన ఘనత దక్కింది. ఐసిసి ప్రకటించిన 2022 సెప్టెంబరు ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. పురుషులవిభాగంలో పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్‌ను ఎంపికచేసింది. వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, బంగ్లాదేశ్‌కెప్టెన్ నిగర్‌సుల్తానాను పక్కకునెట్టి ఈ అవార్డును అందుకున్న మొదటి భారత మహిళాప్లేయర్‌గా హార్మన్‌ప్రీత్‌చరిత్ర సృష్టించింది. స్మృతినగర్‌లతో పాటు నామినేట్‌కావడమే కాకుండా ఈ అవార్డు గెలుచుకోవడం గర్వంగా ఉంది.

నాదేశానికి ప్రాతినిధ్యం వహిం చడం, ఇంగ్లండ్‌పై చరిత్రాత్మక వన్డేలో విజయంసాధించడం నాకెరీర్ లో ఒక మైలురాయి అని పేర్కొంది. 23 ఏళ్ల తర్వాత లండన్‌గడ్డపై టీమిండియా గెలుపు నమోదు చేసింది. అప్పటికే 2:1 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ చివరి వన్డేలో క్లీన్‌స్వీప్‌చేసింది. 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌తో తన కెరీర్‌లో చివరిమ్యాచ్ ఆడిన సీనియర్‌పేసర్ ఝులన్‌గోస్వామికి వీడ్కోలుపలికిన సంగతి తెలిసిందే.

# థాయిలాండ్‌తోనే భారత్ సెమీస్‌పోరు




## బంగ్లా, యుఎఇ జట్లకు వర్షం గండం

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ టి20 టోర్నీలో సెమీస్ మ్యాచ్‌లో తలపడేది ఎరో తేలింది. లీగ్‌స్టేజ్‌లో టాప్‌లో నిలిచిన భారత మహిళాజట్టు నాలుగోస్థానంలో నిలిచిన థాయిలాండ్‌తో తలపడనుంది. లీగ్‌స్టేజ్‌లో థాయిలాండ్‌ని టీమిండియా చిత్తుగా ఓడించింది. మరో సెమీస్ మ్యాచ్‌లో పాకిస్థాన్ శ్రీలంక జట్లు తలపడనున్నాయి. మంగళవారం జరిగిన లీగ్‌స్టేజ్‌మ్యాచ్‌లో శ్రీలంకపై పాక్‌ఐదు వికెట్లతేడాతో గెలిచింది.

దీనితో పాక్ మహిళలు పదిపాయింట్లతోరెండోస్థానంలో నిలిచారు. శ్రీలంక ఎనిమిది పాయింట్లతో వ ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్‌కు చేదుఅనుభవం ఎదురైంది. వరుణుడు ఆటంకం కలిగించడంతో జట్టు సెమీస్ అవకాశాలు గల్లంతయ్యాయి. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఆతిథ్యజట్టు బంగ్లాదేశ్ ఈ టోర్నీనుంచి నిష్క్రమించింది.

బంగ్లా నిష్క్రమించడంతో థాయిలాండ్‌నేరుగా సెమీపైనల్‌కు చేరింది. బంగ్ల, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లమధ్య మ్యాచ్‌జరగాల్సి ఉండగా వర్షం ఆటంకం కలిగించింది. ఎడతెరిపిలేకుండా కురుస్తుండటంతో మ్యాచ్‌ను రద్దుచేసారు.

దీనితో బంగ్లా యుఎఇ జట్లకు భంగపాటు ఎదురైంది. మొత్తం ఐదుపాయింట్లేసాధించినబంగ్లాదేశ్‌గ్రూప్‌స్థాలో ఐదోస్థానంలో నిలిచింది. థాయిలాండ్ ఆరుపాయింట్లతో సెమీస్‌కు అర్హత సాధించింది. భారత్, పాకిస్థాన్ శ్రీలంకతోపాటు టాప్‌ఫోర్‌లో స్థానం దక్కించుకుంది. ఈనెల 13న సెమీఫైనల్స్ జరగనుండగా 15న మహిళల సాయికప్ 2022 ఫైనల్‌జరుగుతుంది. ఉదయం థాయిలాండ్‌జట్టుతో టీమిండియా పోటీపడుతుంది. సిల్హెట్‌లోని ఇంటర్నేషనల్‌క్రికెట్‌స్టేడియంలోనే జరుగుతాయి.

# కేంద్రానికి స్విస్ ఖాతాల జాబితా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** స్విస్ బ్యాంకుల్లో భారతీయులు కోట్లాది రూపాయలను దాచినట్లు వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. అయితే ఈ నల్ల డబ్బును మన దేశానికి తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. అక్రమంగా స్విస్ బ్యాంకుల్లో భారతీయ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు భారీగా డిపాజిట్లు చేశారని చెబుతున్నారు. వీటి వివరాలను అందించేందుకు గతంలో స్విట్జర్లాండ్‌కు చెందిన ఫెడరల్ టాక్స్ అడ్మినిస్ట్రేషన్‌తో భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో నల్లధనాన్ని దాచుకున్న ధనికులపై ప్రభుత్వం మళ్లీ గొప్ప విజయం సాధించింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్విస్ బ్యాంకులు భారతీయ ఖాతాదారుల జాబితాను మరోసారి విడుదల చేశాయి. భారత్‌కు లభించిన నాల్గవ జాబితా ఇది. ఇందులో అనేక ట్రస్ట్‌లు, కంపెనీల ఖాతాలు కూడా ఉన్నాయి. దర్యాప్తు ప్రభావితం కాకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వీటి వివరాలను బహిర్గతం చేయలేదని తెలుస్తోంది. స్విట్జర్లాండ్ భారతదేశంతో పాటు 101 దేశాలకు, 34 లక్షల ఖాతాదారులకు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇందులో భారత్‌కు చెందిన వందల మంది ఖాతాదారుల వివరాలు ఉండడం విశేషం. వరుసగా నాలుగో సారి వివరాలు పంచుకున్న దేశాల్లో భారత్ కూడా ఉంది. ఈ సమాచారాన్ని గత నెలలో అన్ని దేశాలకు పంపినట్లు తెలిసింది. దీని తర్వాత జాబితాను సెప్టెంబరు 2023 స్విట్జర్లాండ్ అందించనున్నట్లు తెలుస్తోంది. స్విస్ బ్యాంకుల్లో ఉన్న ఖాతాల వివరాలను ఆ దేశం కొన్ని దేశాలతో మాత్రం ఇప్పటి వరకు పంచుకోలేదు. రష్యాతో సహా 27 దేశాలకు ఈ వివరాలను పంచుకోలేదని తెలుస్తోంది. భారత్ కూడా ఈ వివరాలను మోడీ ప్రభుత్వ హయాంలోనే తెలుసుకోగలిగింది. నాలుగో జాబితాలో ఆగ్నేయాసియా దేశాలు, అమెరికా, ఇంగ్లండ్, కొన్ని యూరప్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. నరేంద్రమోడీ ప్రధాని కావడానికి ముందు బ్లాక్ మనీని మన దేశానికి తెచ్చి అందరి బ్యాంకు ఖాతాల్లో వాటిని వేస్తానంటూ ఎన్నికల వాగ్దానం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అలా సెప్టెంబరు 2019లో స్విస్ బ్యాంకుల నుంచి ప్రభుత్వం తొలి జాబితాను అందుకుంది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ఈ వివరాలు పంచుకుంటామని అనేక దేశాలతో ఒప్పందాలపై స్విస్ ప్రభుత్వం సంతకం చేసింది.




# ఇ-కామర్స్ సంస్థల్లో పెరిగిన కొనుగోళ్లు



**ముంబై, అక్టోబరు 11:** దసరా, దీపావళి ఇలారెండు పెద్ద పండుగలు ఒకే నెలలో రావడంతో పెద్ద ఎత్తున వస్తువులను కొనుగోలు చేశారు. అంతే ఏడాదంతా ఎదురుచూస్తున్న వాళ్లు ఈ సీజన్‌లోనే వస్తువులు కొనుగోలు చేశారు. అయితే సహజంగా షాపింగ్ చేసిన వారిలో ఎక్కువగా పెద్ద పెద్ద పట్టణాలకు చెందిన వారుంటారని అనుకుంటాం. కానీ దీనికి భిన్నంగా చిన్న నగరాల్లోనే ఎక్కువ షాపింగ్ జరిగిందని ప్రముఖ కన్సల్టెంట్ సంస్థ రెడ్‌సీర్ తెలిపింది. ఈ యేడాది పండుగ సీజన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌పై జరిగిన అమ్మకాల్లో దాదాపు 60 శాతం వాటాను చిన్న నగరాలే దక్కించుకున్నాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దీని విలువ రూ.24వేల కోట్లుగా తేలింది. ఇదిలా ఉండగా, గతేడాది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తం అమ్మకాల్లో 50శాతంతో టైర్ 2 పట్టణాలు మెట్రో, టైర్ 1 నగరాలతో సమానంగా అమ్మకాలను సాధించాయి. ఈ యేడాది ఇ-కామర్స్ సంస్థలు 27శాతం వృద్ధితో రూ.40 వేల కోట్ల విలువైన అమ్మకాలను నమోదు చేశాయి. ఈ మొత్తం ఒక్క ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ 62శాతం వాటాను కలిగి ఉండడం విశేషం. టైర్ 2 నగరాల్లో ఎక్కువగా షాపింగ్ చేశారు. ముఖ్యంగా ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియోమార్ట్ వంటి కంపెనీల్లో జరిగిన విక్రయాల్లో టైర్ 2 నగరానికి చెందిన వారే చేయడం విశేషం. కాకుండా ఇ-కామర్స్ సైట్లు పెద్ద ఎత్తున ఆఫర్లను ప్రకటించడంతో

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

# సేఫెక్స్ చేతికి బ్రయర్ కెమికల్స్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ప్రముఖ అగ్రో-కెమికల్ సంస్థ సేఫెక్స్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, యుకే కేంద్రంగా పనిచేస్తున్న బ్రయర్ కెమికల్స్‌ను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు 73 మిలియన్ పౌండ్ల ఒప్పందం కుదిరింది. తమ వ్యాపారాన్ని అంత ర్జాతీ యంగా విస్తరించడమే లక్ష్యంగా ఈ కొనుగోలు చేపడుతున్నట్లు సేఫెక్స్ యాజమాన్యం ప్రకటించింది. యుకేలో అత్యుత్తమ అగ్రో-కెమికల్స్ కంపెనీల్లో బ్రయర్ ఒకటి. సేఫెక్స్ డైరెక్టర్ నీరజ్ జిందాల్ బ్రయర్ కెమికల్స్ బోర్డులో సభ్యుడిగా చేరారు. ఈ కొనుగోలుతో తాము యుకే విపణిలోకీ ప్రవేశిస్తున్నట్లు మరో డైరెక్టర్ పియూష్ జిందాల్ తెలిపారు. దీంతో అంతర్జాతీయ అగ్రో-కెమికల్ మార్కెట్‌లో తమ స్థానం సుస్థిరం కానుందన్నారు. సేఫెక్స్‌ను 1991లో స్థాపించారు.




# అంబానీ-అదానీ మధ్యలో నలిగిపోతున్న బిర్లా

**ముంబై, అక్టోబరు 11:** మనం చిన్నప్పటి నుంచి సాధారణంగా వింటున్న పేర్లు టాటాలు, బిర్లాలు మాత్రమే. అయితే ఇప్పుడు బిర్లాలకు చెందిన అనేక లాభదాయకమైన వ్యాపారాలు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాయి. వీటి వెనుక అంబానీ, అదానీ ఉన్నారా అన్న అనుమానం రాకమానదు. అయితే ఇది ఉత్తి ఊహేనా లేక దీనిని నిజమని నిరూపించేందుకు ఏమైనా వాస్తవాలు ఉన్నాయా అనే విషయాన్ని ఇప్పుడు గమనిద్దాం. భారత దేశంలో ఇప్పటి వరకు టాప్-10 సిమెంట్ తయారీ కంపెనీల్లో మొదటి స్థానంలో అల్ట్రాటెక్ సిమెంట్స్ ఉంది. ఇది బిర్లా గ్రూప్‌లోని కుమార మంగళం బిర్లా యాజమాన్యంలోని కంపెనీ. అయితే ఇప్పుడు అదానీ గ్రూప్ ఈ రంగంలో కీలక పాత్ర కోసం గత నెలలో అంబుజా సిమెంట్స్, ఎసిసి సిమెంట్ కంపెనీలను చేజిక్కించుకుంది. అదానీ కొన్న రెండు కంపెనీలు వరుసగా దేశంలోని టాప్-10 సిమెంట్ తయారీ కంపెనీల్లో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇదే క్రమంలో అదానీ గ్రూప్ జైప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ కంపెనీకి చెందిన జెపి సిమెంట్‌పై పడింది. దీనిని కొనుగోలు చేసేందుకు దాదాపు రూ.4,992 కోట్లను అదానీ వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ముఖేష్ అంబానీ యాజమాన్యంలోని రిలయన్స్ జియో అరంగేట్రంతో టెలికం రంగంలో పెనుమార్పులు వచ్చాయి. ముఖ్యంగా బిర్లాలకు చెందిన ఐడియా సంస్థ లాభాల్లో నుంచి భారీ నష్టాల ఊబిలోకి జారుకుంది. వేల కోట్ల అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియాసంస్థ కొన ఊపిరితో ఉంది. కంపెనీని కాపాడాలంటూ గతంలో కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం విదితమే. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ఈ సంవత్సరం తన కంపెనీ అవసరాల కోసం స్పెక్ట్రమ్ కొనుగోలుచేసింది. అలా జియో రాకతో టాటా డొకొమో,ఎయిర్‌సెల్, యూనినార్, వర్జిన్ మొబైల్స్, విడియోకాన్ వంటి టెలికం కంపెనీలు కనుమరుగయ్యాయి. దేశంలోని అల్యూమినియం వ్యాపారంలో కుమార మంగళం బిర్లాకు చెందిన హిండాల్కో కంపెనీ ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం అదానీగ్రూప్ ఈ వ్యాపారంలోని అరంగేట్రం చేస్తున్నట్లు ఆగస్టు నెలలో ప్రకటించింది. ఇందుకోసంగ్రూప్ ఒడిశారాష్ట్రంలో మెగా అల్యూమినియం రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం కంపెనీ ఏకంగా 416.53 బిలియన్ రూపాయలను పెట్టుబడిగా పెడుతున్నట్లు అదానీ ప్రకటించారు. ఇప్పటికే భారత్ అల్యూమినియం దిగుమతిపై అధికంగా ఆధారపడుతోంది. ఫైనాన్స్ వ్యాపారంలో ఆదిత్య బిర్లా గ్రూప్ ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో ఆదిత్య కేపిటల్ కంపెనీకి సబ్సిడరీగా వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇది కుమార మంగళం బిర్లా కింద ఉన్న ఒక వ్యాపార విభాగం. ఈ రంగంలో అదానీ కేపిటల్ పేరుతో అదానీ గ్రూప్, పిరమల్ ఫైనాన్స్ పేరుతో ముఖేష్ అంబానీ అల్లుడు ఆనంద్ పిరమిల్ కుటుంబం వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిర్లాలు నిర్వహిస్తున్న చాలా వ్యాపారాలను అంబానీ, అదానీ పరోక్షంగానో లేదా ప్రత్యక్షంగానో టార్గెట్ చేస్తున్నారు.



# వాణిజ్యం

# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.700, 24 క్యారెట్లు రూ.770 మేర తగ్గుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,400లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,710గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,050, 24 క్యారెట్ల ధర రూ.51,330గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160లుగా నమోదయ్యా యి. బెంగళూరులో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,220, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160గా ఉండగా, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,930, 24 క్యారెట్లు రూ.51,190, లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.47,050, 24 క్యారెట్లు రూ.51,330, కోయం బత్తూరులో 22 క్యారెట్లు రూ.47,400, 24 క్యారెట్లు రూ.51,710, విజయవాడలో 22 క్యారెట్లు రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160ల మేర నమోదైంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24క్యారెట్ల ధర రూ.51,160, మంగళూరులో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,220, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160, నాసిక్‌లో 22 క్యారెట్లు రూ.46,930, 24 క్యారెట్లు రూ.51,190లుగా నమోదయ్యాయి.



# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఆటో, మెటల్, ఐటి, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు నష్టాలను చవిచూశాయి. ఉదయం నుంచీ స్వల్ప నష్టాలతో కొనసాగిన సెన్సెక్స్, సమయం గడచినా కొద్దీ భారీనష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో చివరికి సెన్సెక్స్ 844 పాయింట్లు క్షీణించి 57,147 పాయింట్ల వద్ద నిలిచింది. మరో వైపు నిఫ్టీ కూడా 257 పాయింట్లు నష్టపోయి 16,983 పాయింట్ల వద్ద స్థిరపడింది. బ్యాంకు నిఫ్టీ 380 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 541 పాయింట్లను కోల్పోయింది. సోమవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియడం దేశీయ స్టాక్ మార్కెట్లపై భారీ ప్రభావాన్నే చూపింది. దీంతో ఆసియా - పసిఫిక్ మార్కెట్లలోని ఇతర సూచీలు కూడా నష్టాల్లోనే ట్రేడ్‌అయ్యాయి. ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైనప్పటికీ విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగించడంతో పరిస్థితి దిగజారింది. అలా అమ్మకాల ఒత్తిడిలోకి జారుకున్న మార్కెట్లపై బేర్ పంజా కొనసాగింది. దాదాపు అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాలను నమోదు చేసినప్పటికీ, నిఫ్టీ సూచీలోని యాక్సిస్ బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఏసియన్ పెయింట్స్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. దివీస్ ల్యాబొరేటరీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐషర్ మోటార్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, యుపిఎల్, హిండాల్కో, ఎస్‌బిఐ లైఫ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, టైటాన్ కంపెనీలు, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ఇతర కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.